హాయిలే గత వారంరోజుల్లో వెలుగోస్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

10-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 39 పేజీలు: 10+2 వెల: 8.00

లోక్‌సభ ఎన్నికలకు బిఎస్పీ ఒంటరి పోటీ

హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

9లో



మోదీ ప్రభుత్వ గ్యారంటీ
పేదలకు ఉచిత వైద్యం
30 కోట్ల ఆయుష్మాన్ కార్డుల కేటాయింపు
మరింత సమాచారం కోసం స్కాన్ చేయండి
మన సంకల్పం వికసిత భారత్
cbc 22201/13/0337/2324


# టిడిపి-బిజెపి పొత్తుకు సై

## తెలుగుదేశం మాకు పాత మిత్రపక్షమే: బిజెపి

## రాష్ట్రాన్ని రక్షించాలనే బిజెపితో పొత్తు: టిడిపి

## ఢిల్లీనుంచి నేరుగా పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

## టిడిపి- జనసేన- బిజెపి మధ్య సీట్ల సర్దుబాటు ఖరారు!





**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరో సంచలన ఘట్టానికి తెరతీశాయి. ముఖ్యంగా జాతీయ పార్టీ బిజెపి, టిడిపి-జనసేన పొత్తుతో నూతన పరిణామాలు చోటుచేసుకోబోతున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రతిపక్షపార్టీ తెలుగుదేశంతో పొత్తుపై మూడు రోజుల సుదీర్ఘ భేటీల అనంతరం శనివారం సాయంత్రం బిజెపి కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా లేఖరూపంలో అధికారిక ప్రకటనచేశారు. ఎన్డీఎలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బిజెపి అధిష్ఠానం తన అభిప్రాయాన్ని వెల్లడించింది.
ప్రధాని మోడీ నేతృత్వంలో ఇక ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి-టిడిపి-జనసేన పార్టీలు ఉమ్మడిగా దేశాభివృద్ధికి కట్టుబడి ఉంటాయని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎపి అభివృద్ధికి ఎన్డీఎ తగిన విధంగా కృషిచేస్తుందని జాతీయ అధ్యక్షుడు నడ్డా విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా మూడు రోజులుగా హస్తిన వేదికగా బిజెపి దిగ్గజ నేతలతో టిడిపి జాతీయ అధ్యక్షుడు >>2

## బిజెపి, జనసేనకు 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకుగానూ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన బిజెపి-టిడిపి-జనసేన పొత్తుకు సంబంధించి అగ్రనేతల తాజా భేటీ తర్వాత టిడిపి అధినేత చంద్రబాబు శనివారం సాయంత్రంమాట్లాడారు. బిజెపి, టిడిపి, జనసేన కలిసిరావటం దేశానికి, రాష్ట్రానికి అభివృద్ధిపరంగా కలసివచ్చే తరుణమని అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో అభివృద్ధి సాగుతుందన్నారు. శనివారం ఉదయం బిజెపి అగ్రనేత అమిత్‌షా నివాసంలో 50 నిముషాల పాటుసాగిన >>2

## ఉమ్మడి బహిరంగ సభకు రానున్న ప్రధాని మోడీ

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు సంబంధించిన ప్రచారంలో భాగంగా ఈనెల 17న పల్నాడుజిల్లా చిలకలూరిపేటలో నిర్వహించనున్న బిజెపి, టిడిపి, జనసేన ఉమ్మడి కూటమి బహిరంగ సభలో ప్రధాని మోడీ పాల్గొంటారని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం సాయంత్రం వెల్లడించారు. అయితే ప్రధాని షెడ్యూల్‌లో ఒకవేళ మార్పులు గనుక ఉంటే బహిరంగ సభను ఈనెల 18న నిర్వహించేందుకు అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేయాలని పార్టీశ్రేణులకు బాబు >>2

# పర్యాటకానికి రాష్ట్రం చిరునామా

## 12 నుంచి 14 ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికతో చర్యలు

## విజయవాడ, విశాఖలో మరిన్ని ఏర్పాట్లు

## భవాని ద్వీపం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

## టూరిజం కోసం ప్రత్యేక ప్యాకేజి: సిఎం జగన్

**విజయవాడ. మార్చి9,ప్రభాతవార్త ప్రతినిధి:** పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా పర్యాటక ప్యాకేజీని అమలు లోకి తీసుకుని వచ్చింది. నది, సముద్ర తీర ప్రాంతాలను గుర్తించి అక్కడ పర్యాటకులను ఆకర్షించే అంశాలను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.విశాఖ నగరంలోని బీచ్ తరహాలో సూర్య లంక తదితర బీచ్‌లను అభివృద్ధి చేస్తోంది. టూరిజాన్ని విస్తృతంగా అభివృద్ధి చేసే విధంగా పర్యాటక ప్రాంతాల్లో జాతీయ, అంతర్జాతీయ అతిధ్యేయ సంస్థలను ఆహ్వానిస్తోంది.ఆయా సంస్థలు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం సహకారం లభించడంతో రూ.7వేల కోట్లకుపైగా పెట్టుబడులకు ముందుకు



వచ్చినట్లు సమాచారం. లంబశింగి తదితర శీతల ప్రాంతాలు సహజ సిద్ధ ప్రకృతి సోయగాలతో కూడిన ప్రదేశాలను మరింతంగా పర్యాటకులను ఆకర్షించే దిశలో అభివృద్ధి >>2

# రాజంపేట ఎంపి సీటుకు కిరణ్?

## బిజెపి, టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా బరిలోకి

**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఎట్టకేలకు టిడిపి, జనసేన కూటమితో బిజెపి పొత్తు కుదరడంతో రాజంపేట పార్లమెంటు నుండి ఉమ్మడి అభ్యర్థిగా మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని బిజెపి బరిలో దింపనుంది. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేశారు. రాష్ట్ర విభజన తర్వాత 2014లో సమైక్యాంధ్ర పేరుతో ఈయన పార్టీ స్థాపించి ఎన్నికలకు వెళ్లినప్పటికీ కిరణ్ మాత్రం పోటీ చేయలేదు. అనంతరం కొంతకాలం క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉన్నారు. గత యేడాది ఏప్రిల్ 7న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపిలో చేరారు. తెలుగు రాష్ట్రాల్లో కిరణ్‌కుమార్‌రెడ్డి సేవలు ఉపయోగించుకోవాలని బిజెపి పెద్దలు గత కొద్దిరోజులుగా ప్రయత్నిస్తున్నారు. ఏ రకంగా ఆయన సేవలు ఉపయోగించుకోవాలని ఆలోచిస్తున్న తరుణంలో టిడిపి, జనసేన పొత్తుకుదరడంతో రాజంపేట పార్లమెంటు స్థానం నుంచి కిరణ్‌ను పోటీ చేయించేందుకు నిర్ణయించుకున్నారు. కిరణ్‌పై కమలనాథులు ఇక్కడ సర్వేకూడా చేయించుకున్నట్లు సమాచారం. ఈ పార్లమెంటు పరిధిలో ముస్లిం మైనార్టీ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా రాయచోటి, మదనపల్లి, పీలేరు నియోజకర్గాల్లో ముస్లిం ఓటర్ల సంఖ్య అధికంగా ఉంది. అయినప్పటికీ ఈ పార్లమెంటు నుండి కిరణ్‌కుమార్‌రెడ్డిని పోటీ చేయించడం బిజెపి తీసుకున్న సాహసోపేత నిర్ణయం. కిరణ్‌కుమార్‌రెడ్డి 1989లో మొదటిసారి వాయల్పాడు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం 1999, 2004, 2009 ఎన్నికల్లో విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో వాయల్పాడు అసెంబ్లీ రద్దు కావడంతో పీలేరు నుండి పోటీ చేసి విజయం సాధించారు.
రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కిరణ్ 2007లో చీఫ్‌విప్‌గా, 2009 నుండి 2010 వరకు శాసనసభ స్పీకర్‌గా పని చేశారు. 2010 నవంబరులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 2013 వరకు కొనసాగారు. అనంతరం కాంగ్రెస్‌ను వీడి బిజెపి గూటికి చేరారు. 2014లో టిడిపి, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా ప్రస్తుత రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధరేశ్వరి రాజంపేట నుంచి పోటీ చేశారు. మళ్లీ ఇపుడు రాజంపేట పార్లమెంటు



స్థానాన్ని బిజెపికి కేటాయించడంతో టిడిపి క్యాడర్ ఖంగుతిన్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ తరఫున సుగవాసి బాలసుబ్రమణ్యం ఎంపీ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయడంతో ఆయన ప్రచారంలో ఉన్నారు. పొత్తులో భాగంగా ఈ స్థానాన్ని టిడిపి వదులుకోవాల్సి వచ్చింది. ఇదే పార్లమెంటు పరిధిలోని పీలేరు టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా కిరణ్‌కుమార్‌రెడ్డి సోదరుడు కిశోర్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఈ క్రమంలో అన్నదమ్ములిద్దరూ వేర్వేరు పార్టీల తరఫున పోటీ చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.



# కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా

## సిఇసిలో ఇక రాజీవ్ కుమార్ ఒక్కరే

**న్యూఢిల్లీ, మార్చి 9:** కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ శనివారం తన పదవికి రాజీనామా చేసారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. మరో మూడేళ్లు పదవీ కాలం ఉండగానే ఆయన రాజీనామాచేసారు. ఆయన రాజీనామాకు గల కారణాలు తెలియరాలేదు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి అయిన అరుణ్ గోయల 2022 నవంబరులో కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్‌గా నియమితులయ్యారు. 1985 బ్యాచ్‌కు చెందిన ఐఎఎస్ అధికారి. ఆయన పదవీ కాలం 2027వరకూ ఉన్నప్పటికీ ఆయన రాజీనామాచేసారు.అయితే ఆయన్ను కేంద్ర ఎన్నికల కమిషనర్‌గా నియమించడంపై విమర్శలు వచ్చాయి.



శనివారం అసోంలోని కజిరంగ పార్కులో ఏనుగుపై సవారీ చేస్తున్న ప్రధాని మోడీ

# కజిరంగా పార్కులో అంబారీపై మోడీ

**దిస్పూర్, మార్చి 9:** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇవాళ అసోంలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత కజిరంగా జాతీయ పార్కును సందర్శించారు. అక్కడ ఏనుగులతో కలిసి కాసేపు గడిపారు. అనంతరం ఏనుగుపై సఫారీ కూడా చేశారు. మావటివాడు, పార్క్ డైరెక్టర్‌తో కలిసి ఏనుగుపై ఎక్కి కాసేపు పార్కులో కలియతిరిగారు. ఆ తర్వాత ఏనుగులకు చెరుకు గడలు తినిపించారు. అక్కడే ఉన్న వనదుర్గ గార్డులతో ముచ్చటించారు. పార్కులో పరిస్థితుల్ని తెలుసుకున్నారు. అసోంలోని కజిరంగా నేషనల్ పార్క్‌ను ప్రధాని నరేంద్రమోడీ ఇవాళ తొలిసారి సందర్శించారు. పార్క్‌లో ఆయన ఏనుగు, జీప్ సఫారీలో ప్రయాణించారు. అస్సాం ముఖ్యమంత్రి కార్యాలయం అందించిన వివరాల ప్రకారం 1957 తర్వాత యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్‌ను సందర్శించిన మొదటి ప్రధాని ఆయనే. మోడీ మొదట ఏనుగు సఫారీ చేశారు. ఆ తర్వాత నేషనల్ పార్క్ సెంట్రల్ కోహోరా పరిధిలో ఉన్న మిహిముఖ ప్రాంతంలో జీప్ సఫారీ చేశారు. కజిరంగా నేషనల్ పార్క్‌ను సందర్శించి, దాని ప్రకృతి దృశ్యాల అసమానమైన అందాలను, అస్సాం ప్రజల వెచ్చదనాన్ని అనుభవించాలని నేను మీ అందరినీ కోరుతున్నాను అని ప్రధానమంత్రి మోడీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇది ప్రతి సందర్శన ఆత్మను సుసంపన్నం చేసే ప్రదేశం. అస్సాం హృదయంతో మిమ్మల్ని లోతుగా కలుపుతుంది అని తెలిపారు.

# అరకు లోయలో ఘోర ప్రమాదం

## మూడు ద్విచక్రవాహనాలు ఢీకొన్న దుర్ఘటనలో ఐదుగురు మృతి, జాతరకు వెళ్లివస్తుండగా ఘటన

**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** అరకులోయ మండలంలో శుక్రవారంరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మహాశివరాత్రి సందర్భంగా జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు అదుపుతప్పి ఢీకొన్నాయి. ఈ ప్రమాద సంఘటనలో ఐదుగురు మృతి చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. అరకులోయ మండలంలోని మాదల పంచాయతీ నందివలస గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర జరిగింది. ఈ జాతరకు వెళ్లి వస్తున్న మూడు ద్విచక్రవాహనాలు మాదల పంచాయతీ పరిదిలోని దుమ్మగు డ్రివద్ద అదుపుతప్పి ఢీ కొన్నాయి. ఈ సంఘటనలో చినలబుడు గ్రామానికి చెందిన బురిడి హరి (17), గొల్లోరి అమలా కాంత్ (13), లోతేరు గ్రామానికి చెందిన త్రినాధ్ (32), భార్గవ్ (6) మృతి చెందారు. అలాగే ఈ ఘోర సంఘటనలో తీవ్రంగా గాయపడిన జి సింహాద్రి (35) విశాఖ కెజిహెచ్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలను, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను శనివారం స్థానిక ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ, టిడిపి అరకు అసెంబ్లీ అభ్యర్థి సివేరి దొన్నుదొర, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, టిడిపి అరకు అసెంబ్లీ రెబల్ అభ్యర్థి సివేరి అబ్రహం, పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు తదితరులు పరామర్శించారు.



# 15న విశాఖకు తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి

## ఉక్కు పరిరక్షణ బహిరంగ సభకు హాజరు

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విశాఖ పర్యటన ఈనెల 15వ తేదీకి మారిందని కాంగ్రెస్ వార్‌రూమ్ సభ్యులు వేగి వెంకట్ తెలిపారు. ఆరోజు ఎపిసిసి ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగాజరిగే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొం >>2

# భావి తరాలకు తెలుగు సంపద

## కాకినాడలో జరిగిన అఖిలభారత తెలుగు సాహితీ సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు




శనివారం కాకినాడలో జరిగిన తెలుగు సదస్సులో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఒంగూరి చిట్టెంరాజు, యార్లగడ్డ తదితరులు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** తెలుగు భాష సాహిత్య సంపదను భావితరాలకు అందించాలని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పేర్కొన్నారు. వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వార్షికోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో శనివారం దంటు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన అఖిల భారత తెలుగు సాహితి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి ఎర్రన, శ్రీనాథుడు, పోతన, అన్నమయ్య వంటి మహానుభావులు, మహాకవులు తమ కావ్యాలలో తెలుగు సాహిత్యాన్ని, గొప్పతనాన్ని నిక్షిప్తం చేశారని తెలిపారు. అనంతరం వంగూరి ఫౌండేషన్ వారు ప్రచురించిన ప్రచురణలను వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ భావ వ్యక్తీకరణకు భాష దోహదం చేస్తుందని, ప్రస్తుత ప్రభుత్వాలు భాషను ప్రోత్సహించకపోవడం విచార కరమన్నారు. భాష వ్యాప్తికి దినపత్రికలు సినిమాలు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్, వంగూరి చిట్టెన్ రాజు, రాధిక ముంగిపూడి, ప్రముఖ సినిగేయ రచయిత భువనచంద్ర, చిరంజీవిని కుమారి, ఎర్రప్రగడ రామకృష్ణ, కాకినాడ జిల్లా బిజెపి మీడియా కోఆర్డి నేటర్ తుమ్మలపల్లి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



శనివారం అసోంలోని కాఫీ తోటలను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## కాకినాడ ఎంపి స్థానంపై పవన్ ఫోకస్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేగా పోటీచేస్తారని అందరూ భావించిన సంగతి తెలిసిందే. టిడిపి-జనసేన కూటమి అభ్యర్థుల తొలి జాబితాలో పవన్ పేరు లేకపోవటంతో రెండో జాబితాలో పక్కాగా ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి అయితే.. తాజాగా చంద్రబాబు, పవన్ ఢిల్లీ పర్యటన శనివారం సాయంత్రం ముగిసింది. అయితే ఈ ఢిల్లీ పర్యటన పవన్‌కు ఒకింత ఊహించని షాక్ ఇచ్చిందని అంటున్నారు. ఢిల్లీలోని బిజెపి పెద్దల సూచన ప్రకారం రానున్న ఎన్నికల్లో పవన్ ఎమ్మెల్యే అభ్యర్థిగానే కాకుండా ఎంపి అభ్యర్థిగా పోటీచేయనున్నారని తెలిసింది.. కాకినాడ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తామని ఆపార్టీ పెద్దలు అంటున్నారు. ఒకవేళ పవన్ ఎంపి అభ్యర్థిగా పోటీచేస్తే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వరకు ప్రభావితం ఉంటుందని తెలిసింది. కాకినాడ కీలకనియోజకవర్గం కావటంతో ఈ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో అధికశాతం కాపు సామాజిక వర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో కాకినాడ నుంచే పోటీచేయాని నిర్ణయించినట్లు తెలిసింది.. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని 7అసెంబ్లీ స్థానాలు తుని, పిఠాపురం, పత్తిపాడు, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, జగ్గంపేట, పెద్దాపురం ఉన్నాయి. ఇదిలా ఉండగా, పవన్ ఎంపీగా పోటీచేసి గెలుపొందితే ఎన్డీయే భాగస్వామిగా కేంద్రమంత్రి అయ్యే అవకాశాలు కూడ ఉన్నాయని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి.

## ఎన్డీయేలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నా.. అభివృద్ధిలో నూతన శకానికి నాంది పలుకుతాం: చంద్రబాబు

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, తెలుగు ప్రజల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని టిడిపి అధ్యక్షుడుచంద్రబాబు ట్వీట్‌చేశారు.. ఎపికి మంచి చేసేందుకే టిడిపి, జనసేన, బిజెపి మధ్య పొత్తు అనిపేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు తమకు సేవ చేసేందుకు కలిసిన మూడుపార్టీల పొత్తును ఆశీర్వదిస్తారని, రాష్ట్ర బంగారు భవిష్యత్‌కు మేం కలిసి బాటలువేస్తామని తెలిపారు. ఎన్డీఎలో తిరిగి చేరుతున్నందుకు సంతోషిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోడీ, అమిత్‌షా, జెపి నడ్డాలతో నేను, పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేసి అభివృద్ధిలో కొత్త శకానికి నాంది పలుతుతామని తెలిపారు.

# రాష్ట్రం చిరునామా


>> ఐంగా అక్కడ రిసార్టులు, ఇతర ఆకర్షణీయక అంశాలను ఏర్పాటు చేస్తోంది. ఓబరాయ్ వంటి హోటల్, రిసార్ట్ రంగంలో బ్రాండ్ ఇమేజ్ ఉన్న సంస్థలకు ఆ దిశలో ప్రభుత్వం అవకాశం కల్పించింది.

ఇటీవల విశాఖలో జరిగిన జిఐసిలో సైతం కొన్ని పేరున్న సంస్థలు రాష్ట్రంలో పర్యాటక రంగంలో పెటు ్టబడులకు ఎంఓయిలను చేసుకున్నాయి. తాజా బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.1700కోట్లుపైగా పెట్టు బడులను కేటాయించింది. ఈ అంశాలన్ని దృష్టిలో ఉంచుకుని పర్యాటక రంగంలో తీసుకుని వచ్చే సంస్కరణలను దృష్టి పెట్టాలని సిఎం జగన్ అధికా రులకు ఆదేశించారు. ఈ విషయంలో అధికారులు ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రపంచ పర్యాటకరంగంలో ఏపికి తగిన స్థానం కలి ్పంచాలన్నారు. రాజస్థాన్‌కు ధీటుగా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, పర్యాటక రంగానికి ఏపీ చిరునామాగా మారాలని సిఎం జగన్ అధికారులకు సూచించారు. ఆతిధ్యరంగంలో సుప్రసిద్ధ కంపెనీల భాగస్వామ్యం తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 12నుండి 14 ప్రాంతాలను అభివృద్ధి చేయాలని, అరకులో ప్రపంచస్థాయి మలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ సూచించారు. ఇతర ప్రాంతాలనుంచి వచ్చేవారికి చక్కటి అతిధ్యం, అంతకు మించి ఆయా ప్రాంతాలకు సంబంధించిన విశేషాలను వివరంగా తెలియ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు హాస్పిటాలిటీలో శిక్షణ అవసరం ఉందన్నారు. ఆయా దేశాలు, రాష్ట్రాలనుంచి వచ్చిన వారి అభిరుచలను, మానసిక ఆసక్తిని గమనించి తదనుగుణంగా వారిని ఆహ్వానించాల్సి వుంటుందన్నారు. ఇందుకోసం హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ కోర్సులతో కూడిన మంచి కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కళాశాలలో చదివి బయటకు వస్తే తప్పనిసరిగా ఉద్యోగం వస్తుందనే విశ్వాసం, నమ్మకం విద్యార్ధులకు ఉండాలన్నారు. కచ్చితంగా ఈ కోర్సు పూర్తి చేసి బయటకు వచ్చే వారికి పర్యాటకశాఖలో ఉద్యోగాల కల్పనకు అన్ని విధాలుగా అవకాశాలుంటాయన్నారు.

మన పుణ్యక్షేత్రాలు తిరుపతి, శ్రీశైలం, విజయవాడలకు సంబంధించిన అవగాహన కల్పించాల్సివుందన్నారు. విజయవాడ నగరంలో పర్యాటక రంగాన్ని ఆకర్షించే అంశాలతో పాటుగా సమీపంలోని కొండపల్లి తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయడం కీలకంగా తీసుకోవాలని, ఆయా ప్రాంతాలకు విజయవాడ నగరం నుంచి ప్రత్యేక టూరిజం సర్వీ సులను ఏర్పాటు చేయడం కీలకంశంగా తీసుకోవా లని సిఎం జగన్ ఆదేశించినట్లు సమాచారం. విజయవాడ నగరంలో అంబేద్కర్ 125 విగ్రహంఏర్పాటు, దానితోపాటు స్మృతివనం ప్రపంచ పర్యాటకులను కీలకంగా బౌద్ధులను ఆకర్షించే దిశలో చర్యలు చేపట్టాలన్నారు. మనం పరా ్యటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే ప్రతి చోట అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. విజయవాడ, విశాఖనగరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దాల్సి వుందన్నారు. విజయవాడ భవాని ద్వీపాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు సఫారీ ఏర్పాటు ప్రతిపాదనలకు తగిన సదుపా యాలు, అవకాశాలు గమనించి నివేదికను ఇవ్వాలన్నారు. మనం అనుకున్నట్లుగా రాజస్తాన్‌కు పోటీనిచ్చేరీతిలో రాష్ట్రాన్ని పర్యాటక ఆకర్షణీ యంగా తీర్చిదిద్దా ్దలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు టూరిస్టు ప్యాకేజీని అందుబాటులోకితీసుకుని రావాలన్నారు. బోటింగ్ సదుపాయాలున్న ప్రాంతాల్లో ఇప్పటికే మనం అనేక కట్టుదిట్టమైన ఏర్పాటు చేపట్టామ న్నారు. విజయవాడ నగరంలో కృష్ణాతీరాన్ని వేగవంతంగా సుందరీకరించాల్సి వుందన్నారు. మనకు గుర్తింపులో వున్న బీచ్‌లను అభివృద్ధి చేస్తునే ఇతర బీచ్‌లను గుర్తించి అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు సంబం ధించి మనం ఇంకామెరుగైన రీతిలో వ ్యవహరించాలంటూ సిఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

## 11న సిఎం జగన్ కడప జిల్లా పర్యటన

**కడప ప్రభాతవార్తబ్యూరో మార్చి 9:** ఈనెల 11వ తేదీ సోమవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి కడప జిల్లా పర్యటనకు రానున్నారు. సోమవారం ఉదయం 9గంటలకు తాడేపల్లి నివాసంనుంచి బయలుదేరి పులివెందుల చేరుకుంటారు. ముందుగా డాక్టర్ వైఎస్ఆర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ప్రారంభించారు. తర్వాత బనాన ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్ ప్రారంభించారు. అక్కడి నుంచి బయలుదేరి డాక్టర్ వైఎస్ఆర్ మినీ సెక్రటేరియేట్ కాంప్లెక్స్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడే సెంట్రల్ బౌల్‌వార్డు ప్రారంభించిన తర్వాత వైయస్ జయమ్మ షాపింగ్ కాంప్లెక్స్‌ను చేరుకుని ప్రారంభిస్తారు. అక్కడి నుంచి గాంధీ జంక్షన్‌కు చేరుకుని ప్రారంభించిన అనంతరం డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్‌వద్దకు చేరుకుని ప్రారంభిస్తారు. తర్వాత ఆదిత్యా బిర్లా యూనిట్‌కు చేరుకుని ఫేజ్-1 ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అక్కడి నుంచి బయలుదేరి నంయూ గ్లాస్ వద్దకు చేరుకుని, అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం ఇడుపులపాయ చేరుకుంటారు. వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. అనంతరం వైయస్ఆర్ ఎస్టేట్‌లోని గెస్ట్‌హౌస్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం తాడేపల్లి చేరుకుంటారు.



అరుణాచల్ ప్రదేశ్‌లోని తేజ్‌పూర్ నుండి తవాంగ్ వరకు నిర్మించిన 'సాలా టన్నెల్'ను శనివారం ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించిన చిత్రం

## 30 అసెంబ్లీ, 8 లోక్‌సభ!

>> ఈ సమావేశంలో సీట్ల సర్దుబాటుపైస్పష్టత వచ్చింది. రాష్ట్రంలో 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలు ఉన్నాయి. అయితే లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా బిజెపి ఎక్కువ సీట్లు అడగటంతో చర్చలు ఒకింత సుదీర్ఘంగా సాగాయి. తుదకు బిజెపి, జనసేన కలిసి 8 లోక్‌సభ, 30 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. మిగిలిన 17లోక్‌సభ, 145 అసెంబ్లీ స్థానాల్లో టిడిపి పోటీచేస్తుందని అధికారికంగా ప్రకటిస్తామన్నారు. అయితే బిజెపి స్వయంగా 6 లోక్‌సభ, 6 అసెంబ్లీస్థానాల్లో పోటీచేసే అవకాశం ఉందని తెలిపారు.

**బిజెపి, జనసేన పోటీచేసే లోక్‌సభ స్థానాలు:**
అరకు, రాజమండ్రి, నర్సాపురం, తిరుపతి, హిందూ పూర్, రాజంపేట లోక్‌సభస్థానాలకు బిజెపి; అనకాపల్లి, కాకినాడ, మచిలీపట్నం మూడింటిలో రెండుచోట్ల జనసేన.

## రేవంత్ రెడ్డి

>> టారు. తెలంగాణా అధికారం చేపట్టిన తర్వాత రేవంత్‌రెడ్డి విశాఖపట్నంకు రావడం ఇదే తొలిసారి రావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. విశాఖ ఉక్కు పరిరక్షణకోసం కార్మిక సంఘాలు దాదాపు రెండేళ్లు నుంచి చేస్తున్న ఉద్యమం పలచబడిపోతున్న సమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని విశాఖ ప్రజలు, ఉక్కు కార్మికులు హర్షిస్తున్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేట్ పరం కాకండా కాపాడే విషయంలో వైఎస్సార్సీ, టిడిపి, జనసేనపార్టీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయలేక పోయాయి. ఈ మూడు పార్టీలు బిజెపితో సఖ్యతగా ఉండడంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఈ కష్టసమయంలో రేవంత్‌రెడ్డి రావడాన్ని కొండంత అండగా ఉత్తరాంధ్ర ప్రజలు, ఉక్కు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు భావిస్తున్నారు.

## ప్రధాని మోడీ

>> సూచించారు..

**పొత్తుపై ఎలాంటి గందరగోళం లేదు:**
భాజపా, జనసేన పార్టీలతోకలిసి పొత్తుతో ఎన్నికలకు వెళ్తున్నామని టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి పార్టీశ్రేణులకు స్పష్టం చేశారు. శనివారం ఆయన నేరుగా ఢిల్లీ నుంచి పార్టీశ్రేణులతో టెలికాన్ఫరెన్స్‌లోపలు విషయాలను ప్రస్తావించారు. సీట్ల సర్దుబాటుపై చర్చలు సఫలం అయ్యాయని, ఈవిషయంపై స్పష్టత వచ్చిందని అన్నారు. అయితే పోటీ చేసే స్థానాలపై మరోసారి సమావేశం తర్వాత నిర్ణయం తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. అయితే మా మధ్యఎలాంటి గందరగోళం లేదని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ప్రజల ఆకాంక్షలు రూపుదాల్చేలా ఎన్డీఎ కూటమి: పవన్

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు జనసేన, ఎన్డీఏ కూటమి భాగస్వామ్యం అయ్యాయని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బిజెపితో కలిసిముందడుగు వేయనున్నామని తెలిపారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మనదేశం పురోగమనంలోఉందని, గత దశాబ్దాకాలంగా మోడీ అవిశ్రాంతంగా చేస్తున్న అవిరళ కృషి ఇందుకు మూల కారమణమన్నారు. భారతీయ జనతా పార్టీతో కలిసి పనిచేయటం ద్వారా ఎపి రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని, శాసనసబ, లోక్‌సభ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ప్రజల ముందుకు బిజెపి, టిడిపి, జనసేన కూమి వస్తుందన్నారు. ఈకూటమి రాష్ట్ర ప్రజల ఆశలను నెరవేరుస్తుందని అన్నారు.

## టిడిపి-బిజెపి పొత్తుకు సై

>>చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వరుస భేటీలతో చర్చలు సాగించిన విషయం విదితమే.. కాగా ఈ సుదీర్ఘ చర్చల అనంతరం బిజెపి 'ఉమ్మడి' పొత్తుకు శనివారం సాయంత్రం గ్రీన్ సిగ్నల్ రావటంతో త్వరలో జరగనున్న ఎపి సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి-టిడిపి-జనసేన కూటమి కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లనుంది.

**బిజెపి చేసిన ప్రకటన సారాంశమిది:**
1996లో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏతో కలిసి పనిచేసిందని, సుదీర్ఘకాలం ఆ పార్టీతో కలిసి ముందుకెళ్లామని, అయితే 2014లోటిడిపి-బిజెపి కలిసి అప్పటి ఎన్నికల్లో పోటీచేయటం జరిగిందని, టిడిపి పాతమిత్రపక్షమే అనిపేర్కొంటూ ఒకటి రెండు రోజుల్లో సీట్ల కేటాయింపు, పంపకంపై క్లారిటీ ఇస్తాం. అంటూ రాష్ట్రంలో తాజా పొత్తుల సమావేశాల అనంతరం శనివారం రాత్రి బిజెపి విడుదల చేసిన అధికార ప్రకటనలో పేర్కొంది.. అంతేకాకుండా చంద్రబాబు, పవన్‌ల నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ జెపి నడ్డా ట్విట్టర్ వేదికగా పోస్ట్‌చేశారు. డైనమిక్, దూరదృష్టి కలిగిన ప్రధాని మోడీ నేతృత్వంలో దేశప్రగతికి, ఎపి తెలుగు ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం టిడిపి-జనసేన- బిజెపి కలిసి పనిచేస్తామని నడ్డా పేర్కొన్నారు. కాగా శనివారం సాయత్రం బిజెపి అధిష్ఠానం నుంచి పొత్తుపై అనుకూలంగా స్పందిస్తూ ప్రకటన జారీ చేయటం పట్ల రాష్ట్రంలోని టిడిపి-జనసేన పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలు మిన్నంటాయి. మళ్లీ 2014 నాటి సీన్ రిపీట్ అవుతూ తమ ఉమ్మడి కూటమి విజయం ఖాయమంటూ ధీమా వ్యక్తంచేస్తున్నారు.

**ఇక రాష్ట్రంలో 'త్రిముఖ' సుహృద్భావ స్నేహం:**
సుదీర్ఘంగా మూడు రోజులపాటు జరిగిన భేటీల పరంపర అటు బిజెపి, ఇటు టిడిపి-జనసేన కూటమి పార్టీల మధ్య సాన్నిహిత్యాన్ని మరింత పెంచాయనే వ్యాఖ్యలు వినవస్తున్నాయి. దేశ రాజధానిలో బిజెపి అగ్రనేతలు అమిత్‌షా, జెపి నడ్డాలతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ సంయుక్త కీలక చర్చలు పూర్తిగా సఫలీకృతమయ్యాయనిచెప్పవచ్చు.

ఇదిలా ఉంటే తాజాగా ఢిల్లీ పర్యటన చర్చలు ముగిసిన అనంతరం శనివారం సాయంత్రం టిడిపి అధినేత చంద్రబాబు కీలక ప్రకటన చేయటం పార్టీ శ్రేణుల్లో కొత్తఉత్సాహం నెలకొల్పింది.. భేటీల అనంతరం చంద్రబాబు ఢిల్లీ నుంచి నేరుగా రాష్ట్రంలో టిడిపి ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఢిల్లీలోమూడు రోజుల పర్యటనలు, కేంద్ర పెద్దలతో సాగిన భేటీల్లో ఏంజరిగింది? బిపికి ఎన్ని సీట్లు కేటా యిస్తున్నామనే విషయాలపై అధినేత తమ పార్టీ ముఖ్యనేతలతో సుదీర్ఘంగా చర్చించారు. అందులో ముఖ్యాంశాలను పరిశీలిస్తే 'మనం ఎన్డీఎలోకి చేర బోతున్నాం.. సీట్ల సర్దు బాటుకూడా కుదిరిందంటూ చంద్రబాబు తమపార్టీనేతలతోపేర్కొన్నారు. పొత్తులపై కూడఅతి త్వరలోనే అధికారిక ప్రకటన రానుందని తెలిపారు. తాజా సమీకరణల దృష్ట్యా రాష్ట్రంలో బిజెపికి 6 అసెంబ్లీ సీట్లు, 5 లోక్‌సభ సీట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్టు చంద్రబాబు ఆయన పార్టీ నేతలతో చెప్పారు. అంతేకాకుండా భాజపా, జనసేనతోకలిసి రానున్న ఎన్నికలకు వెళ్లబోతున్నామని పేర్కొన్నారు.

**రాష్ట్రాన్ని ఐదేళ్లలో దివాళా తీసిన జగన్:**
గడచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ దివాళా తీయించారని, ఈ పరిస్థితుల్లో రాష్ట్రానికి కేంద్రం నుంచి సహాయ సహకారాలు ఎంతో అవసరమని పార్టీశ్రేణులకు వివరించారు..అసమర్ధ వైఎస్సార్సీ పాలనతో రాష్ట్రం ఆర్థిక విధ్వంసంలో చిక్కుకుందని దీన్ని నుంచి రాష్ట్రం బయటపడాలంటే కేంద్రంతో కలిసి ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్.. భావితరాల ప్రజల కోసం, అదేవిధంగా విభజన హామీలు నెరవేరటం, అరాచక పాలనను అంతమొందించటం కోసమే బిజెపితో పొత్తు పెట్టుకుంటున్నామనిచంద్రబాబు పార్టీ శ్రేణులకు వివరించారు. శనివారం సాయంత్రానికే ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్నానని, సోమవారం నాడు మిగిలిన అభ్యర్థుల రెండో జాబితా ప్రకటన ఉండొచ్చు..అని చంద్రబాబు టెలికాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. అయితే 'పొత్తులు, సీట్ల సర్దుబాటు, ఆయా కారణాలతో పార్టీలో టిక్కెట్లురానివారు,. అసంతృప్తితో ఉన్నవారిని వెంటనే పార్టీ సీనియర్లు పిలిపించుకుని వారితో మాట్లాడండి అంటూ పార్టీ సీనియర్ నేతలకు చంద్రబాబు కీలకమైన సూచనలు చేశారు. అయితే ఇప్పటికే ఒక అడుగు ముందుగా శనివారం ఉదయం నుంచే చంద్రబాబు నేరుగా ఢిల్లీ నుంచి పలువురు నేతలతో ఫోన్‌లో మాట్లాడి వారిని బుజ్జగించిన విషయం విదితమే.

**చర్చలు ఫలప్రదం: టిడిపి, జనసేన అగ్రనేతల తిరుగు ప్రయాణం**
ఢిల్లీలో మూడు రోజులపాటు బిజెపి కీలక నేతలతో 'పొత్తుల' భేటీని సఫలీకృతం చేసుకున్న టిడిపి, జనసేన అధ్యక్షులు చంద్రబాబు, పవన్ కల్యాణ్ శనివారం సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ఇక్కడకు చేరుకున్న తర్వాతి రోజున ఈ ఇరువురునేతలు రాష్ట్ర అభివృద్ధికి, ఉజ్వల భవిష్యత్‌కు, వైఎస్సార్సీని గద్దెదించేందుకు.. తమ కూటమికి ఎందుకు ఓటు వేయాలో రాష్ట్ర ప్రజానీకానికి వివరించనున్నారు. ఈమేరకు మూడుపార్టీల ముఖ్యనేతలు ఇదే విషయాన్ని ప్రస్తావించారు.

### వారం - వర్జ్యం

తేది: 10-03-2024, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళ పక్షం
అమావాస్య మ 2:30,
పూర్వాభాద్ర రా 1:54
వ.త 10:31 -11:55,
దు.సా 04:45 - 05:33,
శుభసమయం- లేదు,
రాహుకాలం - సా. 04:30-6:00 వరకు

### వార్తాఫలం

మేషం: పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.
వృషభం: ప్రయాణాలు లాభిస్తాయి. ఆరోగ్య సమస్యలు తీరి ఊరట చెందుతారు.
మిథునం: దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. శుభవార్త వింటారు.
కర్కాటకం: బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి.
సింహం: ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి. నూతన బాధ్యతలు పెరుగుతాయి.
కన్య: ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయం కలుగును. [illegible]
తుల: నూతన వ్యాపారం ప్రారంభించి విజయవంతంగా కొనసాగిస్తారు.
వృశ్చికం: బంధువులను కలిసి [illegible]
ధనుస్సు: జీవిత భాగస్వామి నుండి [illegible]
మకరం: [illegible]
కుంభం: [illegible]
మీనం: బంధువులతో ఏర్పడిన [illegible] కొత్త స్నేహాలు చిగురిస్తాయి.
- [illegible]

SINGAM SUIL WHITE SATURDAY
DrawDate on:09/03/24

DAY - SINGAM SERIES Dr No.229
1st Prize Rs.100000/- [illegible]
2nd Prize Rs.7000/- [illegible]
3rd Prize Rs.3500/- [illegible]
4th Prize Rs.200/- [illegible]
5th Prize Rs.100/- [illegible]
6th Prize Rs.50/- [illegible]

DAY - [illegible] SERIES Dr No.229
1st Prize Rs.100000/- [illegible]
2nd Prize Rs.7000/- [illegible]
3rd Prize Rs.3500/- [illegible]
4th Prize Rs.200/- [illegible]
5th Prize Rs.100/- [illegible]
6th Prize Rs.50/- [illegible]

[illegible] DIAMOND SATURDAY
DrawDate on:09/03/24

[illegible]

[illegible] VAIRAM SKILL SATURDAY
DrawDate on:09/03/24

[illegible]

[illegible] MANI SKILL SATURDAY
DrawDate on:09/03/24

[illegible]

[illegible] VISHNU WAVE SATURDAY
DrawDate on:09/03/24

[illegible]

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:09/03/24

[illegible]

10-3Pg3exHMNWJQEVB.qxd:10-3Pg3exHMNWJQEVB.qxd 01/01/01 7:26 AM Page 1



# కనుల విందుగా కాళహస్తి రథోత్సవం

**(శ్రీకాళహస్తి-ప్రభాతవార్త)** 'కైలాస వాసీ భగవాన్ శ్రీకాళహస్తీశ్వరవః కరోతు నిత్యకళ్యాణం కరుణా వరుణాలయః', హర హర మహాదేవ శంభోశంకర,'జై కాళి, జై జై భద్రకాళి' అంటూ గౌరీ శంకరుల రథాలు పురవీధుల్లో ఊరేగాయి. శనివారం శ్రీకాళహస్తి పట్టణంలోని నాలుగుమాడా వీధుల్లో సుమారు మూడు లక్షల మంది వరకు కైలాసనాధుని రథోత్సవంలో పాల్గొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం రథోత్సవానికి వచ్చిన జనం రాత్రి తెప్పోత్సవం వరకు నిరీక్షించటం కనబడింది. మహాశివరాత్రి జనజాగరణ శుక్రవారం, రథోత్సవం శనివారం రావటంతో జనం తండోపతండాలుగా కదలి వచ్చారు. ఉత్సవాల్లో యువత అధికంగా కనబడ్డారు. మహాశివరాత్రి జన జాగరణకు వచ్చిన పల్లెల్లోని జనం రథోత్సవం వరకు స్వామి అమ్మవార్ల సేవలో గడిపారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవానికి సంబంధించి హాలాహలాన్ని సేవించిన గరళకంతుడు పనర్జన్మ ఎత్తినట్లు తమ ఆరాధ్యదైవాన్ని ఊరేగిస్తూ నిర్వహించే ఉత్సవాన్ని రథోత్సవం అని అంటారని చెబుతారు.

**అలంకార మండపంలో ప్రత్యేకాలంకారం:** శుక్ర వారం అర్ధరాత్రి దాటిన తరువాత నందిసేవలో పాల్గొన్న స్వామి అమ్మవార్లను ఉదయం లింగోద్భవ అభిషేకం అనంతరం ప్రకటించిన వేళ ప్రకారం ఉదయం పదిగంటలకే ముస్తాబు చేసారు. దేవాలయంలో ప్రదక్షిణలు జరిపిన తరువాత శాస్త్రోక్తంగా పాతాళవినాయక ఆలయం ఎదురుగా ఉన్న శివయ్యగోపురం గుండా రాజగోపురం నుంచి నిప్పాళ, మురారి వారి మండపం వద్దకు తీసుకొచ్చారు. మేళ తాళాలు, మంగళవాయిద్యాలు, వివిధ నాట్యాలు చేసే బృందాలు, భారీ ఎత్తున భక్తులకు కనువిందుచేసే అంశాలతో ముందుకు సాగారు. మండపాల వద్ద వేదపండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయప్రధార్చకులు డాక్టర్ ఎస్‌ఎంకె స్వామి నాధన్ గురుకుల్ హోమం పెట్టి పూజలు జరిపి సంకల్పం చేసారు. ఈ కార్యక్రమాల్లో ఉభయదారులు కోనేటి జగదీశ్వరరావు కుటుంబ సభ్యులు సంకల్పం చేయగా అలాగే అదిధులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ధర్మకర్తల మండలి సభ్యులుతో సంకల్పం చేసి పూజలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో వైకాపా నాయకులు హాజరయ్యారు.

**శాస్త్రోక్త పూజలు - సాగిన గౌరీశంకరుల రథాలు**
శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించబడుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో బాగంగా ఆరవ రోజు రథోత్సవం ఘనంగా విజయవంతంగా సాగింది.


శ్రీకాళహస్తిలో రథోత్సవం దృశ్యం


వేమూరు ఉజ్వల (ఫైల్)

## ఆస్ట్రేలియాలో విషాదం తెలుగువైద్యురాలు మృతి

### - ట్రెక్కింగ్‌కు వెళ్లి కాలుజారి లోయలో పడి మృత్యువాత

**అమరావతి, మార్చి 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలో తెలుగు వైద్యురాలు మృతి తీవ్ర విషాదం నింపింది.. తన స్నేహితులతోకలిసి సరదాగా గడిపేందుకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన యువ వైద్యురాలు ప్రమాదవశాత్తూ లోయలో పడి మృతిచెందింది.. వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లాకు చెందిన వేమూరు ఉజ్వల (23) ఆస్ట్రేలియా గోల్డ్ కోస్ట్‌లోని బాండ్ విశ్వవిద్యాలయంలో ఎంబిబిఎస్ పూర్తి చేసింది. ప్రస్తుతం రాయల్ బ్రిస్బేన్ ఉమెన్స్ హాస్పిటల్‌లో ఆమె పనిచేస్తుంది. మార్చి 2న సరదాగా తోటి స్నేహితులతోకలిసి ట్రెక్కింగ్‌కు వెళ్లారు.. ప్రమాదవశాత్తూ కాలుజారి లోయలోపడి మృతిచెందింది.. అనుకోకుండా జరిగిన ఈ సంఘటనలో ఉజ్వల మరణించటం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిల్చింది. ఉజ్వల తల్లిదండ్రులు వేమూరు వెంకటేశ్వర రావు, మైథిలి కొన్నేళ్లుగా ఆస్ట్రేలియాలోనే స్థిర పడ్డారు. కాగా,. ఉజ్వల అంత్యక్రియల నిమిత్తం శనివారం ఆమె భౌతికకాయాన్ని ఉంగుటూరు మండలం ఎలుకపాడులోని అమ్మమ్మ, తాత య్యల ఇంటికి తీసుకొస్తున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో విషాదం నింపింది.

## విఐపిల సేవలో దేవాదాయశాఖ అధికారులు: తిరగబడ్డ భక్తులు

### లింగోద్భవ అభిషేకంలో సమన్వయ లోపం

**శ్రీకాళహస్తి,మార్చి 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో రోజు రోజుకు సామాన్యభక్తుల పరిస్థితి దయనీయంగా మారుతుంది. ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో లింగోద్భవ అభిషేకం ఏ ఏడాది కా ఏడాది వివాదాస్పదంగా మారుతుంది. అదే శనివారం వేకువజామున జరిగిన లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్బంగా చోటు చేసుకుంది. సుమారు అర్ధగంట పాటు స్థపద మండపం వద్ద గల దక్షిణ గోపురం వద్ద ఆలయ ఇఓ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేసారు. ఇక్కడ ఓ పోలీసు అధికారి ఓవర్ యాక్షన్‌తో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రతి ఏడాది 'లింగోద్భవ అభిషేకం' దర్శనానికి సంబంధించి ఆలయాధికారులు జాగ్రత్తలు తీసుకోవటం లేదు. దాంతో ఉత్సవాలన్ని విజయవంతంగా నిర్వహించినప్పటికి లింగోద్భవ అభిషేకం దర్శనం సందర్బంగా విమర్శలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. శనివారం వేకువ జామున లింగోద్భవ అభిషేకానికి సంబంధించి అధికారుల మధ్య సమయస్ఫూర్తి, సమయ పాలన లేనందువల్ల భక్తులు తిరగబడ్డారు. విఐపిల సేవలో తరించారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. ఇఓ డౌన్ డౌన్, విఐపిలు ఎవరు? ఇఓ బయటకు రావాలి! ఆలయం విఐపిల కోసమేనా? అంటూ నినాధాలు చేసారు. ఓం నమ:శివాయ: హర హర మహాదేవ అంటూ నినాదాలు చేసారు. అసలు ఏం జరిగిందంటే సాధారణంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినాన శివయ్య నందివాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తారు. వేకువ జాము 2గంటల సమయంలో స్వామి అమ్మవార్లు ఆలయానికి చేరారు. సాధారణంగా స్వామి అమ్మవార్లు వచ్చినపుడు లోపల ఉన్న భక్తులందరిని బయటకు పంపి శుద్ధి చేసి తరువాత లింగోద్భవ అభిషేకానికి అనుమతిస్తారు. అయితే శుక్రవారం రాత్రి క్యూలైన్లలో నిండుగా భక్తులు ఉండగా వారికి బయటకు పంపలేదు. ఇక లింగోద్భవ అభిషేకానికి నాల్గవ గేటు నుంచి అనుమతిస్తారని తెలుసుకున్న భక్తులు గుమిగూడారు. అయితే అక్కడ డ్యూటీలో ఉన్న ఓ పోలీసు అధికారి ప్రధాన తలుపులు మూసివేసారు. దాంతో భక్తులు తిరగబడ్డారు. శ్రీకాళహస్తీశ వ్రాలయంలో ఉత్సవాల సమయంలో అధికారుల మధ్య సమన్వయ లోప స్పష్టంగా కనబడుతుంది.

# పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులకు శ్రీకారం

### - శ్రీహరికోట సమీపంలో పులికాట్‌ను పరిశీలించిన తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

### - వర్చువల్ పద్ధతిలో 12న సిఎంచే ప్రారంభం


పులికాట్ సరస్సులో పడవలపై వెలుతున్న తిరుపతి ఎంపి, కలెక్టర్, ఎమ్మెల్సీ

**తడ, మార్చి 9 ప్రభాతవార్త** ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో 600 చదరపు కిలోమీటర్లు విస్తరించిన పులికాట్ సరస్సు పూడికతీత పనులకు మరోసారి శ్రీకారంచుట్టారు. గతంలో ఈ పనుల ప్రారంభం పలుసార్లు వాయిదా పడ్డాయి. రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు రూ.130 కోట్లను ఇందుకోసం వెచ్చించినట్లు గతంలో ప్రకటించి ఉన్నారు. బంగాళాఖాతం, పులికాట్ సరస్సు కలిసేచోట ముఖద్వారం పూడిక తీత చేయిస్తే వేసవి కాలంలోను పులికాట్‌లో సమృద్ధిగా నీళ్లు నిలిచి వేలాది మత్స్యకార కుటుంబాలకు ఉపయోగం కలుగుతుందని ఈ ప్రాజెక్టును తీసుకొచ్చారు. ఎన్నో దశాబ్దాల కల ఇది. అయితే కొన్ని అభ్యంతరాల కారణంగా పలుమార్లు శంఖుస్థాపన జరగలేదు. గతం ఏడాది నవంబర్ 21న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా తడ మండలం మాంబట్టు నుంచి ఈ ముఖద్వారం పనులకు శంఖుస్థాపన చేయాల్సి ఉంది. అన్ని ఏర్పాట్లు జరిగిన తర్వాత భారీవర్షంతో ఆ కార్యక్రమం రద్దయింది. మళ్లీ ప్రస్తుతం ఈ నెల 12న ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా పూడికతీత పనులకు శంఖుస్థాపన చేయనున్నారు. ఈ మేరకు తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా, ఎంఎల్‌సి మేరిగ మురళీధర్‌లు ప్రకటించారు. వారు ప్రత్యేక పడవల ద్వారా శ్రీహరికోట తీరప్రాంతానికి వెళ్లి పనులు జరిగే ప్రదేశాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పులికాట్ పూడిక తీత పనులతో సరస్సు సమీపంలోని పులికాట్ జాలర్లు, ఇతర మత్స్యకారులకు ఎంతో ఉపయో గపడు తుందని వీరు పేర్కొన్నారు. ఈ పనులు ఈ సారి ఎటువంటి అవాంతరం లేకుండా ప్రారంభం కావాలని, ముఖ్యంగా తడ మండలంలోని 16 జాలర్ల కుప్పాల వారు కోరుకుంటున్నారు. మత్స్యకార కుటుంబాల ముఖాలలో చిరు నవ్వు లక్ష్యంగా పులికాట్ సరస్సు ముఖద్వారం పూడికతీత పనులు ఉంటాయని తిరుపతి ఎంపి ఎం.గురుమూర్తి అన్నారు. ముఖద్వారం పూడికతీత ద్వారా జాలర్లకు ఉపాధితో పాటు ఈ ప్రాంతం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా అవకాశం ఉంటుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీషా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ చెప్పారు. గూడూరు, సూళ్లూరుపేట ఆర్డీఓలు కిరణ్‌కుమార్, చంద్రముని, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగరాజు, ఎస్‌ఇలు శంకర నారాయణ, విజయకుమార్, ఇతర జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

### - మహిళలు తమను తాము నమ్ముకోవాలి - తెలుగు సినీ పరిశ్రమ నన్ను నటిగా నిలబెట్టింది

### - సినీ నటి రాధిక శరత్‌కుమార్ - ఎఎన్‌యులో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ ం


సినీనటి రాధికకు విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించి సత్కరించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 9,ప్రభాతవార్త:** నేటి సమాజంలో గెలుపోటములు సహజమని ఓటమి చాలా మందికి జీవిత పాఠాన్ని నేర్పుతుందని ప్రముఖ సినీ నటి రాధిక శరత్‌కుమార్ అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో రాధిక శరతకుమార్ కు 2024విశిష్ట మహిళ ప్రతిభా పురస్కారాన్ని విసి ఆచార్య రాజశేఖర్ అందజేశారు. ముఖ్యఅతిధిగా పాల్గొన రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు. జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవ ుతాయని సూచించారు. తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదు ర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి నేను ఈ స్థితిలో నిలిచారని వెల్లడించారు. నన్ను నేను నమ్ముకుంటూ నేను చేసే వృత్తిని నమ్ముకున్నానని ఆ వృత్తి నన్ను ఈ స్థాయికి తెచ్చిందని గుర్తుచేశారు. మహిళలు గోడవంటి వారని ఏదైనా సాధించే సత్తా వారిలో ఉంటుందన్నారు. అయితే అందరూచేసేపని చేయొద్దని పురుషుడు ఏదైతే సాధించలేడో అది మహిళలు సాధించి చూపించాలన్నారు. పనిని నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికి నష్ట పోరని సూచిం చారు. విజేతలు ఎంతమంది ఉన్నా వారు విజేతలుగా పరిగ ణించ బడుతు న్నారంటే వారు శ్రమిం చిన వారేనని, విజేతలు గురించి చెప్పుకోవడం కంటే నిరంతరం కష్ట పడితే ఆ విజయాలు మిమ్ములను ఉన్నత శిఖ రాలవైపు నడిపిస్తా యన్నారు. ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికీ కోలో ్పవద్దన్నారు. తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు, తమిళం, మళయాళం, హిందీ భాషల్లో ఎన్నో చి త్రాల్లో తాను నటించానని పేర్కొన్నారు. వాటితోపాటు టివి సీరియల్లోనూ నటించినట్లు పేర్కొన్నారు. తెలుగులో ఏఎన్నార్, శోభన్‌బాబు, చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాలు ఎక్కువగా చూస్తానన్నారు. నటనలో ఈజ్ ఉన్న హీరోగా ఎన్టీఆర్ ఎదిగారన్నారు. చాలామంది సినీ ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటారని ప్రభాస్‌గా, మహేష్‌లాగా నటించాలని ఇలా ఎన్నో కోరికలు ఉన్నా కూడా ఈ స్థాయికి వచ్చి నిలబడాలంటే నిరంతర శ్రమ అనేది తప్పకుండా ఉండాలన్నారు. తనను గుర్తించి నాపై అభిమానం చూబుతూ విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించిన ఆచార్యన నాగార్జున విశ్వవిద్యా లయానికి సర్వదా రుణపడి ఉంటానని విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విసి రాజశేఖర్ మాట్లా డుతూ సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి సనా ్మనించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.

# రూ.4.8 కోట్లతో కసాపురం ఆర్‌యుబికి ప్రతిపాదనలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 9 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పట్టణం నుంచి ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన కసాపురం వెళ్లే మ ఆర్గంలో ప్రజల సౌకర్యార్థం రైల్వే శాఖ కొత్తగా రోడ్ అండర్ బ్రిడ్జి (ఆర్‌యుబి) నిర్మాణానికి రూ.4.8 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణానికి ప్రతిపాదనలను రూపొందించి రైల్వే ఉన్నతాధ ికారుల ఆమోదం నిమిత ంత పంపినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నాటి బొంబాయి- మద్రాసు- బొంబాయి ప్రధాన రైలు వర్గాన్ని మద్రాస్ సదరన్ మరాఠా(ఎంఎస్‌ఎం) రైల్వే కంపెనీ సంస్థ 1871లో ఈ మార్గాన్ని నిర్మించే సమయంలో.. ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో ఎగువన నుంచి వచ్చే నీటి ప్రవాహంతో రైలు మార్గానికి ఎలాంటి విపత్తు రాకుండా ఈ వంతెనను నీటి ప్రవాహాన్ని దృష్టిలో ఉంచుకుని మాత్రమే ఏర్పాటు చేశారు. కాలక్రమేనా ఈవంతెన గుంతకల్లు- కసాపురం-పత్తికొండ-కర్నూలు రోడ్ మార్గంగా మారిపోయింది. వాస్తవానికి ఈ వంతెన రైల్వే ఇంజినీరింగ్ నిబంధనల ప్రకారం ఆర్‌యుబి కాదు. నిత్యం పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం ఉ న్న వంతెన వెడల్పు చేయాలని గత రెండు దశాబ్దాలుగా ప్రజా ప్రతినిధులు రైల్వే శాఖను కోరుతున్న విషయం పాఠకులకు విధితమే.


ముంబై-చెన్నై రైలు మార్గంలోని నీటి ప్రవాహిక వంతెన

తాజాగా స్థానిక ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి జనవరి 31ఈ మేరకు మరోసారి రైల్వే అధికారులను కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. ఇందుకు స్పందించిన రైల్వే అధికార యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం/మున్సిపల్, రైల్వే అధికారులు సంయుక్తంగా పరిశీలనలు, సర్వే నిర్వహించి రూ.4.8 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రస్తుతం ఉన్న వంతెన/రోడ్ పకప్కన నుంచి కొత్తగా ఆర్‌యుబి నెంబర్ 871ని నిర్మించేందుకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేసి పై అధికారుల అనుమతులకై పంపారు. అనుమతులు రాగానే వంతెన నిర్మాణానికి సంబంధించిన పనుల ప్రక్రియను చేపడతామని సంబంధిత ఉన్నతాధికారులు తెలిపారు.

# అంగరంగవైభవంగా నేడు ఆదిదంపతుల కళ్యాణోత్సవం

**శ్రీకాళహస్తి, మార్చి 9 ప్రభాతవార్త** నేటి రాత్రి ఆదిదేవుని కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించనున్నారు. అందుకు దేవస్థానం సమాయత్తమౌతోంది. ఈ ఉత్సవానికి కనీసం లక్షమందికి పైగా భక్తులు పాల్గొంటారని అంచనా. అయితే గత కొన్నేళ్ళుగా బాల్యవివాహాల రభస కళ్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఆటంకంగా మారింది. అయితే ఈ ఏడాది బాల్యవివాహాలు గ్రామాల్లో జరుగుతున్నాయి కాబట్టి అక్కడ ప్రజల్ని చైతన్యవంతుల్నిచేయటానికి స్వచ్ఛందసంస్థలు, జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు. అంతేకాక శివరాత్రిలో స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవానికి వచ్చే భక్తుల్ని ఇబ్బంది పెట్టవద్దంటూ ఇటీవల పలు మార్లునిర్వహించిన సమీక్షా సమావేశాల్లో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అధికారుల్ని కోరారు. బాల్య వివాహాల గందరగోళంతో అసలు స్వామి అమ్మవార్ల వివాహాలకు వచ్చే భక్తుల సంఖ్య తగ్గిపోతుందని ఆయన వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. బాల్యవివాహాలను అరికట్టండి కాని ఉత్సవాలకు వచ్చే భక్తుల్నిభయభ్రాంతుల్ని చేయవద్దంటూసూచించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించే అతి పెద్ద ఉత్సవాల్లో స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవం ఒకటి. కొన్ని శతాబ్దలుగా నిర్వహిస్తున్న కైలాసనాధుని కళ్యాణోత్సవాలు ఇటీవల బాల్యవివాహాల ముసుగులో పూర్తిగా పోలీసు కనుసన్నల్లో నిర్వహించనున్నారు. అంతేకాక కొన్ని శతాబ్దలుగా ఇక్కడ పెండ్లిమండపం వద్ద జరుగుతున్న కళ్యాణోత్సవాలకు సంబందించి దేవస్దానం నిర్వాహకులు వివాదాలు మొదలైన్నప్పటి నుంచి ఒక్కటే సమాధానం. తాము స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవాలు కొన్ని దశాబ్దలుగా నిర్వహిస్తున్నామని బాల్య వివాహాలు అనుమతించడం లేదని ప్రోత్సా హించడంలేదని స్పష్టం చేస్తున్నారు.
ఆర్ధిక స్తోమత లేనందువల్లనే దేవుని పెళ్ళితో వివాహాలు.

**పేదరికంతోనే దేవుని పెళ్ళితో వివాహాలు:**
సామాన్యులుశ్రీకాళహస్తి పరిసర ప్రాంతాలు వ్యవసాయక ప్రధానమైనవి. పది సంవత్సరాలకు పూర్వం పరిస్దితులు పరిశిలిస్తే కేవలం నాలుగైదువందల వివాహాలు ఇక్కడ జరిగేవి. అంతకుముందు పకిశిలిస్తే దేవుడి పెళ్ళితో కొందరు ప్రేమికులు దొంగ పెళ్ళిళ్ల మొక్కులు కలిగిన వారుగాని నిరుపేదలు వివాహాలు జరుపుకునేవారు. అయితే గత పదేళ్లగా కరువు కాటకాలు, మారుతున్న సామాజిక పరిస్దితులు, మీడియా ప్రభావం పిల్లలపై



అధికంగా పడడంతో తల్లిదండ్రులు తమ బిడ్డలను సురక్షితంగా అత్తవారింటికి పంపడానికి చొరవ చూపుతున్నారు. గతంలో నాలుగైదు సంవత్సరాలు విపరీతంగా వివాహాలు జరగడానికి ఆర్ధికపరిస్దితి ప్రదానకారణమని చెప్పవచ్చును. అయితే వివాహాలకు సంబందించి దేవస్దానం ఎలాంటి రిజిస్టర్ నిర్వహించడం లేదు. స్వామిఅమ్మవార్ల కళ్యాణోత్సవంలో కళ్యాణం జరుపుకోవాలని పిలుపునివ్వడం లేదు. కాని హిందూ సాంప్రదాయం మేరకు పురాతన కాలం నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలు, నమ్మకంతో స్వామి అమ్మవార్ల శుభగడియలు శుభప్రదమని పలువురు భావిస్తున్నారు. అందుకే తమ పిల్లలకు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం సంధర్భంగా వివాహాలు జరుపుకుంటారు. కాని ఇటీవల ఈవ్యవస్త విమర్శల పాలయింది. దీంతో దేవస్దానం కూడా అపవాదు నుంచి ఎలా తప్పించుకోవాలనే మీమాంసతో తన వంతు చర్యలు తీసుకుంటుంది.

సాంప్రదాయ ముసుగులో ఎక్కడా పలువురు బాల్యవివాహాలను నిర్వహిస్తున్నారన్న విమర్శలు చోటు చేసుకున్నాయి. వీటిని అరికట్టాల్సి న భాద్యత పోలీసు రెవెన్యూ యంత్రాంగాలదే అని మానవహక్కుల కమీషన్ కూడా అభిప్రాయపడింది.

కైలాసనాధుని కళ్యాణోత్సవానికి ఈ బాల్యవివాహాలు జరుగకుండా భారీ ఎత్తున పోలీసులు మోహరిస్తున్నారు. వాస్తవంగా ప్రస్తుతం బాల్యవివాహాలు స్వామి అమ్మవార్ల కళ్యాణంతో కాదు గ్రామాల్లోని దేవాలయాల్లోనే జరుగుతున్నాయి.

# తిరుమల సమాచారం

## పురుషమృగవాహనంపై కపిలేశ్వరుడు



**తిరుపతి,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కపిలేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం సోమస్కంధమూర్తి పురుషమృగ వాహనంపై శైవభక్తులకు దర్శనమిచ్చాడు. ఉదయం వాహనంపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో భక్తులను కటాక్షించాడు. ఓంనమ:శ్శివాయ నామస్మరణతో ఆలయం మారోమోగింది. వాహనాల ముందు భక్తజన బృందాల కోలాటలు, చెక్కభజనలు వాయి ద్యాలు ఆకట్టుకున్నాయి. ఈ వాహనసేవల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఎఈఓ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, ఆలయ అర్చకులు ,ఆలయ ఇన్‌స్పెక్టర్‌లు రవికుమార్, బాలకృష్ణ, భక్తులు పాల్గొన్నారు. నేటితో కపిలేశ్వరుని బ్రహ్మోత్సవాలు ముగుస్తున్నాయి.

## శ్రీవారి అనుగ్రహంతో ప్రజలు సంతోషంగా ఉండాలి

### - జమ్ముూకాశ్మీర్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు, జమ్ముూకాశ్మీర్ ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు ఆ రాష్ట్ర గవర్నర్ మనోజ్‌సిన్హా తెలిపారు. శనివారం ఉదయం తిరుమల ఆలయంలోనికి కటుంబసభ్యులతో కలసి చేరుకున్నారు. తొలుత ధ్వజస్తంభం మొక్కారు. టిటిడి డిప్యూటీ ఇఒ పి.హరీంధ్రనాథ్ స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో మాజీక్రికెటర్ గౌతమ్‌గంభీర్



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలతో తెలుగుప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శనివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో మాజీక్రికెటర్ గౌతమ్ గంభీర్, తెలుగురాష్ట్రాల ఆదాయపున్నుశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ మధుస్మిత, మద్రాసు లెఫ్టినెంట్ జనరల్ కరంబీర్‌సింగ్ ,సినీ దర్శకుడు గోపీచంద్ మలినేని తదితరులు వేర్వేరుగా ఆలయంలోనికి చేరు కున్నారు. మహద్వారం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. తిరు మలేశుని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న తారకరత్న కుటుంబం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం దివంగత సినీనటుడు తారకరత్న కుటుంబం దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన తండ్రి మోహనకృష్ణ కుటుంబసభ్యులు ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేడు అయోధ్యకాండ అఖండపారాయణం



**తిరుమల,మార్చి 9ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై నేడు ఆదివారం ఉదయం 18వ విడత అయోధ్యఅఖండపారాయణం జరగనుంది. ఉదయం 156 శ్లోకాలు నిరంతరాయంగా పండితులు పారాయణం చేయనున్నారు. ఈ అఖండపారాయణంలో 26వ సర్గనుండి 30వసర్గ వరకు 156 శ్లోకాలు, యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు వేదపండితులు పఠించనున్నారు.

రెండువేల ఇరవైమూడులో వర్షాభావ పరిస్థితుల కారణంగా కర్ణాటకలో అత్యంత తీవ్రమైన నీటి ఎద్దడి నెల కొంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధ రామయ్య నివాసంలో కూడా వాటర్ ట్యాంకర్లతో నీరు రవాణ చేయాల్సిన పరిస్థితి దాపురించింది. బెంగుళూర్‌లో ఒకప్పుడు 7వందల నుంచి 8వందల వరకు తీసుకునే ట్యాంకర్ ధర నీటి కొరత కారణంగా 15 వందల నుంచి 18 వందలకు పెరిగింది. నీరు ప్రకృతి ప్రసాదం. మానవ నాగరికత జలంతో ముడిపడి ఉంది. నీటిని కొత్తగా సృష్టించలేం. నీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారినాయి. తాగునీటి ఎద్దడి గండం నుంచి తప్పించుకోవాలంటే జలసిరులతో రాజకీయాలు చేయడం మానుకోవాలి. బహుళార్థక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వల్ల కలిగే ప్రయోజనాలను కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చేసే (శవపరీక్ష) ఆధారంగా గణన చేసి ప్రయోజనం వ్యయ నిష్పత్తికి (బిసిఆర్) పరిమితం చేసి పంచభూతాల్లో ఒకటైన జలం విలువను కించపరచడం తగదు. జలమే జీవమన్న స్పృహ ప్రతి ఒక్కరిలో రావాలి. ఎండలు ముదురుతుండడంతోనే తెలుగు రాష్ట్రాలలో గొంతులు ఎండుతున్నాయి. రిజర్వాయర్లు, భూగర్భజలాలు అడుగంటి తరిగిపోతున్నాయి. ఖమ్మం జిల్లాలో గత ఏడేళ్లుగా ఏ నీటిఇబ్బందులు ఎదుర్కొని రైతాంగం వరిపైరు ఎండి మాడిపోవడంతో పొట్ట దశలో ఉన్న వరిపంట కాపాడటానికి పాలేరు జలాశయంపై దండెత్తి గేట్లు ధ్వంసం చేసి ఎత్తినీటి విడుదల చేసుకొనడం తీవ్రకలకలం రేపింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా తాగునీటి సాగునీటి గండం పాలకులను ఇరుకున పెడుతున్నది. హైదరాబాద్, విశాఖపట్నం కర్నూల్ అనంతపురం, నిజామాబాద్ ఆదిలాబాద్‌తోపాటు తెలుగు రాష్ట్రాల్లోని ముప్పైఏడు పట్టణ, నగరాల్లో తాగునీరు కొరత మెడపై కత్తిలా వేలాడుతోన్నది.

# తెలుగు రాష్ట్రాలకు జల 'గండం'

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

'నీళ్లు లేని ఎడారిలో కన్నీళ్ళైనా తాగి బ్రతకాలి " సి. నారాయణరెడ్డి అన్నట్లు వేసవి వాకిట్లోనే జనం తాగు నీటికి మైళ్ళు నడిచే పరిస్థితి దాపురించింది. భారతదేశం మొత్తం దాహార్తిలో ఉంది. తెలుగురాష్ట్రాలలో జలాశయాలలో నీరు నిండుకోవడం మరోవైపు భూగర్భజలాలు పాతాళంలోకి పడిపోవడంతో కోటి 43లక్షల మంది ఉభయ రాష్ట్రాలలో తాగునీటి కోసం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ట్రాన్స్ ఫార్మింగ్ ఇండియా కాంపోజిటివ్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ 2018లో వెల్లడించిన నివేదిక ఇప్పుడు యథార్థం అని కళ్లకుకట్టినట్లు మనకు అనుభవపూర్వకంగా తెలుపుతోంది. దేశచరిత్రలోనే అత్యధిక తాగునీటి సంక్షోభాన్ని 2024వేసవి నుంచి చవిచూడబోతున్నామని వారి నివేదిక తెలిపింది. రక్షిత మంచి నీరు లభించక దేశంలో రెండులక్షల మంది ఏటా మరణిస్తారని వారు నివేదికలో పేర్కొన్నారు. దేశంలో 60కోట్ల మంది తాగునీరు దొరకక మలమలా డిపోతారని భవిష్యత్ చిత్రీకరణ చేశారు. ప్రభుత్వాలు తేరుకోవాలని లేకపోతే 2025 నాటికి కోట్లాది మంది తీవ్రమైన నీటి ఎద్దడిబారిన పడి జీవన్మరణ సమస్య ఎదుర్కొంటారని ఆ సంస్థ హెచ్చరికలు చేసింది. ముఖ్యంగా భూగర్భజలాల నీటి మట్టాలు ప్రమాదకరంగా పడిపోకుండా చర్యలు చేపట్టాలని తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటలవైపు రైతులను మళ్ళించాలని ప్రభుత్వాలకు సలహాలు ఇచ్చింది. విద్యుత్ రాయితీలు, సాగు నీటిరాయితీలపై పునఃసమీక్ష చేసుకోవాలని లేకపోతే ఇప్పటికే ప్రపంచంలో 180 దేశాలలో రక్షిత మంచినీటి వాటా సూచికలో 141స్థానంలో ఉన్న భారత దేశం మరింత దిగజారేపరిస్థితి నెల కొంటుంది. తెలుగు రాష్ట్రాలలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. అందుబాటులో ఉన్న నీటి నిల్వలలో దాదాపు 73శాతం కలుషితమైన నీరే మన చుట్టు ఉంది. దీనికి తోడు కృష్ణాబేసిన్‌లో ఈ యేడు వర్షాపాతం తగ్గడంతో దక్షిణ తెలంగాణ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కర్నూల్, ఉమ్మడిప్రకాశం, ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో నీటి కటకట ఫిబ్రవరి రెండో వారం నుంచి ఏర్పడింది. 2023అక్టోబర్ 6న కృష్ణా నదియాజమాన్య బోర్డు త్రిసభ్యకమిటీ సమావేశంలో ఈ యేడు కృష్ణాజలాలను సాగునీటికి వినియోగించకూడదని తీర్మానం చేసినా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులను నియంత్రించలేకపోయింది. ఫలితంగా ఇప్పటికే 51 టిఎంసిలను కృష్ణాబేసిన్ బయటకు తరలించడంతో తాగునీటి కటకట మొదలైంది, కర్నూల్ జిల్లా గోనెగండ్ల మండలంలోని హెచ్‌కైరావడి గ్రామంలో తీవ్రనీటి ఎద్దడి ఉండటంతో అక్కడి సర్పంచ్ సువర్ణమ్మ కూడా గ్రామం విడిచి వలసవెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామ అవసరాల



కోసం హంద్రీనదిలో వేసిన తొమ్మిది బోర్లలో ఐదు ఎండిపోయాయి. మిగిలిన నాలుగు బోర్లు రోజుకు గంటకంటే ఎక్కువ నీటిని తోడుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ గ్రామంలో ఆరు వేల జనాభా వుంటే ఫిబ్రవరి రెండోవారం నుంచే నాలుగు రోజులకొక సారి తాగునీటిని విడుదల చేస్తున్నారు. జిల్లా పంచాయతీ అధికారులు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు తక్షణమే సమస్య పరిష్కరించాలనుకున్నా నీటివనరుల లభ్యత ఇబ్బందిగా మారింది. కృష్ణా జిల్లా కూడా తాగునీటి సమస్య పరిష్కారం కోసం జడ్పీచైర్‌పర్సన్ ఉప్పాల హారికతో కలిసి కలెక్టర్ పి రాజాబాబు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్న ప్రాంతాలలో పర్యటించి సమస్య పరిష్కారం కోసం కార్యాచరణ చేస్తున్నారు. బంటుమిల్లి మండలం మల్లేశ్వరం మెగా రక్షిత మంచినీటి చెరువు కృత్తివెన్ను మండలం శీతనపల్లి మెగా రక్షిత మంచినీటి చెరవు, పల్లెపాలెం చెరువులపై విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేసి సాగునీటికి వినియోగించడంతో తాగునీరు అందక ప్రజలు దాహార్తితో విలవిలలాడుతున్నారు. అల్లూరి సీతారామారాజు జిల్లా గూడెం కొత్తవీధిలో పంచాయతీ చిన్న అగ్రహారం ఆదివాసిలు తాగునీటికి అల్లాడిపోతున్నారు. కిలోమీటర్లు పొలాలగట్లపై నడిచి దూరంగా ఉండే ఊటగెడ్డకు పోయి నీళ్ల తెచ్చుకుంటున్నారు. సత్యసాయి జిల్లా ఆగళి మండలంలో ఆరునెలలుగా ఎన్టీఆర్ సుజల స్రవంతి నీరు రాకపోవడంతో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ఇనగలూరులో తాగునీటిసమస్య తీవ్రంగాఉంది. వేసవి ప్రారంభంలోనే సత్యసాయి జిల్లా మడకశిర మండలంలోని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తీవ్రమవుతోంది నీకంతాపురం, దాసప్పపాళ్యం కదిరేపల్లి, కంబాలపల్లి, వైబీహళ్ళీ కోడిగానిపల్లి, టిడిపల్లి, డిరామగిరి అచ్చంపల్లి యురంగాపురం గ్రామాలలో తీవ్రవర్షాభావ పరిస్థితి కారణంగా భూగర్భజలాలు బాగాతగ్గాయి. చాలా గ్రామాలలో బోర్లు కూడా ఎండిపోయాయి. బిందెడు నీటి కోసం చాలా సేపు వేచి వుండాల్సి వస్తున్నది. పెనుకొండ పట్టణంలో తాగునీటి కొరత బాధను చూడలేక ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శితెలిపారు. శ్రీశైలం నాగార్జునసాగర్ జలాశయాలలో నీరు అడుగంటడంతో హైదరాబాద్ మహానగరంతోపాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలో కూడా తాగునీటికి ఇబ్బంది నెలకొంది. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 518 అడుగుల మేరకు నీటి మట్టం ఉన్నది. ఎన్‌ఎస్‌పిలో డెడ్‌స్టోరేజి లెవల్ 510 అడుగులుకు చేరితే హైదరాబాద్ నీటి సరఫరాపై ప్రభావం చూపుతుంది. సాగర్ ఫోర్‌షోర్‌లో అత్యవసర మోటార్లు ఏర్పాటు చేసి తాగునీరు హైదరాబాద్‌కు అందించాల్సి వుంటుంది. జూన్‌లో వర్షాకాలం మొదలవుతుంది. నాగార్జునసాగర్‌కు జులై ఆగస్టులో వరద వచ్చే అవకాశం ఉంటుంది. అంటే వచ్చే ఆరునెలలు ప్రస్తుతం ఉన్ననీటితో దాహార్తి తీర్చుకోవడం దక్షిణ తెలంగాణ జిల్లాలకు కష్టమే. జూరాలనుంచి 0.4 టిఎంసి తాగునీరు, రామనపాడు నుంచి 0.208టి.ఎం.సి శ్రీశైలం ఎల్లవేరు రిజర్వాయర్ నుంచి 1.765టి. ఎం.సిలు, పాలేరు రిజార్వాయర్ నుంచి 1.443 టిఎంసిలు, ఉదయసముద్రం నుంచి 0.35, అక్కమ్మపల్లి నుంచి 7.584, పెండ్లిపాక నుంచి 0.0191టిఎంసిలు మొత్తం 11.769 టిఎంసిలు తాగునీరు అవసరం ఉంది. దీనికోసం పొరుగున ఉన్న కర్ణాటక నుంచి నీరు తెచ్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. ఆ దిశగా చర్యలు కూడా చేపట్టారు. ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలం భీంపూర్, బొజ్జ కొలాంగూడలో గిరిజనులు తీవ్రంగా తాగునీటి ఇబ్బంది పడుతున్నారు. తాంశి తలమడుగు బేలా ఏరియాలో కూడా భూగర్భజలాలు అడుగంటాయి. ఎస్సారెస్పీలో కూడా నీరు అడుగంటడంతో ఉత్తర తెలంగాణలో నీటి ఎద్దడి దశాబ్దం తరువాత మొదలైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగడంతో అందులో నిల్వ ఉన్న 11 టిఎంసిల నీటిని కిందికి వదిలారు. అదే విధంగా అన్నారం బ్యారేజి, సుందిళ్ల బ్యారేజి నుంచి కూడా నీటిని వదిలిలేశారు. ఎల్లంపల్లిలో 11టి.ఎం.సి నీరు ఉంది పెద్దపల్లికి రోజు 120 ఎంఎల్‌డి, మంచిర్యాల పట్టణం 80 ఎంఎల్‌డి, ఇది కాకుండా గ్రామాలకు మిషన్ భగీరథ కోసం సరఫరా చేయడం కూడా ఇబ్బందిగా మారింది. కరీంనగర్, జగిత్యాల జిల్లాలో తాగునీటి ఎద్దడి మొదలైంది. ఓదెల జూలపల్లి, కాల్వా శ్రీరాంపూర్, చిన్నరాతుపల్లి, శనిగరం, ఉప్పుల, కమలాపూర్, జమ్మికుంట, హుజురాబాద్, రేగొండ, భూపాలపల్లి, పరకాల బెల్ట్‌లో తాగునీటి సమస్య మొదలైంది. మార్చి మొదటివారం లోనే ఉత్తర తెలంగాణలో 3907 హబిటేషన్‌లలో ట్యాంకర్లతో నీటిని రవాణ చేస్తున్నారు. వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలో బావులను వ్యవసాయ బావులను అద్దెకు తీసుకొని గ్రామీణుల తాగునీటి అవసరాలు తీర్చేందుకు మిషన్‌భగీరథ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దక్షిణ తెలంగాణతోపాటు హైదారాబాద్ దాహార్తి తీర్చడానికి అలమట్టి నారాయణపూర్ రిజర్వాయర్ నుంచి నీళ్ల తెప్పించుకుంటామనే ధీమా నానాటికి సన్నగిల్లుతోంది. బెంగుళూర్ నగరంతోపాటు కర్ణాటక రాష్ట్రంలో నానాటికి నీటిసమస్య పెరిగిపోతున్నది. నీటి ఎద్దడి కారణంగా ఇప్పటికే స్కూళ్లు, కోచింగ్‌సెంటర్లు మూసిసేని ఆన్‌లైన్ విధానంలో క్లాస్‌లు నిర్వహిస్తున్నారు. బెంగూళూర్‌లో నీటిని కార్లు కడగటానికి గార్డెనింగ్‌కు నిర్మాణ పనుల క్యూరింగ్‌కు, వాటర్ పౌంటెన్లకు రోడ్ల నిర్మాణంకు ఉపయోగించకూడదని నిషేధం విధించింది. ఒకవేళ ఎవరైనా నిషేధంను ఉల్లంఘిస్తే ఐదువేల రూపాయల జరిమాన ప్రకటించంది. బెంగుళూర్‌లో వేలాది బోర్‌వెల్స్ ఎండిపోయాయి.

---

పశ్చిమబెంగాల్

ఒక రాజకీయ నాయకుడు పార్టీ మారితే అది ఆశ్చర్యపోవలసిన విషయమేమీ కాదు. కానీ సమాజంలో 'మూడవ పిల్లర్'గాఉండే న్యాయవ్యవస్థకు చెందిన ఒకఉన్నత స్థాయి వ్యక్తి హఠాత్తుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తే? అది సంచలనమేకాదు, అనేక అనుమానాలు కూడా కలిగిస్తుంది. కోల్‌కతాలో అభిజిత్ గంగోపాధ్యాయ్ అనే హైకోర్టుజడ్జిరెండు రోజుల క్రితం తన భవిష్యత్ దిశను మార్చుకుంటూ తీసుకొన్న చర్య దేశం యావత్తు ఆయనపై దృష్టిని కేంద్రీకరించేట్లు చేసింది. గతమంగళవారం ఆయన పదవికి రాజీనామా చేసి, తర్వాత రెండు రోజుల్లోనే గురువారం (7, మార్చి) బిజెపిలో చేరారు. రాజీనామా చేయడం, ఒ రాజకీయ పార్టీలో చేరడం ఆయన వ్యక్తిగత విషయమే కావొచ్చు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఆయన ఇచ్చిన కొన్ని తీర్పులు రాజకీయంగా వివాదస్పదం కావడంతో, ఇప్పుడు చేసిన రాజకీయ అరంగేట్రం అందరికి ఆశ్చర్యం కలిగించింది. రాజకీయ పార్టీలలో అవినీతిపరులు ఎక్కువనీ, ముఖ్యంగా పశ్చిమ బెంగాల్‌లో అధికారంలో ఉన్న తృణమూల్ కాంగ్రెస్‌లో అవినీతి మరింత ఎక్కువనీ ఆయన అభిప్రాయం. గతంలో వివిధ కేసులకు సంబంధించి ఆయన ఇచ్చినతీర్పులు కూడాఅటువంటివే. టిఎంసికి వ్యతిరేకంగా తాను ఎంత పోరాటమైనా చేస్తానని రెండు నెలలక్రితం ఒక సందర్భంలో అన్నప్పుడే ఆయన కదలికలపై చాలామందికి అనుమానం కలిగింది. ప్రధాని మోడీని ప్రశంసిస్తూ కొన్నిసమావేశాలలో ఆయన చేసినవ్యాఖ్యలు అటువంటి అనుమానాలకు బలం చేకూర్చాయి. అంతలోనే ఆయన రాజీనామా చేయడం, బిజెపిలో చేరడం కూడా జరిగిపోయాయి. ఉపాధ్యాయ భర్తీ కుంభకోణంపై గతంలో ఆయన ఇచ్చినతీర్పు చాలా సంచలనం కలిగించింది. ఆ తరువాత కూడా ఆ మూసలోనేఆయన మరికొన్ని తీర్పులు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్‌ను, ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఇరుకున పెట్టే విధంగా ఆయన చేస్తున్నవ్యాఖ్యలతో ఏం జరగబోతున్నదో అందరూ గ్రహించినా, ఇంత త్వరగా పదవి నుంచి తప్పుకొని బిజెపిలో చేరతారని ఎవరూ అనుకోలేదనే చెప్పాలి. జస్టిస్ గంగోపాధ్యాయ కోల్‌కతా హైకోర్టులో 2018 మే 2న అడిషనల్ జడ్జిగా చేరారు. తర్వాత రెండేళ్లకే పర్మినెంట్ జడ్జిగా

# 'న్యాయ' రాజకీయం!

**ఎ.వి.వి ప్రసాద్**

ఆయన పదోన్నతి పొందారు. ఆయన ఇచ్చే తీర్పులు తరచుగా వివాదస్పదమైనా, ధైర్యంగా తీర్పులు చెబుతారనే పేరుండడంతో, 'రాజకీయ ఆశ్రయం' రక్షాకవచంగా ఉంటుందని ఆయన భావించిఉండవచ్చునని కొంటున్నారు. తృణమూల్ కాంగ్రెస్‌లో 'రెండోబాస్'గా ఉన్న అభిషేక్ బెనర్జీతోగలతగాదా వల్లనే అభిజిత్ రాజకీయాలలోకి వచ్చి ఉంటారని కూడా పలువురు భావిస్తున్నారు. మరో ఇద్దరు అరెస్టయితే టిఎంసియే ఇక ఉండదని అభిజిత్ తరచుగా వ్యాఖ్యానించడం అందుకేననీ, వ్యక్తిగతభద్రత పెంచుకొనడానికే రాజకీయాల్లోకి వచ్చారనీ వారు పేర్కొంటున్నారు. జస్టిస్ అభిజిత్ ఇచ్చిన తీర్పుల వల్ల గతంలో పలువురు టిఎంసి నేతలు అరెస్టవడంతో ఒక జడ్జిగా ఆయనకు తగినంత భద్రత ఉన్నా, ప్రమాదం ఎదురవబోతుందనే అనుమానం కూడాఉంది. తృణమూల్ సర్కార్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలకు సంబంధించి 14 ఉదంతాల్లో సిబిఐ దర్యాప్తునకు ఆయన ఆదేశించడంతో 'రాజకీయ శత్రువులు' అధికంగా ఉండడంలో ఆశ్చర్యంలేకపోయినా, ఆయనే రాజకీయాల్లోకి ప్రవేశించడం అందరికి ఆశ్చర్యంకలిగిస్తోంది. ముల్లును ముల్లుతోనే తీయాలనే విధానం ఆయనలో ఎక్కువగా కనిపిస్తోంది. ఆయన ఉత్తర్వులకారణంగానే, 2022లో ఉన్నత విద్యాశాఖమంత్రిగా ఉన్న పార్థా ఛటర్జీతోపాటు మరికొందరు అరెస్టయ్యారని చెప్పుకొన్నారు. అవినీతికి వ్యతిరేకంగా జరిపే పోరాటంలో తాను ముందుటానని ప్రకటించిన అభిజిత్ సొంతంగా ఉద్యమం నడిపితే బాగుండేదని కూడా కొందరు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. గతంలో అటువంటి ఉద్యమాలు నడిపిన ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల తర్వాత అధికారంలోకి వచ్చి ఎలా మారారో అందరూ చూస్తూనే ఉన్నారు గనుక



అభిజిత్ గంగోపాధ్యాయ

అభిజిత్ కూడా అదేదారిలో వెళ్తారని వారు అనుకున్నారు. కానీ ఆయనసొంత ఉద్యమమో, సంస్థనో నడపడంగాక ఏకంగా బిజెపిలో చేరడంతో ఆయనచాలా వ్యూహాత్మకంగానే ముందుకు వెళ్తున్నారని కూడా పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాలా అత్యున్నతస్థానంలో ఉన్న అభిజిత్ రాజకీయాల్లోకివచ్చి ఎన్నికలలో పోటీచేస్తే దానిప్రభావం ఇతరులపై అధికంగానేపడే అవకాశం ఉంది. గతంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రా, జస్టిస్‌కోకాసుబ్బారావు, జస్టిస్ ఫాతిమా, జస్టిస్ రంజన్ గొగొయ్ వంటి కొందరు కీలక వ్యక్తులు కూడా రాజకీయ ప్రవేశం చేసినా, వారు ఇలా పదవిని మధ్యలోనే వదిలిరాలేదు. తాము అధిష్టించిన పదవులలో రిటైర్ అయిన తర్వాత, కాలక్షేపంగా రాజకీయ ప్రవేశంచేసినావారు ఎక్కువ ప్రభావం చూపలేదు. కానీ అభిజిత్ ఇంకా కొంత సర్వీసు ఉండగానే దానిని త్యజించి రాజకీయాలలోకి రావడంతో ఆయనపై ఎలాంటిఒత్తిడులు పనిచేసి ఉంటాయనే కోణంనుంచి కూడా పలువురు ఆలోచిస్తున్నారు. జడ్జిల వంటి రాజ్యాంగ పదవులనధిష్టించినవారు ఎన్నోఆధికారిక రహస్యాలను గోప్యంగా ఉంచవలసి ఉంటుంది. అందువల్ల వారు రాజకీయాలలోకి రాకుండా ఉండడమే మంచిదని పలువురు నిపుణులు అంటున్నారు. అభిజిత్ వంటి వారు రాజకీయపదవులు పొంది అధికారంలోకి వస్తే దాని ప్రభావం న్యాయవ్యవస్థపై ఏవిధంగా ఉంటుందనే అంశం కూడా చర్చనీయాంశమవుతోంది. రాజ్యాంగ పదవి, రాజకీయ పదవి ఏది లాభసాటిగా ఉంటుందనేవిషయం పక్కన పెడితే, ఏది ఎక్కువ ప్రభావం చూపుతుందనేది ఆలోచించ వలసి ఉంది. ఆయన లోక్‌సభకు తమ్లుక్ లేదా తూర్పు మిద్నపూర్ నుంచి బిజెపి తరపున పోటీ చేయవచ్చునని కూడా తెలుస్తోంది. అదే నిజమైతే రానున్న ఎన్నికల్లో మమత ప్రభుత్వానికి గడ్డు పరిస్థితి ఎదురవుతుందనే అంతా భావిస్తున్నారు. మమతా బెనర్జీ పార్టీకి చెందిన పలువురు నేతలు ఇప్పటికే అరెస్టయ్యారు. అభిజిత్ ప్రచారంలోకి దిగితే చాలా మంది రంగులే బయటపడవచ్చు.

---

బ్రిటన్

బ్రిటన్ రాజకీయాల్లో ఆమె పేరు తెలియనివారుండరు. ఆమె తీసుకునే సంక్లిష్ట నిర్ణయాలు కొంత మందికి రుచించకపోయినా మద్దతివ్వక తప్పని అనివార్యపరిస్థితులను సైతం ఆమెసృష్టించే శక్తిమంతురాలు. అత్యంత కీలకమైన సమయంలో బ్రెగ్జిట్ ఒప్పందాలను అమలుచేయాల్సిన తరుణంలో ఆమె బ్రిటన్ ప్రధానిగా వచ్చారు. ఉన్నట్టుండి ఒక్కసారిగాతాను క్రియాశీలక రాజకీయాల నుంచి నిష్క్రమించదలుచుకున్నానని, వచ్చే ఎన్నికల్లో తాను పోటీచేయబోవడంలేదని కన్సర్వేటివ్ పార్టీ ఎంపి వెల్లడించడం బ్రిటన్ రాజకీయాలను ఒక్కకుదుపు కుదిపింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్ కామన్స్‌కు 27 ఏళ్లపాటు కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగిన ఆమె ఒక్కసారిగా రాజకీయాలనుంచి నిష్క్రమిస్తున్నట్లుచేసిన ప్రకటన ఎవ్వరికీ అంతు బట్టడంలేదు. ఇలా అత్యవసర నిర్ణయాలకు దారి తీసిన పరిస్థితులు ఏమిటి? థెరిస్సామేకు ఒత్తిళ్లు అధికం అయ్యాయా? ఎవరి ఒత్తిడితో ఆమె ఈ నిష్క్రమణ నిర్ణయం తీసుకున్నారన్నది ఇప్పుడు బ్రిటన్ రాజకీయాల్లో ప్రధాన చర్చగానడుస్తోంది. 1997 నుంచి ఏడు పర్యాయాలు అధికార కన్సర్వేటివ్‌పార్టీ ఎంపిగా కొనసాగుతూ వచ్చిన ఆమె మార్గరెట్ థాచర్ తర్వాత బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రెండో మహిళగా రికార్డు నెలకొల్పారు. 2016 సంవత్సరం జూన్‌లో జరిగిన రెఫరెండమ్ నేపథ్యంలో కుదిరిన బ్రెగ్జిట్ ఒప్పందాన్ని పార్లమెంటు తిరస్కరించడంతో అప్పటినుంచి బ్రిటన్ రాజకీయాలే మారిపోయాయి. రాజకీయాల నుంచి వైదొలుగుతున్నా తన మద్దతు ప్రస్తుత ప్రధాని రిషిసునక్‌కు కొనసాగుతుందని ఆమె స్పష్టంచేసారు. 2016నుంచి2019 వరకూ ప్రధానిగా పనిచేసిన మెయిడెన్‌హెడ్ నియోజకవర్గ ఎంపి థెరిస్సా మొక్కవోని ధైర్యంతో ముందుకు నడిచిన మహిళగా పేరుంది. బ్రిటన్ ఐరన్‌లేడీగా పేరుతెచ్చుకున్నారు. 1997 నుంచి బెర్క్‌షైర్ ఎంపిగా కొనసాగుతూవచ్చారు. పదవినుంచి వైదొలిగినా తాను బ్యాక్ బెంచ్ మహిళగానే ఉంటానని అందుకు బాధపడాల్సిన అవసరం లేదని వెల్లడించారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వానికి వ్యతిరేకంగా ఆమె తన కార్యాచరణను ప్రారంభించారు. వీటిపై మరింతగా కష్టపడి పనిచేసేందుకు ఎంపిగా తన

# ఎన్నికలకు 'కన్సర్వేటివ్' ఉక్కుమహిళ గుడ్‌బై!

**గన్ని మోహన్**

సమయం వినియోగించలేకపోతున్నానని అందువల్లనే వైదొలగడం సరైన నిర్ణయమని భావించినట్లు వెల్లడించారు. 2010నుంచి 2016 వరకూ డేవిడ్ కేమరూన్ కేబినెట్‌లో అంతర్గత వ్యవహారాల మంత్రిగాకూడా పనిచేసారు. కేమరూన్‌యూరోపియన్ యూనియన్ నుంచి బ్రిటన్ వేరుపడాలన్న రిఫరెండమ్ ఫలితాలతో రాజీపడలేక2016లో రాజీనామా తర్వాత నెలరోజులకే ఉక్కుమహిళగా పేరుతెచ్చుకున్న థెరిస్సామే ప్రధానిగా బాధ్యతలు చేపట్టి సంక్లిష్టమైన బ్రెగ్జిట్ తీర్మానం ఆమోదింపచేసుకునేందుకు ఎనలేని కృషిచేసారు. తీరా హౌస్‌ఆఫ్ కామన్స్‌లో తీర్మానం ఆమోదం పొందకపోవడం వల్లనే ఆమె రాజీనామా చేసి హుందాగా దిగిపోయారు. 1986నుంచి1994వరకూ డర్బ్ఫిపోర్డ్ వార్డుకు ఎన్నికయ్యారు. 1992లో పోటీచేసినా విజయవంతం కాలేదు. అయినా కూడా పట్టువీడకుండా మెయిడెన్‌హెడ్ నియోజకవర్గం నుంచే పోటీచేసి గెలిచారు. 1997నుంచి అదే నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. షాడో కేబినెట్‌లో కొనసాగారు. విద్య, ఉపాధి, రవాణ పోర్టుఫోలియోల్లో విశేష కృషిచేసి ప్రభుత్వానికి సమగ్ర నివేదిక లివ్వడంలో కీలకపాత్ర పోషించారు. 2002లో ఏకంగా కన్సర్వేటివ్ పార్టీకి తొలి ఛైర్‌పర్సన్‌గా ఎంపికయ్యారు. ఆ తర్వాత నుంచి కూడా 2003, 2004 సంవత్సరాల్లోకూడా పర్యావరణం, రవాణా, హోంశాఖ, కుటుంబ సంక్షేమం వంటి వాటికిషాడో మంత్రిగానే వ్యవహరించారు. మహిళల సమానత్వశాఖలో కూడా ఆమె 2007వరకూ కొనసాగారు. 2010లో అత్యంత కీలకమైన హోంశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి మహిళల సమానత్వ హక్కుల శాఖనుసైతం నిర్వహించారు. గడచిన 60 ఏళ్లలో సుదీర్ఘకాలం హోంశాఖలోకొనసాగిన మహిళా మంత్రిగా ఆమెకు పేరుంది. లేబర్‌పార్టీ ప్రభుత్వాల్లో చేసిన చట్టాలను సవరించారు. యాంటిసోషల్ బిహేవియర్ చట్టాన్ని పునఃసమీక్షకు ఆమోదించారు. ఔషధాల దుర్వినియోగం, డ్రగ్స్ దుర్వినియోగంపై ఉన్న సలహా మండలిలో గంజాయి సాగును తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే పెరుగుతున్న అక్రమ వలసలను కట్టడి చేసేందుకు థెరిస్సా ఎంతో కృషిచేసారు. ఐరోపాయేతర దేశాలేకాకుండా ఈయూ సభ్యదేశాల నుంచి కూడా బ్రిటన్‌కు వలసలు ఒక్కసారిగా పెరిగాయి. 43వేలకు తక్కువ ఉండే వలసలు ఒక్కసారిగా 2.51 లక్షలకు పెరగడంతో థెరిస్సా తన ఫోకస్‌ను పెంచి లక్షకు మించకుండా కట్టడి చేసారు. అలాగే తప్పనిసరిగా శరణార్థుల కోటా ఉండాలన్న యూరోపియన్ యూనియన్ ప్రతిపాదనను నిష్కర్షగా తిరస్కరించారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలను అలవోకగా అమలు చేసిన ఉక్కుమహిళ ఇప్పుడు హఠాత్తుగా తానుక్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, వచ్చే ఎన్నికల్లో పోటీచేయబోనని ప్రకటించడం వెంటాడుతున్న వయోభారమా? లేక అంతకు మించిన పార్టీలో వచ్చిన ముసలమా అన్నదే అంతుబట్టకుండా ఉంది. ఇప్పటికే 60 మంది ఎంపిలు వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు మాజీ ప్రధానితోపాటు మాజీకేబినెట్ మంత్రులు బెన్‌వాలెస్, సాజిద్ జావిద్, డొమినిక్‌రాబ్, క్వాసి క్వార్టెంగ్‌లు కూడా గుడ్‌బై బాటలోనే కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎంతయినా బ్రెగ్జిట్ పరిణామాల తర్వాత బ్రిటన్‌లో రాజకీయాలు కూడా శరవేగంగా మారిపోయాయి. డేవిడ్ కామెరూన్ నిష్క్రమణ తర్వాత నుంచే శరవేగంగా మార్పులు సంభవించాయి. మొత్తంగా చూస్తే ఇప్పుడు బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన కన్సర్వేటివ్ పార్టీ ఎంపిలు ఇలా ఒక్కొక్కరుగా ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడాన్ని చూస్తే టోరీలకు చీకటిభవిష్యత్తు తప్పదన్న సంకేతాలను పంపిస్తున్నాయి.



థెరిస్సామే

---

# రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**బొల్లిముంత సాంబశివరావు**

మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, పంటల మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని ఇంకా అనేక డిమాండ్లతో 2021లో దేశవ్యాప్తంగా 18నెలల పాటుసాగిన రైతాంగ ఉద్యమం కేంద్ర ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టించింది. ఢిల్లీ, హర్యానా సరిహద్దుల్లో కదంతొక్కిన రైతాంగం కేంద్ర ప్రభుత్వ పాలననే స్తంభింపచేసింది. ఈ ఉద్యమంలో 700 దాకా రైతులు ప్రాణ త్యాగం చేశారు, వేలాదిమంది రైతులు పోలీసు నిర్భందానికి గురై అరెస్టులు, అక్రమ కేసులకు గురైయ్యారు. నిర్బంధానికి భయపడకుండా సాగిన రైతాంగ ఉద్యమానికి కేంద్ర ప్రభుత్వం లొంగక తప్పలేదు. మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించి, పార్లమెంట్‌లో వాటిని ఉపసంహరించుకుంది. రైతుల ప్రధాన డిమాండ్ అయిన పంటల మద్దతు ధరల చట్టబద్ధత విషయం పరిశీలించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది. రైతాంగ ఉద్యమానికి భయపడి మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించుకున్నా దొడ్డిదారిన కేంద్ర ప్రభుత్వం వాటిని అమలు జరుపుతూనే ఉంది. మద్దతు ధరలకు చట్టబద్ధత గురించి కమిషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి సంవత్సరాలు గడిచినా దాని ఊసే ఎత్తలేదు. చట్టబద్ధత గురించి రైతాంగం దాన్ని సాధించుకునేందుకు తిరిగి ఉద్యమబాట పట్టక తప్పలేదు. ఈ మేరకు కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి కూడా తెలియజేశారు. రైతు సంఘాల ఐక్య కార్యాచరణ వేదిక నిర్ణయం ప్రకారం రైతాంగఆందోళన ప్రారంభించారు. పంజాబ్, హర్యానా సరిహద్దుల వద్దకు రెండు రాష్ట్రాలకు చెందిన రైతాంగం వేలాది ట్రాక్టర్లతో ముందుకు సాగారు. రైతులను అడ్డుకునేందుకు వేలాది మంది పోలీసులను హర్యానా ప్రభుత్వం సరిహద్దుల వద్దకు పంపింది. రైతుల ఉద్యమ నేపథ్యంలో కేంద్రం కుట్ర పూరితమైన ప్రకటన చేసింది. పప్పు ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి వంటి వైవిధ్య పంటలు పండిస్తే ప్రభుత్వరంగ సంస్థలు ఐదు సంవత్సరాల వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించింది. ఇది చట్టబద్ధత అంశాన్ని మరుగుపర్చటమే. పైన పేర్కొన్న పంటలకు కేంద్రం మద్దతు ధరలను ప్రకటించినప్పుడు ప్రభుత్వరంగ సంస్థలు ఆ పంటను కొనుగోలు చేయాలి గదా!అలా ఎందుకు చేయలేదు. వాటిని ఇప్పటికే పండిస్తున్నారు గదా!దీన్ని గమనిస్తే మద్దతు ధరల పేరుతో రైతులను మభ్యపెట్టడమే గదా! ప్రభుత్వం కొంటామన్న పంటను కూడా కొంటుందన్న గ్యారంటీ ఏమిటీ? వీటిని తప్ప మిగతా పంటలను కొనుగోలు చేయమని చెప్పటమే గదా!ఏ పంట కూడా చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ ఎందుకు ఇవ్వటంలేదు. అందుకే ప్రభుత్వ ప్రతిపాదనను రైతు సంఘాలు వ్యతిరేకించాయి. వ్యవసాయ నిపుణుల పేరుతో కొందరు ప్రభుత్వ వైఖరిని సమర్థిస్తున్నారు. 1960 కాలంలో దేశం తీవ్ర ఆహారధాన్యాల కొరత ఎదుర్కొంటున్న సమయంలో ఉత్పత్తులను పెంచటానికి ఎంఎస్‌పీ ప్రకటించవలసి వచ్చిందని, ఇప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించి ఎగుమతి చేసే స్థాయికి దేశం చేరిందని, అందువల్ల కనీస మద్దతు ధరలు చట్ట బద్ధత చేయాల్సిన అవసరం లేదని, జాతీయ ఆహార భద్రతా చట్టం కింద సేకరించాల్సిన దానికన్నా ఎక్కువ సేకరణ జరుగుతున్నదని, దేశంలో ఆహారధాన్యాలకు నిల్వకు, అందుకు తగ్గ సౌకర్యాలు లేకపోవటం వలన పెద్ద మొత్తంలో ధాన్యం వృధాఅవుతున్నదని వారు మాట్లాడుతున్నారు. రైతుల నుంచి ధాన్యసేకరణ చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ రైతు వ్యతిరేక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. ధాన్య నిల్వకు కావాల్సిన ఏర్పాటు అనేది ప్రభుత్వ బాధ్యత. ఆ బాధ్యత నిర్వహణలో విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించకుండా రైతల నుంచి ధాన్య సేకరణను ఈ కుహనా మేధావులు వ్యతిరేకిస్తున్నారు. దేశంలో ఆకలి కేకలు వీరికి కనిపించటం లేదు. వినిపించడం లేదు. విదేశాల నుంచి ఆహార ధాన్యాల దిగుమతులు ఎందుకు జరుగుతున్నాయో చెప్పటానికి వీరినోరు మూగపోతున్నది. అసలు ప్రభుత్వమద్దతు ధరల నిర్ణయమే వంచన పూరితమైంది. సేద్యపు ఖర్చు అంటే, అందుకు బ్యాంకులు ఇచ్చే 25 వేలనే ప్రామాణికంగా తీసుకున్నది. ఈ ప్రామాణికం రైతులకు నష్టదాయకమైంది. సేద్యపు ఖర్చుల్లోకుటుంబ శ్రమ, భూమి అద్దె, అప్పులకు వడ్డీలు కలసి ఉంటాయి. కాని ప్రభుత్వం అలా సేద్యపు ఖర్చులను పరిగణనలోకి తీసుకోకుండా ప్రకటించే మద్దతు ధరలు రైతులను నష్టదాయకంగాను, బడా వ్యాపారులకు లాభసాటిగా మారింది. ఇలా ప్రకటించే ధరలకు కూడా చట్టబద్ధత లేకపోవడం వల్ల వ్యాపారులు పంటల ధరలను తమ ఇష్టానుసారంగా ప్రకటిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల మోసాన్ని గ్రహించిన రైతాంగం న్యాయమైన మద్దతు ధరలు ప్రకటించి వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరటం న్యాయమైనది. దీన్ని ప్రజలు గుర్తించి మద్దతు ఇవ్వాలి. మద్దతుధరలకుచట్టబ్ధత కల్పిస్తే తన ఇష్టులైన బడావ్యాపారుల లాభాలు తగ్గుతాయనిఅందుకు కేంద్ర ప్రభుత్వం నిరాకరిస్తున్నది. పంటకు చట్టబద్ధత కల్పిస్తే ఆహార ధాన్యాల ధరలు పెరిగి వినియోగదారులపై భారం పడుతుందని కుహనా మేధావులు చెబుతున్నారు. పంటకు న్యాయమైన ధరలు లభించక రైతులు నష్టపోతుంటే, వినియోగదారులు అధిక ధరలకు ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తున్నది. బడా వ్యాపారులు రైతులను, వినియోగదారులను దోచుకుంటున్నారు. రైతుల పంటకు చట్టబద్ధత కల్పిస్తే ధరలు పెరగవు, సేద్యానికి కావల్సిన వాటి ధరలు తగ్గిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గిమార్కెట్లో వినియోగదారులకు అవసరమైన ధరలకే ఆహార ధాన్యాలు లభిస్తాయి. బడా పారిశ్రామిక వేత్తలకు లక్షలు కోట్లు మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీలు పెంచితే ధరలు పెరగాల్సిన అవసరం ఉండదు. ఈ వాస్తవాన్ని కుహనా మేధావులు ఎందుకు గుర్తించరు. ప్రసుత్తం మద్దతు ధరలకు కూడా పది శాతం మంది రైతులు మాత్రమే పంటను అమ్ముకోగలుగుతున్నారని వ్యవసాయ ఉత్పత్తుల ధరల మాజీ ఛైర్మన్ అశోక్ గులాటీ ఇటీవల జర్నలిస్టు థావర్‌తో 'దివైర్ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. 23 పంటలకు చట్టపరంగా మద్దతు ధరలు అడుగుతున్నారని, అవి కేవలం వ్యవసాయ ఉత్పత్తిలో 22.8% మాత్రమేనని గులాటి పేర్కొన్నారు. 2022లో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లభించక వారికి 14లక్షల కోట్ల రూపాయల నష్టం వచ్చిందని ఒక రిపోర్టు చెబుతున్నది. పప్పుల ధాన్యాలు, నూనె గింజలు, మొక్కజొన్న, పత్తి పంటల వైపు ఎక్కువగా మళ్లమని కేంద్ర ప్రభుత్వం రైతులకు చెప్పటమంటే ఆహార ధాన్యాలను తమ దేశం నుంచి దిగుమతి చెసుకోమని అమెరికా చెప్పేదానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదించటమే. మొక్కజొన్న, నూనె గింజల, పత్తి వంటి పంట సాగుకి రైతులు ఎందుకు వెనకాడుతున్నారో మంత్రి పీయూష్ గోయల్ చెప్పాలని, పప్పులు నూనె గింజలు అమ్మటం వలన రైతులకు ఎక్కువ లాభంవస్తే వరి గోధుమలు రైతులు ఎందుకు పండిస్తారని కేంద్రమంత్రుల చర్చల్లో పాల్గొన్న భారతీయ కిసాన్ యూనియన్ ఎక్తాఅధ్యక్షుడు జగ్జిత్ సింగ్ దల్లె వాల్ మంత్రులను ప్రశ్నించాడు. గతంలో ఇచ్చిన మాటలను నిలబెట్టుకోని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ కోర్కెల సాధన కోసం తిరిగి ఉద్యమ బాట పట్టాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడింది. రైతుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ఉద్యమ అణచివేతకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటున్నది. పంజాబ్‌లోని రైతులు తమ ఢిల్లీ యాత్రను ప్రారంభించటంతో సరిహద్దుల్లో బలగాల మోహరింపుతో ఢిల్లీకి వెళ్లే రహదారులన్నీ వాహనాలతో నిండిపోయాయి. ఉద్యమాన్ని ముందుకుసాగనీయకుండా రోడ్లపై ముళ్ల కంచెలను, పెద్ద మేకులను నాటారు. రైతులు ముందుకు రాకుండా అడ్డు కోవటానికి హర్యానా పోలీసులు మూడుసార్లు టియర్ గ్యాస్ ప్రయోగించారు. పోలీసుల దాడిలో శుభకరణ్ సింగ్( 22సం) అనే రైతు యువకుడు మరణించాడు. పలువురు రైతుల వీపులు చిట్లి గాయాలతో ఎర్రబారాయి. మమ్మలను ఢిల్లీ వెళ్లనీయకపోతే రాజకీయ నాయకులను గ్రామాలకు రానీయమని రైతులు రైతుసంఘాల నాయకులు హెచ్చరికలు చేశారు. యువరైతు మరణం, పలువురు రైతుల గాయాలతో పరిస్థితి ఉధృతంగా మారటంతో మరోసారి చర్చలకు కేంద్ర ప్రభుత్వం రైతులను ఆహ్వానించింది. కేంద్రప్రభుత్వం చర్చలపేరుతో కాలయాపన చేస్తూ రైతుల ఉద్యమాన్ని పక్కదారి పట్టించాలనేప్రయత్నం చేస్తున్నది. ఇంతకు ముందు ఇలానే చేసింది.



MN 5 PG -GNT.qxd:MN 5 PG -GNT.qxd 01/01/01 9:23 AM Page 1



# జగన్ రద్దుచేసిన ముస్లిం సంక్షేమపథకాలను పునరుద్ధరిస్తాం :'ప్రత్తిపాటి'

చిలకలూరిపేట,మార్చి9,(ప్రభాతవార్త): తెలుగుదేశం ప్రభుత్వంలో గతంలో అమలుచేసిన ముస్లిం సంక్షేమ పథకాలన్నింటిని టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పునరుద్దరిస్తామని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ముస్లింల పవిత్ర రంజాన్‌మాసం ప్రారంభ సూచికగా చిలకలూరిపేటలో అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో రంజాన్ కానుకలను టిడిపి, జనసేన నాయకులతో కలసి ప్రత్తిపాటి అందచేశారు. పట్టణంలోని సుభాని నగర్‌కు చెందిన ఒంటరి మహిళలకు నిత్యావసర సరుకులనుశనివారం అందచేశారు. అసిస్ట్ సంస్థ ఆవరణలో అసిస్ట్, కెఎన్ఎ సంస్థల సంయుక్తంగా రూ2500 నుంచి రూ5వేల విలువైన సరుకులను ముస్లింఒంటరి మహిళలకు అందచేశారు. ఈ సందర్భంగా



ప్రత్తిపాటి మాట్లాడుతూ ఒంటరి మహిళలను గుర్తించి 14రకాల సరుకులను వారికి అందిస్తున్న అసిస్ట్, కెఎన్ఎ సంస్థలను ఆయన అభినందించారు. గత తెలుగు దేశ ప్రభుత్వం రంజాన్‌తోఫాను ముస్లింలకు అందచేసిందని, కానీ జగన్ ప్రభుత్వం అలాంటి మంచి కార్యక్రమాన్ని రద్దుచేయడం సిగ్గుచేటు అని ప్రత్తిపాటి అన్నారు. జగన్ అసమర్ధ నిర్ణయాల మూలంగా రాష్ట్రంలో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఫలితంగా పేదలు పండుగలు కూడా చేసుకోలేక పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాము పేదలకు చంద్రన్న రంజాన్‌తోఫా అందిస్తే, జగన్‌రెడ్డి నిత్యావసర సరుకుల ధరలు పెంచి కానుకగా ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. కుల, మత, ప్రాంతీయ విచక్షతకు తావులేకుండా అసిస్ట్ సంస్థ పేదలకు సాయం చేయడాన్ని ప్రత్తిపాటి అభినందించారు. ఈ రంజాన్ ముస్లిం సోదరులకు సుఖశాంతులు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసాన్ని ముస్లింలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వకర్త తోట రాజరమేష్, అసిస్ట్ డైరక్టర్ జాష్టి రంగారావు, అసోసియేట్ డైరక్టర్లు జాష్టి కృష్ణహరీష్, జాష్టి విష్ణుప్రియ, కెఎన్ఎ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమనీయం స్వామివారి కళ్యాణం..

పెదకాకాని,మార్చి9.(ప్రభాతవార్త: పెదకాకాని(శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్థానము నందు మహాశివరాత్రి రోజున భక్తులతో కిటకిటలాడినది,భక్తులు అమ్మవారిని శ్రీభ్రమరాంబదేవి అలంకారముతో దర్శించుకున్నారు.భక్తులు శివనామ స్వరంతో కాకాని శివాలయం మారుమోగినది.భక్తుల రద్దీనిదృష్టిలో



ఉంచి తెల్లవారుజామున 3.00గంటల నుంచి శ్రీస్వామివారి,అమ్మవారి దర్శనాన్ని ఏర్పాటు చేశారు.శివరాత్రిరోజు రాత్రి11.00లకు లింగోద్భవ కాలమున స్వామివారికి ఏకాధద్రవ్యములతో రుద్రాభిషేకము జరుగునని,12.00గటంలకు గజవాహనముపై ఎదుర్కోలోత్సవము,తెల్లవారుజామున గం.2.00లకు శ్రీగంగాభ్రమరాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామివారి కళ్యాణము అత్యంవైభోపేతముగా జరుగునని.ఆలయ పున:నిర్మాణ దాతలు కొల్లిపర వంశీకులు వారిచే అమ్మవారికి పట్టువస్త్రములు ముత్యాల తలంబ్రాలు సమర్పించబడునని ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత,పుల్లాభట్ల వెంకటేశ్వర్లు కళ్యాణవ్యాఖానము చేయుబడునని అలయుపకమీషనర్ దాసరశ్రీరామవరప్రసాదరావు, పాలకమండలిఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు.శివరాత్రిరోజున ఉదయంశ్రీమల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొన్నవారిలో స్థానికశాపనసభ్యులు కిలారివెంకటరోశయ్య దపతులు, మాజీశాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్,పెమ్మసాని చంద్రశేఖర్, మాజీ మేయర్ కన్ననాగరాజు, వైసిపిసమన్వయకర్త అంబటిమురళికృష్ణ, దేవదాయశాఖ ట్రిబ్యునల్ ఛైర్మన్ కె.వి.ఎల్.హరినాధ్, వివిధశాఖల ఉన్నతాధికారులను సాదరస్వాగతము పలికి,ప్రత్యేకపూజలు జరిపించి.అలయవేదపండితులచే వేదఅశ్వీరవచనము చేసి అలయ అధికారులు,పాలకమండలిఛైర్మన్ స్వామివారి శేషవస్త్రములతో సత్కరించి ప్రసాదము అందజేసినారు.భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగుచర్యలు తీసుకున్నారు.ఆలయ అధికారులు ప్రత్యేక శద్ధవహించి క్యూలైనులు తర్వగా నడిపి భక్తులకు స్వామివారి దర్శనము చేయించినారు.పెదకాకాని పోలీసుశాఖ అలయప్రాంగణములో ప్రత్యేకవిధులు నిర్వహించారు,వైద్యశాఖ ప్రత్యేకమెడికల్ క్యాంప్ అలయప్రాంగణములో ఏర్పాటు చేసినారు.భక్తులకు ఉచితప్రసాదము,దాతలసహకారముతో అన్నప్రసాద వితరణ చేసినారు. మహాశివరాత్రిరోజున దేవస్థానమునకు సుమారు 6లక్షలు అదాయము వచ్చినట్లు తెలిపారు.



# గుంటూరు వార్త



## క్రీస్తు మాటకు లోబడి జీవించడం ద్వారా మెండైన ఆశీర్వాదాలు

### --హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ రమేష్

### --నేటితో ముగియనున్న 47వ అంతర్జాతీయ గుడారాల పండుగలు

గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త : దేవుని మాటకు లోబడి ఏసుక్రీస్తు పై విశ్వాసంతో ముందుకు సాగిన వారికి దేవుడు మెండైన ఆశీరా ్వదంతో ఆశీర్వదించి అత్యున్నత నిత్య పరలోక రాజ్యానికి చేరుస్తాడని హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ రమేష్,బ్రదర్ అనిల్ తెలియజేశారు.బ్రదర్ ఏసన్న స్థాపించిన హోసన్నా మినిస్ట్రీస్ 47వ గుడారాల పండుగలు 3వ రోజు ఉదయకాలం ప్రత్యేక ప్రార్ధనతో ప్రారంభమయ్యాయి.కరుణా సాగర యేసయ్య అనే పాటను అందరూ కలసి ఆలాపించారు.ఉదయకాల వర్తమానికులుగా బ్రదర్ అనిల్ వాక్యోపదేశాన్ని అందిస్తూ దేవుడు తన మహిమ కార్యముల ద్వారా మానవుని ఊహకందని ఆలోచనలతో తృప్తిపరిచే దేవుడని సమస్యల్లో కష్టనష్టాల్లో బాధల్లో ఉన్న



వారికి దేవుడు మెరుగైన ఆశీర్వాదాలు అందిస్తూ సమృద్ధిని అనుగ్రహిస్తాడని తెలియజేశారు.హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ ఫ్రెడ్రిక్ పాల్ జన్మదినాన్ని పురస్కరించుకొని హోసన్న మినిస్ట్రీస్ పాస్టర్ల బృందం ప్రత్యేకంగా ప్రార్ధన నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పాస్టర్ ఫ్రెడ్రిక్‌పాల్ వాక్యాన్ని అందిస్తూ దేవునిపై విశ్వసించి నమ్మిక ఉంచడం ద్వారా దేవుడు మనపట్ల తన ప్రణాళికను నెరవేరే ్చందుకు సిద్దంగా ఉంటాడని,దేవుని చిత్తానికి లోబడి మాత్రమే మనం జీవించాలన్నారు.మూడవ రోజు సాయంత్రం ప్రత్యేక ప్రార్ధనలతో ప్రారంభమైన సభలో హోసన్నా మినిస్ట్రీస్ పాస్టర్ల బృందం ప్రత్యేక గీతాలను ఆలాపించారు.అనంతరం పాస్టర్ రమేష్ దైవ వర్తమానం అందిస్తూ దేవుడు ఏర్పరచుకున్న వారికి మెండైన ఆశీర్వాదంతో అనుగ్రహిస్తాడని దేవుని విధేయతకు లోబడి జీవించాలని దేవుడు ఏర్పాటు ప్రకారం ప్రతీది జరుగుతుందని పాస్టర్ రమేష్ వాక్యాన్ని అందించారు.దేవునిపై విశ్వాసం కలిగి జీవించడం ద్వారా ఊహకు అందని ఆశీర్వాదాలు అనుగ్రహిస్తాడని ముఖ్యంగా నిరీక్షణ కలిగిన వారిగా నీతి నిజాయతి నిష్కలంకమైన మనుస్సుతో మనసూ ్ఫర్తిగా ప్రతినిత్యం దేవుని ఆరాదిస్తూ ఆయనకు మొరపెట్టడం ద్వారా మన సమస్యల నుండి దేవుడు విడుదల దయ చేస్తాడని పాస్టర్ రమేష్ వాక్యాన్ని అందించారు.మూడవరోజు చివరి రాత్రి గూడారాల పండుగలకు లక్షలాది సంఖ్యలో భక్తులు విస్తారంగా పాల్గొని దేవుని ఆరాధన చేస్తూ దైవ ఆశీర్వాదాలు పొందారు.

## నాదలోలునికి వీణా నాదార్చన

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని ఓంకారక్షేత్రంలోని ఓంకారేశ్వరునికి



విశేషాభిషేకాలు ప్రత్యేకార్చనలు,జాగరణ హర,హర శంభోశంకర అంటూ భక్తుల ఓంకారనాదంతో ప్రాంగణం మారుమ్రోగింది .శుక్రవారం ఉదయం 4నుంచి శనివారం ఉదయం 4గంటల వరకు జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శ్రీభారతి సంగీత నిలయం వ్యవస్థాపకులు వీణా విశారద అంపెరాయిని భారతీదేవి వారి శిష్యబృందం కె.నాగలక్ష్మీ,సాయిలక్ష్మీ,అనేక కీర్తనలను వీణలపై వీనులవిందుగా పలికించి ఆహుతులను అలరించారు.ప్రత్యేకంగా శంభో మహాదేవ, శివ శంభో అంటూ అనేక కీర్తలను వీణలపై శ్రావ్యంగా పలికించారు.వీరికి మృదంగంపై జగన్మోహిన వాయిద్య సహకారాన్ని అందించారు.

# నరసరావుపేటలో తిరుగు ప్రభల సందడి

### - అలరించిన బొమ్మల స్టాల్స్...

నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో మహాశివరాత్రి తిరునాళ్ళ ముగిసిన రెండవ రోజు శనివారం తిరుగు ప్రభల సందడి అందరిని అలరించింది. శుక్రవారం కోటప్పకొండ వద్ద త్రికోటేశ్వరుని తిరునాళ్ళ ముగించుకొని ఉదయానికి పట్టణానికి పదుల సంఖ్యలో ప్రభలు చేరాయి. వివిధ గ్రామాలతో పాటు పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన సాధారణ ప్రభలు, ప్రధాన వీధుల్లో అందరిని అలరించాయి. డిజే మోతలు, కనకతప్పెట్లు, యువత కేరింతలతో ఆయా ప్రభల



నిర్వాహకులు ఘనంగా ప్రభలను తరలించారు. వినుకొండ రోడ్డు, కోటప్పకొండరోడ్డు, సత్తెనపల్లి రోడ్డు, గుంటూరు రోడ్డు, పల్నాడు రోడ్డుల మీదుగా ప్రభలు గమ్యస్థానాలకు చేరాయి. అదే విధంగా పట్టణంలో ఏర్పాటు చేసిన బొమ్మల స్టాల్స్, చెఱకుగడలు, హోటల్స్, టిఫెన్ సెంటర్లు భక్తులు,




ప్రయాణికులతో కిటకిటలాడాయి. అదే విధంగా రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలు తిరుగు ప్రయాణికులతో కిక్కిరిశాయి. పట్టణంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛంధ సేవా సంస్థలు ఉచితంగా తిరుగు ప్రయాణంలో ఉన్నవారికి అల్పాహారం, మంచినీటిని, ప్రసాదాలను అందజేశారు.

## మహిళ..సమాజానికి జీవనాడి

గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త : మహిళా సమాజానికి జీవనాడి అని అకాశంలో సగభాగంగా,శక్తికి విద్యకు చదువుకు అది నాయకులు అయిన వారు స్త్రీలేనని వెడ్స్ డైరెక్టర్ ఎం.స్వర్ణలతా దేవి అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంతోష్‌నగర్ కార్స్ ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో క్రైస్తవ మహిళా డిగ్రీ కళాశాల్లో ఏర్పాటుచేసిన సమావేశానికి స్వర్ణలతా



దేవి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈమె తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సమాజంలో మహిళలపైఅత్యాచారాలు ఎక్కువైయ్యాయని,ఆడపిల్లలను పని పిల్లలుగా మారుస్తున్నారని,ఈ విధానం అంతరించి పోవాలంటే ప్రతి మహిళా చదువుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.కళాశాలల కరస్పాండెంట్ ఎం.సత్యవాణి మాట్లాడుతూ ఆడపిల్ల పుడితే భారంగా భావిస్తున్నారనీ ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.ప్రిన్సిపాల్ దీనమ్మ మాట్లాడుతూ మహిళా అభివృద్ధికి గతంలో మహిళలు చేసిన పోరాటమే ఈనాటి మహిళా దినోత్సవం జరుపుకోవడానికి కార్డు సంస్థ కళాశాల్లో మహిళా విద్య అందించబడుతుందని విద్యార్థులు చదువుకునే జీవితంలో గొప్ప స్థానంలో నిలబడాలని కోరారు.మహిళ అంటే వినయము విధేయతతో పాటు శక్తి కలిగి ఉండాలని అన్ని రంగాల్లో రాణించాలని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ప్రశాంతి అన్నారు.కార్యక్రమంలో జ్యోతి, సరోజిని,మేరీ,ఝాన్సీ,కవిత,స్వాతి,తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే డిపోలో మహిళా దినోత్సవ వేడుక

గుంటూరు, మార్చి 9,ప్రభాతవార్త : స్థానిక బొంగరాలబీడులోని రైల్వే డిపోలో శనివారం ఉదయం 11గంటలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి




ముఖ్యఅతిధిగా సీనియర్ డిఎంఈ ఆర్.డి.హర ్ష,అలేఖ్యలు పాల్గొన్నారు.మహిళలను ఉద్దేశించి వక్తలు కొనియాడారు.మహిళలు దేనిలో తక్కువ కాదని అందరికీ సమాన హకు ్కలున్నాయని సమాజంలో మహిళలది ప్రాముఖ్యతగల పాత్ర అని అన్నారు.మహిళలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిపో ఇన్‌చార్జ్ పి.టి.నాయక్,కోచింగ్ ఇన్‌చార్జ్ బి.కె.కోటేశ్వరరావు, ఎస్ఎస్ ఈలు, జేఈలు, పర్మినెంట్ కార్మికులు,కాంట్రాక్ట కార్మికులు పాల్గొన్నారు.

# ఓటమి జీవిత పాఠాన్ని నేర్పుతుంది

### --సినీ నటి రాధిక శరత్‌కుమార్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 9,ప్రభాతవార్త : నేటి సమాజంలో గెలుపోటములు సహజమని ఓటమి చాలా మందికి జీవిత పాఠాన్ని నేర్పుతుందని ప్రముఖ సినీ నటి రాధిక శరత్‌కుమార్ అన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా మహిళా అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేడుకల్లో రాధిక శరతకుమార్ కు 2024విశిష్ట మహిళ ప్రతిభా పురస్కారాన్ని విసి ఆచార్య రాజశేఖర్ అందజేశారు.ముఖ్యఅతిధిగా పాల్గొన రాధిక మాట్లాడుతూ మహిళలు తమను తక్కువ అంచనా వేసుకోవద్దని తమపై నమ్మకం ఉంచుకోవాలన్నారు.జీవితంలో స్థిరపడాలనే భావన ఉన్నప్పుడు నిరంతరం శ్రమిస్తే విజయాలు సాధ్యమవుతాయని సూచించారు.తన జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నానని వాటిని తట్టుకొని నిలబడి నేను ఈ స్థితిలో నిలిచారని



వెల్లడించారు.నన్ను నేను నమ్ముకుంటూ నేను చేసే వృత్తిని నమ్ముకున్నానని ఆ వృత్తి నన్ను ఈ స్థాయికి తెచ్చిందని గుర్తుచేశారు.మహిళలు గోడవంటి వారని ఏదైనా సాధించే సత్తా వారిలో ఉంటుందన్నారు.అయితే అందరూచేసేపని చేయొద్దని పురుషుడు ఏదైతే సాధించలేడో అది మహిళలు సాధించి చూపించాలన్నారు.పనిని నమ్ముకున్న వాళ్ళు ఎప్పటికి నష్టపోరని సూచించారు.విజేతలు ఎంతమంది ఉన్నా వారు విజేతలుగా పరిగణించబడుతున్నారంటే వారు శ్రమించిన వారేనని,విజేతలు గురించి చెప్పుకోవడం కంటే నిరంతరం కష్టపడితే ఆ విజయాలు మిమ్ములను ఉన్నత శిఖరాలవైపు నడిపిస్తాయన్నారు.ముఖ్యంగా మహిళలు ఆత్మవిశ్వాసాన్ని ఎప్పటికీ కోలో ్పవద్దన్నారు.తెలుగు సినీ పరిశ్రమ తనను నటిగా నిలిపిందని తెలుగుతోపాటు, తమిళం,మళయాళం,హిందీ భాషల్లో ఎన్నో చి త్రాల్లో తాను నటించానని పేర్కొన్నారు.వాటితోపాటు టివి సీరియల్లోనూ నటించినట్లు పేర్కొన్నారు.తెలుగులో ఏఎన్నార్,శోభన్‌బాబు,చిరంజీవి అంటే తనకు అభిమానమని చిరంజీవిని ఫైటింగ్ ఫ్రెండ్‌గా భావిస్తానని పేర్కొన్నారు.ప్రస్తుతం ఉన్న తెలుగు హీరోల్లో జూనియర్ ఎన్టీఆర్‌ను అభిమానిస్తానని ఆయన చిత్రాలు ఎక్కువగా చూస్తానన్నారు.నటనలో ఈజ్ ఉన్న హీరోగా ఎన్టీఆర్ ఎదిగారన్నారు.చాలామంది సినీ ఇండస్ట్రీకి రావాలని కోరుకుంటారని ప్రభాస్‌గా,మహేష్‌లాగా నటించాలని ఇలా ఏన్నో కోరికలు ఉన్నా కూడా ఈ స్థాయికి వచ్చి నిలబడాలంటే నిరంతర శ్రమ అనేది తప్పకుండా ఉండాలన్నారు.తనను గుర్తించి నాపై అభిమానం చూబుతూ విశిష్ట మహిళా ప్రతిభా పురస్కారాన్ని అందించిన ఆచార్యన నాగార్జున విశ్వవిద్యాలయానికి సర్వదా రుణపడి ఉంటానని విసి ప్రొఫెసర్ రాజశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.విసి రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఏడాది సమాజంలో విశిష్ట మహిళలను గుర్తించి ఎఎన్‌యు సనా ్మనించడం ఆనవాయితీగా వస్తుందన్నారు.సొసైటీలో తమకుంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్న ఎంతోమందిని విశ్వవిద్యాలయం గుర్తించిందన్నారు. తెలుగు,తమిళ,హిందీ,మలయాళ భాషల్లో 300చిత్రాల్లో నటించిన రాధిక ఎలాంటి క్యారెక్టర్‌లోనైన ఒదిగిపోతుందన్నారు.తాను నటించిన స్వాతిముత్యం సినిమా ఆస్కార్ అవార్డుకు నామినేట్ అవ్వడం జరిగిందని గుర్తుచేశారు.రాధిక ను ఇండియన్ యాక్ట్రెస్‌గా గుర్తించి ఈ పురస్కారాన్ని అందించినట్లు పేర్కొన్నారు.విశ్వవిద్యాలయం మహిళలకు సముచిత స్థానం ఇస్తుందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని ఆయన మార్గదర్శకాలను అన్ని విశ్వవిద్యాయాలు పాటిస్తున్నాయన్నారు.అందులో భాగంగానే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి ఇప్పటివరకు దక్కని హోదాను మహిలకు కేటాయించామన్నారు.రిజిస్ట్రార్ పదవి,ఓఎస్డీ పదవి ప్రొఫెషనల్ కోర్సులకు ఆర్డినేటర్ పదవులను మహిళలకు కేటాయించి వారిలో పరిపాలన నైపుణ్యాలను వర్సిటీకి వినియోగించుకుంటున్నట్లు పేర్కొన్నారు.సమాజంలో ఆడ మగ అనే భేదం ఉన్న మనుషులమనే భావన గుర్తెరగాలన్నారు.మహిళలు కుల,మత,ప్రాంతం వంటి రంగాల్లో ఎదుర్కొంటున్న వివక్షతను రూపుమాపేలా నేటితరం విద్యార్థులు,పరిశోధకులు అధ్యాయనం చేయాలని సూచించారు.వేడుకల్లో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,ఓఎస్డీ ఆచార్య కె.సునీత,ప్రిన్సిపాల్స్ ఆచార్య సిహెచ్ స్వరూపారాణి ,ఏ.ప్రమీలరాణి, పి.సిద్దయ్య, ఈ.శ్రీనివాసరెడ్డి,కె.గంగాధర్‌రావు,పి.జాన్సన్,మహిళా ఆధ్యాయన కేంద్రం డైరెక్టర్ కె.వి.శాంతిశ్రీ,రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి,పాలకమండలి సభ్యులు,బాలికల వసతి గృహాల చీఫ్ వార్డన్ ఆచార్య వెంకటరత్నమ్మ,పిజి ప్రవేశాల సంచాలకులు డాక్టర్ జి.అనిత,యుజిసి కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణసత్య,తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల స్థితిగతులను తెలుపుతూ ఆలోచింపచేశాయి.

**పొలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి**

గుంటూరు జిల్లా తుళ్లూరుమండలం దొండపాడు గ్రామానికి చెందిన చనుమోలు సుబ్బారావు కుమారుడు చనుమోలు శ్రీనివాసరావుకు వడ్డమాను గ్రామ రెవెన్యూ పరిధిలో డినెం 268 , దస్తావేజు నంబరు 15/ 1995 నందు 0.97 సెంట్లు మరియు పిచ్చికలపాలెం సిఆర్‌డిఎ లేఅవుట్‌లో ఫ్లాట్‌నెం. 2-2981392-సి .16లో 930 గజాల నివాస స్థలానికి సంబంధించిన దస్తావేజు నెం.207/2019 బ్యాంకు పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై తుళ్లూరు వెళ్తుండగా, డిసెంబర్ 15-12-2023న పోయినవి.. కావున దొరికినవారు 944 14 11723 నంబరుకు తెలపగలరు

MN 6 PG -GNT.qxd:MN 6 PG -GNT.qxd 01/01/01 8:51 AM Page 1



## టిడిపి, జనసేన-భాజపా ఉమ్మడి బహిరంగ సభ ప్రాంగణం పరిశీలన

చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త: టిడిపి,జనసేన ఉమ్మడి మేనిఫెస్టో బహిరంగసభను ఈ నెల 17వతేదీన చిలకలూరిపేటలో నిర్వహించడానికి టిడిపి, జనసేన రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయి. ఈ బహిరంగసభలో దేశచరిత్ర ఆశ్చర్యపోయేవిధంగా, దేశం తలెత్తుకొని చూసేవిదంగా, చరిత్రలో రాసే విధంగా చిలకలూరిపేటలో ఉమ్మడి మేనిఫెస్టో భారీ బహిరంగసభ స్థల పరిశీలనకు టిడిపి సెంట్రల్ ఆఫీస్ నుంచి టిడిపి నాయకులు, జనసేన సెంట్రల్ ఆఫీస్ నుంచి జనసేన నాయకులతో కలసి ప్రత్తిపాటి, పర్చూరు నియోజకవర్గశాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, నరసరావుపేట



నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, స్థానిక టిడిపి, జనసేన పార్టీ నాయకులు కలసి పరిశీలించారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో తిరిగి ఎవరు ఎక్కడా ఏ ఇబ్బంది లేకుండా పార్కింగ్ స్థలం, సభ నిర్వహణకు కావలసిన స్థలాలను మూడింటిని పరిశీలించారు. ముఖ్యంగా బొప్పూడి గ్రామానికి వెళ్లే రోడ్డుకు ఇరుప్రక్కలా ఉన్న ప్రాంతాలను వారు పరిశీలించారు. ఈ స్థలాలకు సంబంధించి వీడియోలను తీయించారు. వీటిని టిడిపి అధ్యక్షులు చంద్రబాబు, జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఇరుపార్టీల ముఖ్యనాయకులు పరిశీలించిన అనంతరం వీటిలో ఒకదానికి ఎంపిక చేయడం జరుగుతుందని ప్రత్తిపాటి వివరించారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఆర్థికసాయం

చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త: పట్టణంలోని 18వ వార్డుకు చెందిన గంజినబోయిన కోటేశ్వరమ్మ మృతిచెందారు.విషయం తెలుసుకున్న మాజీమంత్రి,రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు కోటేశ్వరమ్మ కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. శనివారం ప్రత్తిపాటి ఆదేశాలమేరకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోటేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు 18వ వార్డు టిడిపి నాయకులు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని కోటేశ్వరమ్మ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు అధ్యక్షులు ఆరెకట్ల కోటేశ్వరరావు, సెక్రటరి మేకనబోయిన సాంబయ్య, యూనిట్ ఇన్‌చార్జి సయ్యద్ వహబ్, మార్టూరి శ్రీను, ముదిరాజ్ సంఘ సాధికరసమితి నాయకులు చింతకాయల కోటేశ్వరరావు, గంజినబోయిన బాబు, ఉయ్యూరి నరసింహరావు, మద్దిబోయిన శేఖర్, వంశీ, మంగు సాయి, పుట్టా వెంకటేష్, పాండురంగారావు, హరికృష్ణ దుర్గ, కరీం, తదితర నాయకులు పాల్గొని తమ సానుభూతిని తెలియచేశారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్‌కు విశేష స్పందన



చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్‌కు ప్రజలనుంచి విశేష స్పందన లభిస్తుంది. శనివారం కళ్యాణి సెంటర్‌లో నిర్వహించిన అన్నక్యాంటిన్ ద్వారా 648 మంది పేదలకు, కార్మికులకు మంచి రుచికరమైన భోజనాన్ని టిడిపి నాయకులు అందచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అమీర్, వసీం, షేక్ కరీమ్, తూబాడు సుభాని, టైలర్ ఖాజావలి, షేక్ అన్సర్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, తదితరులు తమ అమూల్యమైన సేవలు అందించారు.

## జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ ద్వారా పేదలకు భోజనం



చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త: పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన జగనన్న భోజన క్యాంటిన్ ద్వారా ప్రతిరోజు వందలాదిమంది పేదలకు భోజనం అందిస్తూ పట్టణ ప్రజల నుంచి ఆశీస్సులు అందుకుంటున్నారు. శనివారం జగనన్న క్యాంటిన్ ద్వారా పేదలకు, కార్మికులకు, యాచకులకు, రుచికరమైన భోజనాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో 28వ వార్డు యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభానిఖాన్, కరిముల్లా, షేక్ షకుర్,యస్ రాజశేఖర్ తదితర వైసిపి నాయకులు పాల్గొని తమ సేవలను అందించారు.

## భక్తులకు ఆల్పాహారం పంపిణీ

చిలకలూరిపేట,మార్చి9,ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యలో కోటప్పకొండ తిరునాళ్లలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఉన్న యాత్రికులకు ఉచితంగా పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. నరసరావుపేట సెంటర్‌లో సాదినేని చౌదరయ్య స్కూల్ వద్ద ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో భక్తులకు పులిహోర పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ పారంభించారు. పట్టణ అధ్యక్షుడు యం ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కోటప్పకొండ తిరుగు ప్రయాణం భక్తులకు పులిహోర పంపిణీ



చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో కోటప్పకొండ తిరునాళ్లనుంచి తిరుగుప్రయాణంలో ఉన్న భక్తులకు అల్పాహారాన్ని క్లబ్ సభ్యులు చేపట్టారు. శనివారం నరసరావుపేట రోడ్డులో ఉన్న చిలకలూరిపేట రోటరిక్లబ్ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కేంద్రంలో 700మది భక్తులకు పులిహోరను క్లబ్ నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు కాపు వెంకట్రావు, కార్యదర్శి ఆళ్ల వేమనరెడ్డి, క్లబ్ డైరక్టర్, విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వేంకటనారాయణ, టి వెంకటేశ్వర రావు తదితర క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై భాజపా ప్రచారం



చిలకలూరిపేట, మార్చి9, ప్రభాతవార్త: పట్టణంలో బిజెపి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల గురించి నాయకులు ప్రజలకు తెలియచేశారు. శనివారం పట్టణంలోని లబ్ధిదారులను బిజెపి నాయకులు కలిసి వారికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కోకన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, పట్టణ బిజెపి అధ్యక్షుడు పొత్తూరి బ్రహ్మానందం, స్టేట్ కౌన్సిల్ మెంబర్ అన్నపురెడ్డి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, ఉద్యమ కమిటి మెంబర్ దడబడ పుల్లయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు నాగరాజు, దండ వెంకట శ్రీనవాసకుమార్, ఆల శివకోటిరెడ్డి తదితర నాయకులు పాల్గొని ప్రజలకు పథకాల గురించి వివరించారు.

# పల్నాడు జిల్లా వార్త



## ఆడపిల్లల కోసం 'చంద్రన్న కానుక'

నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త : ఆడపిల్లల కోసమే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చంద్రన్న కానుకను ప్రకటించారని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం ఆయన తన పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కలలకు రెక్కలు అనే పథకాన్ని నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారంలోకి రాగానే ఈ పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. యువత ఉన్నత చదువులపై వెళ్ళాలనే కోరిక బలంగా ఉన్నా వారికి ఆర్థిక పరిస్థితులు కలిసిరావడం లేదన్నారు. అటువంటి యువత కోసం పై చదువులు చదివేందుకు ప్రభుత్వమే హామీ ఉండి బ్యాంక్‌ల నుండి రుణాలను ఇప్పించే కార్యక్రమం చేస్తుందన్నారు. కోర్సు కలానికి రుణంపై వడ్డీ సైతం ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రత్యేకమైన వెబ్‌సైట్ ద్వారా అర్హులైన విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని డాక్టర్ అరవింద్‌బాబు సూచించారు. మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు తెలుగుదేశం నిరంతరం పని చేస్తుందన్నారు. దీని కోసమే మహాశక్తి పథకాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా ఎంత మంది చదువుకుంటే అంత మందికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించడం జరుగుతుందని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.



## కోటప్పకొండ వద్ద గుప్తా సేవా కార్యక్రమాలు

నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త : మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తా ఆధ్వర్యంలో కోటప్పకొండ వద్ద పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్తాతో పాటు వారి కుటుంబసభ్యులు అన్నదానాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయగుప్తా మాట్లాడుతూ తమ కుటుంబ పెద్దలు ఎన్నో ఏళ్ళ నుండి ప్రతి శివరాత్రికి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పట్టాభిరామస్వామి దేవస్థానం, శారదాంబ జ్యూయలర్స్, ఎస్ఎస ఎన్ కళాశాల నిర్వహణలోనూ తమ పెద్దలు కొనసాగడం జరిగిందన్నారు. జిలేబి, పులిహోర ఉదయం నుండి అర్ధరాత్రి వరకు అందించామన్నారు. గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని తమ తల్లిదండ్రులైన నాగసరపు రామారావు - సుబ్బరత్నం జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా సుబ్బరాయగుప్తా తెలియజేశారు.



## పారా మెడికల్ ఔట్‌సోర్సింగ్ జిల్లా అధ్యక్షునిగా వెంకటరెడ్డి



నరసరావుపేట, మార్చి 9 ప్రభాతవార్త : పారా మెడికల్ ఔట్‌సోర్సింగ్ పల్నాడు జిల్లా అధ్యక్షునిగా కొణతం వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు వేమవరపు రమేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనతో పాటు జిల్లా సెక్రటరీగా వై.అశోక్, జాయింట్ సెక్రటరీగా జహారా, కోశాధికారిగా శిరీష నియమితులయ్యారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పని చేస్తామని ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటరెడ్డి తెలియజేశారు.

## అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జికిరియా

నకరికల్లు, మార్చి 9 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన షేక్.జికిరియా రాజుపాలెం మండలంలో పర్యటించారు. కొండమోడు పరిధిలోని వీరమ్మకాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహించిన అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమాన్ని వారు సందర్శించారు. చిన్నారుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని చిన్నారులకు, వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా చిన్నారులకు అవసరమైన యూనిఫాం, బియ్యం, అందజేస్తామన్నారు. అదే విధంగా చదువుకునే విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరుగుతుందని జికిరియా తెలియజేశారు.

## కార్పొరేట్ హాస్పటల్స్‌కు ధీటుగా సత్తెనపల్లి ఏరియా వైద్యశాల



**- గవర్నమెంట్ హాస్పటల్‌కు చేరుకున్న రూ.30 లక్షల విలువ చేసే ఆపరేషన్ థియేటర్ పరికరాలు**

సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి శనివారం ఎముకల ఆపరేషన్ జరగడానికి (సి-ఏఆర్ఎం) ఆపరేషన్ ఎక్విప్మెంట్ వచ్చింది. సుమారు రూ.30 లక్షల విలువ చేసే ఈ పరికరాన్ని ప్రభుత్వ సహకారంతో సత్తెనపల్లి ఏరియా హాస్పటల్‌కి వచ్చిందని ముఖ్యంగా హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఈ ఆపరేషన్ పరికరాల కోసం ఎంతో కృషి చేశారని హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు తెలియజేశారు. త్వరలోనే ఈ పరికరాలు బిగించి ఆపరేషన్లు జరిపిస్తామన్నారు. హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పటిదాకా ఎముకలు విరిగిన వారికి, చిన్నచిన్న ఆపరేషన్‌లు మాత్రమే ఇక్కడ జరిగేవని ఇక నుండి మేజర్ ఆపరేషన్లు సైతం చేయడానికి ఈ పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ పరికరాలు రావడానికి కారణమైన మంత్రి అంబటి రాంబాబుకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ సుజాత, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌బికి కన్నా నాగరాజు ఘననివాళి



సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : పట్టణంలోని 29వ వార్డు మాజీ కౌన్సిలర్ మహబూబ్ బి (బాబులమ్మ) కనుమూశారు. విషయం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ తనయుడు, గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు మహబూబ్ బి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మహబూబ్ బి మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నా నాగరాజు వెంట పలువురు టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు ఉన్నారు.

## ప్రత్తిపాటి శరత్‌కు మద్ధతుగా నిరసన

యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని జాలాది, లింగారావుపాలెం గ్రామాలలో శనివారం రాత్రి మాజీ మంత్రి ప్రత్తి_పాటి పుల్లారావు కుమారుడు ప్రత్తిపాటి శరత్ అరెస్టుకు నిరసనగా కొవ్వొత్తులు, ప్లకార్డుల నిరసన కార్యక్రమాన్ని తెలుగు దేశం పార్టీ నాయకులు నిర్వహించారు. జాలాది గ్రామంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, మాజీ ఎంపీపీ కందిమళ్ల రఘురామారావు అధ్వర్యంలో గ్రామంలో కొవ్వొత్తులు, ప్లకార్డులు చేతబూని గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇటువంటి చర్యలు మానుకోవాలని అక్రమ కేసులు పెట్టి శరత్‌ను అరెస్టు చేయటం ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. లింగారావుపాలెం గ్రామంలో గ్రామ పార్టీ నాయకుల అధ్వర్యంలో నిర్వహించారు.



## 'చంద్రబాబును గెలిపించుకుందాం'

మాచర్ల, మార్చి 9 ప్రభాతవార్తః రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును గెలిపిం చుకుందాం.. అభివృద్ధి సాధించుకుం దామని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు అన్నారు. పట్టణంలోని 10వ వార్డులో జరిగిన బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారంటీలో ఆయన పాల్గొని మాట్లాడారు.



చంద్రబాబును గెలిపించు కోవడం ద్వారానే రాష్ట్రంలోని సమస్య లన్నింటినీ పరిష్కరించుకోగలమన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రం 30 యేళ్లు వెనక్కు పోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో బ్రహ్మారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఇంటింటికి తిరిగి టీడీపీ మేనిఫేస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో జానీబాషా, భవాని శంకర్, వేముల మంగమ్మ, పత్తిపాటి నాగేంద్ర, అనురాధ, శాంతి తదితరులు పాల్గొన్నారు.

## 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం

కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని 279 బూత్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం శనివారం జరిగింది. తెలుగుదేశం, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, తెదేపా గెలిచిన తర్వాత అమలయ్యే పథకాల గురించి నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ, షేక్ మొద్దీన్‌సా, బొంకూరి పవన్, షేక్ జాని తదితరులు పాల్గొన్నారు.



## కేజీబీవీల్లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కారంపూడి, మార్చి 9 ప్రభాతవార్త: రాష్ట్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్ష పీడీ శ్రీనివాసరావు తెలిపారు. 2024-25 విద్యాసంవత్సరానికి 6, 11 తరగతుల్లో ప్రవేశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేస్తున్నటున్ల పేర్కొన్నారు. విద్యార్థినులు ఈ నెల 12 నుంచి ఏప్రిల్ 11వ తేదీ వరకు https://apkgbv.apcfss.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## శరవేగంగా 'కాశీనగర్ 1947' పోస్ట్‌ప్రొడక్షన్ పనులు

సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : శ్రీ గణేష్ దేవి మూవీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సత్తెనపల్లి పరిసర ప్రాంతాలలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా షూటింగ నిర్వహించిన కాశీనగర్ 1947 సినిమా పోస్ట్ ప్రొడక్షన్ హైదరాబాద్‌లోని డిజి క్వెస్ట్ స్టూడియోలో శరవేగంగా జరుగుతుందని చిత్ర దర్శకులు చిత్తజల్లు ప్రసాద్ తెలిపారు. పట్టణంలోని కార్తీకేయ రెసిడెన్సికి శనివారం చేరుకున్న దర్శకుడు మాట్లాడారు. చిత్ర నిర్మాత కదిరి రమాదేవిరెడ్డి ఖర్చుకు వెనకాడకుండా చిత్రాన్ని రూపొందిస్తున్నారన్నారు. ఈ చిత్రాన్ని మే 4వతేదీ కీర్తిశేషులు దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినం రోజున విడుదల చేసేందుకు ప్రయత్నిస్తున్నామని వారు వివరించారు. సినిమా చాలా బాగా వచ్చిందని, ఈ సినిమాలో నటించిన నటీనటులకు మంచి పేరు వస్తుందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి సత్తెనపల్లి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఉన్న చెన్నకేశవ మాస్టారు ప్రధాన విలన్ జగన్నాథ పట్నాయక్‌గా ఈ సినిమాలో కనిపించనున్నారని అన్నారు. అదే విధంగా ప్రముఖ న్యాయవాది ఎం.వి.సుబ్బారెడ్డి ఎస్పీగా, పల్నాడు జిల్లా ఆంధ్రప్రభ మేనేజర్ షేక్.సైదా సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కనిపిస్తారన్నారు. కొంత మంది సత్తెనపల్లిలోని కళాకారులకు ఈ సినిమాలో నటించే అవకాశం ఇచ్చి ప్రోత్సహించామని గుర్తు చేశారు.



## 'సిద్ధం' సభను విజయవంతం చేయాలి: మంత్రి 'అంబటి'

సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : బుల్లెట్ వాహనంపై రెండో రోజు కొనసాగిన పల్లెయాత్ర అద్భుతంగా సాగింది. శనివారం ముప్పాళ్ళ మండలంలోని గ్రామాలలో సాగిన ప్రచారంలో రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి అంబటి రాంబాబు ఆద్యంతరం రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ వాహనంపై ప్రయాణిస్తూ శ్రేణులను చైతన్యం చేశారు. మార్గమధ్యంలో ప్రజానీకాన్ని పలకరిస్తూ ఉత్సాహంగా ముందుకు సాగారు. అడుగడుగునా పల్లె జనం నీరాజనం పలుకుతూ సాదర స్వాగతాలతో ఎదురేగుతుండగా అందరిని సమన్వయం చేసుకుంటూ మహాసభకు జనసమీకరణ సభకు సన్నద్ధకై నాయకులను సమాయత్తం చేస్తూ ప్రచారం సాగింది.



**సిద్ధం సభకు సర్వ సన్నద్ధం ...**

ఈ నెల 10వతేదీ ఆదివారం మేదరమెట్ల వద్ద జరగనున్న సిద్ధం మహాసభకు నియోజకవర్గం నుండి విశేష సంఖ్యలో జనసమీకరణకు నాయకులను సమాయత్తానికై శ్రేణులను చైతన్యం చేసేందుకు అంబటి ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రం నుండి ఇరుకుపాలెం, మాదల, రుద్రరం, తొండపి, దమ్మాలపాడు, బొల్లవరం గ్రామాలలో పర్యటించారు. ఈ పర్యటనలో స్థానిక నేతలతో ఆయన భేటీ అయ్యారు. నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తరలిరావాలని సూచించారు. ప్రతి గ్రామం జనసమీకరణకు ఆయన ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నారు. సిద్ధం సభ విజయావస్యకతను నేతలకు వివరించారు.

## 'మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్' కార్యక్రమం

సత్తెనపల్లి, మార్చి 9 ప్రభాతవార్త : రాష్ట్రం తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ సూచన మేరకు సత్తెనపల్లిలోని కన్నా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమాన్ని ఉద్దేశించి



నాయకులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 35 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని, వారంతా రాష్ట్ర అభివృద్ధి కోసం మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అని అందరూ చంద్రబాబుకి ఓటు వేయాలన్నారు. కాలేజీలకు, గ్రామాలకు వెళ్ళే యువ ఓటర్లు చంద్రబాబును ముఖ్యమంత్రిగా గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి యువతను మోసం చేశారని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు కల్పించకుండా గంజాయి, మద్యానికి బానిసలుగా మార్చాడన్నారు. సమావేశంలో నాయకులు రాఘవ యాదవ్, మన్నవ శారదాదేవి, తోట అంబికా, గన్నమనేని శ్రీనివాసరావు, తోరటి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు

యడ్లపాడు, మార్చి 9, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై బొలోరో వాహనం డివైడర్‌ను ఢీకున్న సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం బొలోరో వాహనంలో అరుగురు ప్రయాణిస్తున్నారని, వీరు భద్రాచలం నుంచి కోటప్పకొండ తిరుణాలకు వచ్చి స్వామి వారిని దర్శించుకుని తిరిగి వెళుతుండగా ఈ ప్రమాదం నెలకొంది. వాహనంలోనే బుజ్జి, లక్ష్మీ, చిన్నమ్మాయి, తులసి లతోపాటు డ్రైవర్ క్లీనర్లకు గాయాలయ్యాయి. అయితే కారులో నుండి రహదారిపై పడి బలమైన గాయాలైన బుజ్జి అపస్మారకస్దితికి వెళ్లిందని స్దానికులు ద్వారా తెలుస్తుంది. వెంటనే 108వాహనంలో సిబ్బంది క్షతగాత్రులను చిలకలూరిపేట వైద్యశాలకు తరలించారు.



## ఎస్‌బిఐ ఎన్నికల బాండ్ల వివరాలు వెంటనే ప్రకటించాలి

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : రాబోయే ఎన్నికలకు ముందుగానే రాజకీయ పార్టీలకిచ్చిన ఎన్నికల బాండ్ల వివరాలు ప్రకటించాలని,ఎస్‌బిఐ మరో 116రోజులు గడువు అడగటం ప్రజాభిప్రాయాన్ని,సుప్రీం ఆదేశాలను బేఖాతర్ చేయడమేనని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న వక్తలు విమర్శించారు.సంస్థకార్యాలయంలో సుప్రీంని మోసగిస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అన్న అంశంపై పాల్గొన్నవారు ప్రసంగించారు. కార్యక్రమం లో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు గత 4ఏళ్ళలో అమ్మిన బాండ్లు వాటిని కొన్నవారి సమస్త సమాచారాన్ని ఎన్నికల సంఘానికి మార్చి 6లోగా బ్యాంకు అందించాలని,13వ తేది లోగా ఆయా వివరాలను ఎన్నికల కమీషన్ బహిర్గత పరచాలని సుప్రీంకోర్టు తీర్పులో ఆదేశించిందన్నారు.ఎస్‌బిఐ మూడువారాల గడువు ముగిసి వివరాలు ఇవ్వకపోగా మరో 16రోజులు గడువు కావాలంటుందని విమర్శించారు.ఏపి లీగల్ కన్వీనర్ అవధానుల హరి మాట్లాడుతూ ఎస్‌బిఐ అధికారులు కేంద్రం ఒత్తిడికి లోనై జూన్ 30 వరకు సమాచారం ఇవ్వడానికి సమయం అడిగారని ఎన్నికలు ముగిసే వరకు బాండ్ల వివరాలు వెల్లడించకుండా పన్నిన పన్నాగంలో భాగమే అన్నారు.సమావేశంలో ఇంజనీర్ ఎన్.సదాశివమ్,అధ్యాపకులు జయకుమార్,విద్యావేత్త ఆర్.వి .సింగరయ్య తదితరులు ప్రసంగించారు.




## టెన్త్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



గుంటూరు విద్య, మార్చి 9,ప్రభాతవార్త : స్థానిక ఏన్జీజీవో కాలనీలోని సుమేధ స్కూల్లో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం కోసం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు విచ్చేసి విద్యార్థులకు సూచనలు ఇచ్చారు.విద్యార్థి జీవితంలో 10వ తరగతి అత్యంత కీలకమని,ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి క్రికెటర్ తన చివరి ఓవర్ లో ఎలాగైతే తన శక్తి అంతా కూడగట్టుకొని ఎలా పోరాడుతాడో అలానే మీరు కూడా ఈ 9రోజుల్లో సంవత్సరం మొత్తం చదివినవి బాగా రాయాలని చెప్పారు అలాగే జీవితంలో 10వ తరగతి సర్టిఫికేట్ ఎంతో ముఖ్యమైందని దానిలో మార్కు లు జీవితాంతం గుర్తుండి పోతాయని తెలిపారు.కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి,హెచ్ఎం రాంబాబు లు పాల్గొని మంచి మార్కులు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు.

## అవగాహన...లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : మహిళలకు ఆశించిన రక్షణ,మద్దతు ఇంకా అందని ద్రాక్షగానే ఉందని,వారి త్యాగాలు కష్టాలకు తగిన గుర్తింపు రావటమే లేదని మహిళలకు కొత్తశకం



ప్రారంభించే దిశగా నిజమైన కసరత్తు జరగాల్సి ఉందని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మహిళా మేధావులు,సాహితీవేత్తలు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకలకు చైతన్య స్ఫూర్తి అధ్యక్షురాలు చందు హనుమాయమ్మ అధ్యక్షత వహించారు.ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సిహెచ్ సుశీలమ్మ,రచయిత్రి ఏవికె సుజాత లు మాట్లాడుతూ తమకు న్యాయంగా రావాల్సిన హక్కులు,అధికారాలను ఇప్పటికే సంపూర్ణంగా అందుకోలేక పోతున్నారన్నారు.తమ సమస్యలపై ప్రశ్నిస్తూ మార్చి 8 స్ఫూర్తితో పోరాడితేనే మహిళ జీవితాల్లో మార్పువస్తుందన్నారు.

--ఐదుగురు మహిళా ప్రముఖులకు సత్కారం : ప్రముఖగాయనీ మణులు హేమామాలిని,మునిపల్లె రమణి,రచయిత్రి గోటేటి లలితా శేఖర్,సంఘ సేవకురాలు వెంకాయమ్మ,వాణిజ్యవేత్త కె.పద్మావతిలను అవగాహన మహిళా సభ్యులు ఘనంగా సత్కరించారు.కవి కాళింటి,మిర్యాల్యారు డైరెక్టర్ విజయమాధవి,శేషుకుమార్ తదితరులు ప్రసంగించారు.

## ఆచార్య సాయిబాబా నిర్దోషిత్వం...ప్రజాస్వామ్య వాదులందరికి సంతోషం

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : కర్కశమైన ఉపా చట్టానికి బలైన ప్రొఫెసర్ జి.ఎన్.సాయిబాబా పదేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా జైలు నుండి విడుదల కావడం ప్రజాస్వామిక వాదులందరికీ సంతోషకరమైన వార్త అని అవగాహన సంస్థ హర్షం ప్రకటిస్తుంది.పాలకులు ఎంత నిర్దయగా వ్యవహరిస్తారో ఎంత నిరంకుశంగా ప్రవర్తిస్తారో చెప్పటానికి ప్రొఫెసర్ సాయిబాబా కేసే ఒక ఉదాహరణ అని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.అమలాపురానికి చెందిన సాయిబాబా ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉండగా మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో అరెస్టు చేసి విచారణ జరిపి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాడని దేశంపై యుద్ధం చేస్తున్నాడని కేసులు పెట్టి కోర్టు తొలగించిన ఉపా చట్టాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించి ఇప్పటివరకు జైల్లో ఉంచిందని అవగాహన సంస్థ ప్రకటిస్తుంది.90శాతం వైకల్యంతో పోలియో బాధితుడైన సాయిబాబా పదేళ్లపాటు జైల్లో నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు బెయిలు కోసం పెట్టుకున్న విజ్ఞప్తులన్నీ బుట్టదాఖలు అయ్యాయని తాను ప్రాణాలతో బయటకు వస్తానని అనుకోలేదని సాయిబాబా చేసిన వ్యాఖ్య ఈ దేశ న్యాయవ్యవస్థపై పౌరులకున్న అపనమ్మకానికి ప్రతీక అని ఇప్పటికైనా కేంద్రం కళ్ళు తెరవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## సావిత్రిభాయి పూలే 127వ వర్ధంతి సభ కరపత్రాల ఆవిష్కరణ

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : "ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా మహిళలపై జరుగుతున్న అణచివేత,దోపిడి,అత్యాచారాలకు వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నేడు 10న ఆదివారం ఉదయం 10గంటలకు స్థానిక బ్రాడీపేట సిపిఎం కార్యాలయం కొరటాల సత్యనారాయణ భవనంలో నిర్వహిస్తున్నట్లు కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ పేర్కొన్నారు.గురువారం స్థానిక బ్రాడీపేటలోని అంబేద్కర్ కూడలి వద్ద ఆహ్వాన కరపత్రికలను ప్రజాసంఘాల నాయకులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషాధిపత్య సమాజంలో మహిళలు అనేక రకాలుగా దోపిడీ,పీడనలకు బలవుతు న్నారన్నారు. మనుధర్మ శాస్త్రం చట్టబద్ధంగా అమలు చేసు మనువాద,బ్రాహ్మణీయ పితృ స్వామ్య బంధనాలలో ఖైదీలుగా జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.



150ఏళ్ళ క్రితమే సావిత్రిబాయి పూలే నిత్యం అన్యాయాలకు అవమానాలకు గురవుతున్న అందరిని మహిళలకు 'విద్య' అవసరం అని గుర్తించి మహిళల విద్య,అస్పృశ్యతల నివారణకోసం జీవితాంతం కృషిచేశారన్నారు.సదస్సులో ప్రజలు ప్రజాస్వామిక వాదులు మహిళలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కృష్ణ విజ్ఞప్తి చేశారు.కరపత్రాల ఆవిష్కరణలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కర్ర నాగేశ్వరరావు,నగర కార్యదర్శి ఎస్.పోతురాజు,సిహెచ్ రాజశేఖర్,భారత బచావో కోలా నవజ్యోతి,పిడిఎం జిల్లా కన్వీనర్ డి.సుధాకర్,భీమ్‌సేన్ సేవాదళ్ నల్లపు నీలాంబరం,సమ్మెల్ల కోటేశ్వరరావు,వేము సమత,యోహాన్,రామో హ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## 'జై భీమ్ రావ్ భారత్' పెదకూరపాడు అభ్యర్థిగా చిరంజీవి



పెదకూరపాడు, మార్చి 9 ప్రభాతవార్త : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్‌రావ్ భారత్‌పార్టీ (జేబీపీ) తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామానికి చెందిన సారికుక్క చిరంజీవి పేరును పార్టీ అధినేత, జడ శ్రావణ్‌కుమార్ ఖరారు చేసినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా శనివారం పెదకూరపాడులో పార్టీ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 61 అసెంబ్లీ, ఏడు లోక్‌సభ స్థానాల జాబితా విడుదల చేయగా అందులో పెదకూరపాడు అసెంబ్లీ స్థానానికి చిరంజీవి పేరును ఖరారు చేసినట్లుగా ఆయన చెప్పారు. బహుజనులకు రాజ్యాధికారం కావాలంటే అధికారంలో భాగస్వామ్యం కావాలని ఆ దిశగా పార్టీ అధినేత, వేము కృషి చేస్తున్నామని చెప్పారు. స్థానికుడు, యువకుడైన చిరంజీవి ని ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు. పార్టీ అధినేత, మా నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిత్యం ప్రజలతో ఉంటూ జై భీమ్ రావ్ భారత్ పార్టీ తరఫున గెలిచి అసెంబ్లీలో అడుగుపెట్టాలని ఆయన ఆకాంక్షించారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనను అభినందించారు. సమావేశంలో పార్టీ నాయకులు మహంకాళి వెంకట్రావు, సారికుక్క రత్నం, చిట్టెమ్మ, బందెల జగన్నాధం, మొండితోక యోహోషువా, అనమాల కోటేశ్వరమ్మ, ప్రశాంత్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 'యువత దేశాభివృద్ధికి కృషి చేయాలి'

పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: విద్యావంతులైన యువత దేశాభివృద్ధికి, రాష్ట్రాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. వైకాపా ట్రేడ్ యూనియన్ పట్టణాధ్యక్షుడు వట్టిప్రోలు రంగారావు తనయుడు వట్టిప్రోలు హేమంత్ బాబు డాక్టరేట్ పొందిన సందర్భంగా అంబటి మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. వట్టిప్రోలు కుటుంబ సభ్యులతో కేక్ కట్ చేసి ఆనందార్హాతిరేకాలు వ్యక్తం చేశారు. డాక్టర్‌గా హేమంత్‌బాబు రాణించి ప్రజలకు మంచి సేవలను అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను చదివించి ప్రయోజకులుగా చేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వడ్రాణం ప్రసాదరావు, బోయిన శివశంకరపద్మారావు, షేక్ నాజర్, అమిరినేని సాంబశివరావు, పల్లికల శ్యామ్ తదితరులున్నారు.



## వైకాపాకు ఓటు అడిగే అర్హత లేదు: నరేంద్ర

పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: ఎన్నికల ముందు ఎలాంటి పన్నులు వేయమని చెప్పిన జగన్మోహనరెడ్డి విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచి ప్రజలపై భారాన్ని మోపిన జగన్మోహనరెడ్డికి ఓటు అడిగే అర్హత లేదని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడార. 2014లో రాష్ట్రం



విడిపోయి లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ ఒక్కసారి కూడా తమ హయాంలో విద్యుత్ చార్జీలను పెంచలేదన్నారు. అదే జగన్మోహనరెడ్డి ఎన్నికల్లో ఛార్జీల బాదుడే బాదుడు అంటూ ప్రగల్భాలు పలికిన జగన్ ఏకంగా ఏడుసార్లు విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలను మోసం చేశారన్నారు.ప్రజలను మోసం చేసిన జగన్ పార్టీని ఇంటికి పంపాలన్నారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ప్రస్తుత సమన్వయకర్తలకు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను విమర్శించడం ఒక ఫ్యాషన్ అయిందన్నారు. ఐదేళ్ళలో ఏం చేశారో చెప్పడానికి వారి వద్ద సమాధానం లేక ధూళిపాళ్ళను విమర్శిస్తున్నారన్నారు సమయం వచ్చినప్పుడు ఏ విధంగా స్పందించాలో, ఎవరి గుట్టు రట్టు చేయాలో కూడా తనకు తెలుసన్నారు. పిపిఎలను రద్దు చేసి కోట్లు వసూలు చేసిన ఘనత వైకాపా నాయకులదేనన్నారు. టిడిపి హయాంలో మిగులు విద్యుత్ ఉంటే జగన్ ప్రభుత్వం వచ్చాక విటిపిఎస్‌ను మూతేసిందన్నారు. సంక్షేమం పేరుతో రూపాయి ఇచ్చి పది రూపాయాలు వసూలు చేస్తున్నారన్నారు. విద్యుత్ బిల్లులను సంక్షేమ పథకాలకు లింకు పెట్టిన ఘనత కూడా జగన్‌దేనన్నారు. టిడిపి హయాంలో ఎప్పుడూ పథకాలకు విద్యుత్ బిల్లులను లింకు పెట్టలేదన్నారు. ఒక్క పొన్నూరు నియోజకవర్గంలోనే వైకాపా అధికారంలోకి ఇచ్చాక విద్యుత్ పరంగా రూ.32.09కోట్లు అదనపు భారం మోపారన్నారు. ఇక ఆస్థిపన్నులు, నీటి పన్నులు వివిధ రకాల పన్నులతో లెక్కలేనన్ని కోట్లు అదనపు భారం పేద ప్రజలపై మోపారన్నారు. ఇలాంటి ప్రభుత్వం మళ్ళీ ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. సమావేశంలో షేక్ బాజిసాహెబ్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్‌నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ కత్తి పద్మారావును కలిసిన 'అంబటి'



పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: దళిత హక్కుల ఉద్యమనేత డాక్టర్ కత్తి పద్మారావును నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కత్తిపద్మారావు అంబటికి పుస్తకాన్ని బహూకరించారు. అంబటి బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను చూశానని కత్తి చెప్పారు. స్వచ్ఛందంగా ప్రజా సేవ చేస్తున్న అంబటిని అభినందించారు. సేవా భావం కలిగినవారు, మానవతావాదులు, సమాజంతో చైతన్యం తేవాలనుకొనే వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం శుభపరిణామన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాజకీయరంగంలో తాను నిస్వార్థంగా పని చేస్తానని, నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా ఉంటానని పద్మారావుకు వివరించారు.

## అందరికీ సమన్యాయం టిడిపితోనే: ధూళిపాళ్ళ

పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: అందరికీ సమన్యాయం టిడిపి-జనసేనతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో బాబు ఆరు గ్యారెంటీలను ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తప్పని సరిగా జనసేన-టిడిపి సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలంతా గతంలో చేసిన తప్పును చేయకుండా త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా జగన్మోనరెడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయబాబు, బొర్రు రామారావు ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిద్ధం సభ ఏర్పాట్లు పరిశీలన

పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: గుంటూరు రూరల్ మండలం, బుడంపాడు వద్ద సిద్ధం సభకు జరుగుతున్న ఏర్పాట్లను నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పరిశీలించారు. మేదరమెట్ల



వద్ద జరిగే సిద్ధం సభకు నియోజకవర్గం నుంచి సుమారు 300బస్సుల్లో నాయకులు, కార్యకర్తలు తరలి వెళుతున్నట్లు చెప్పారు. సుమారు 15వేల మంది వెళ్ళేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సభకు వెళ్ళే వారికి అవసరమైన భోజనం, వాటర్, ఇతర ఏర్పాట్లను బుడంపాడు వద్ద జరుగుతుంది. అక్కడే భోజనాన్ని తయారు చేసి ప్రత్యేంగా ప్యాకింగ్ చేయించి ఆయా బస్సులకు సరఫరా చేస్తారు. ఆ ఏర్పాట్లు ఏ విధంగా ఉన్నాయన్న విషయాలను అంబటి స్వయంగా పరిశీలించారు. కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.

## తప్పిపోయిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



పొన్నూరు, మార్చి 9,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి క్వారీ తిరునాళ్ళకు వచ్చిన పలువురు భక్తులకు సంబంధించిన ఇరువురు చిన్నారులు తప్పిపోయారు. ఈ విషయాన్ని సంబంధిత కుటుంబాల వారు క్వారీ తిరునాళ్ళ ఓవరాల్ ఇంచార్జి, తెనాలి డిఎస్పీ ఎం.రమేష్ దృష్టికి తెచ్చారు. స్పందించిన రమేష్ తమ సిబ్బందితో ఇరువురు చిన్నారులకు వెతికించి వారి తల్లిదండ్రులకు అప్పగించారు. కోపల్లె గ్రామానికి చెందిన బాపనయ్య కుమారుడు వయస్సు మూడు సంవత్సరాలు, మరొక కుటుంబానికి చెందిన సుమారు నాలుగు సంవత్సరాల పాపను వెతికి తల్లిదండ్రులకు అప్పగించారు.ఈ సందర్భంగా భక్తులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు అర్బన్ సిఐ పొన్నూరు భాస్కర్, తదితరులున్నారు.

## అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన జికిరియా

నకరికల్లు, మార్చి 9 ప్రభాతవార్త : సత్తెనపల్లి నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నిలిచిన షేక్.జికిరియా రాజుపాలెం మండలంలో పర్యటించారు. కొండమోడు పరిధిలోని వీరమ్మకాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహించిన అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమాన్ని వారు సందర్శించారు. చిన్నారుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని చిన్నారులకు, వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా చిన్నారులకు అవసరమైన యూనిఫాం, బియ్యం, అందజేస్తామన్నారు. అదే విధంగా చదువుకునే విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేయడం జరుగుతుందని జికిరియా తెలియజేశారు.

## గౌడ సంఘ బలోపేతానికి క్రియాశీలకంగా పని చేస్తా: చిట్టిబొమ్మ కిషోర్‌గౌడ్

తెనాలి, మార్చి 9, ప్రభాత వార్త : రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి గౌడ సంఘీయుల అభ్యున్నతి కోసం క్రియాశీలకంగా పని చేస్తానని రెండవ సారి గౌడ ఉద్యమం రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన చిట్టిబొమ్మ కిషోర్ గౌడ్ అన్నారు. మండలంలోని జగ్గడిగుంటపాలెం గౌడ్ కాలనీలో శనివారం జైగౌడ సంఘం రాష్ట్ర నాయకులు కాటం రవికుమార్, జిల్లా అధ్యక్షులు వాకా అర్జునగౌడ్, యాసరపు లక్ష్మీనారాయణ గౌడ్‌ల ఆధ్వర్యంలో కిషోర్ గౌడ్‌ను రెండవ సారిగా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో కిషోర్ గౌడ్ మాట్లాడుతూ తన పట్ల నమ్మకం ఉంచి గౌడ సంఘీయులు చూపుతున్న అభిమానాన్ని నిలబెట్టుకుంటానని గౌడ సంఘీయుల అభ్యున్నతి కోసం గ్రామ స్థాయి నుండి విభిన్న రీతిలో సమస్యల సాధనకై ఉద్యమ కార్యచరణ చేపడతామన్నారు. ప్రధానంగా గీత కార్మికుల సమస్యలపైన తగు కార్యచరణతో కార్యక్రమాలు చేపడతామన్నారు. గౌడ సంఘీయుల ఆధార్యదైవమైన పాపన్న మహారాజ్ చరిత్రను అన్ని జిల్లాల్లో గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల్లోకి తీసుకువెళతామన్నారు. తనకు మరలా అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షులు రామారావు గౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యేమినేని కోటేశ్వరరావు, సురేంద్ర, వాకా ఏసుబాబు, వాకా కోటి, అనీల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు ప్రయోజనాల కోసమే ఆర్‌బికే కేంద్రాల ఏర్పాటు: ఎమ్మెల్యే శివ

తెనాలి, మార్చి 9, ప్రభాత వార్త : క్షేత్రస్థాయిలో రైతు అవసరాలను గుర్తించి సకాలంలో పంటలు వేసుకునేందుకు వీలుగా వారికి మౌళిక వసతులు కల్పించే విషయంలో మెరుగైన సేవలు అందించేందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా వినూత్న కార్యచరణకు సీకారం చుట్టి రైతుల ప్రయోజనాలు కాపాడుతున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండలంలోని కొలకలూరు 3 రైతు భరోసా కేంద్రాన్ని శనివారం హాఫ్ పేట గ్రామంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా రైతు భరోసా కేంద్రాలను ప్రయోజనకరంగా రూపొందిస్తుందన్నారు. ఎంపిపి ధర్మరాజుల చెన్నకేశవులు మాట్లాడుతూ ఆర్‌బికే ద్వారా రైతులకు సంక్షేమ పథకాలు కల్పించడంలో ప్రభుత్వం ఎంతో చొరవ చూపెడుతుందని నాలుగు కోట్ల తొంబది తొమ్మిది లక్షల నలుబది వేల నూట యాబదినాలుగు రూపాయల మేరకు రైతులకు లబ్ధి చేకూరిందన్నారు. తెనాలి మండలంలో రైతు సంక్షేమ పథకాల ద్వారా రూ.28కోట్ల23లక్షల57వేల542లు మేరా లబ్ధి చేకూరిందన్నారు. రైతులందరూ రైతు భరోసా కేంద్రాల సేవలను వారి అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎంపిటిసి చెన్నబోయిన శ్రీనివాస్, హాఫ్ పేట సర్పంచ్ యర్రయ్య, ఎంఈవో జి.ప్రేమ్‌సాగర్, వెంకటేశ్వర్, ఎంపిటిసి సుందరరావు, తదితర రైతులు పాల్గొన్నారు.



## ఆరోగ్యశ్రీ కార్డుల పరిశీలన

తెనాలి, మార్చి 9, ప్రభాత వార్త : పట్టణంలోని మారీసుపేటలో గల పట్టణ ఆరోగ్య కేంద్రానికి మంజూరైన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ అనంతరం మిగిలిన కార్డుల పరిశీలన కార్యక్రమాన్ని శనివారం వైద్యాధికారి డాక్టర్ వాకాడ దేవికావాణి ఆధ్వర్యంలో పరిశీలించారు. వార్డుల వారీగా ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ ప్రక్రియ పూర్తయిందని, మిగిలిన కార్డుల్లోని వ్యక్తులు లేకపోవడంతో వారిని చనిపోయిన వారిగా గుర్తించి సంబంధిత కార్డులను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి పంపించనున్నట్లు దేవికారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి అందెబాల చంద్రమౌళి, డిఇఓ దాసరి సత్యనారాయణ తదితరులున్నారు.



## కొల్లిపర మండలంలో ఘనంగా మహాశివరాత్రి పూజలు

కొల్లిపర,మార్చి 9 ప్రభాతవార్త: మహాశివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని చక్రాయపాలెం శ్రీగంగా పార్వతీ సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శనివారం కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.వివిధ అభిషేకాలు నిర్వహించి భక్తుల చేత అర్చకులు పూజలు జరిపించారు.ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్,మాజీ సర్పంచ్ రెడ్రౌతు వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ సభ్యుడు అడపాల నాగేశ్వరరావు,ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ చందు రామారావు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.కార్యక్రమంలో రెడ్రౌతు బాలరాజు,చందు శంకరరావు,రెడ్రౌతు జగన్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్వేశ్వరస్వామి తిరుణాళ్ళ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయం ప్రాంగణంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి అర్చకులు ప్రత్యేక పూజలు చేసారు.తొలుత శివలింగానికి అర్చకులు ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు.భక్తుల చేత పూజలు చేయించారు.అనంతరం పార్వతీపరమేశ్వరీ ఉత్సవ విగ్రహాలను ట్రాక్టర్‌పై ఉంచి గ్రామ పురవీధుల్లో నిర్వహించారు.మహిళలు హారతులు ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు.అదేవిధంగా మండల పరిధిలోని చివలూరు,తూములూరు, అత్తోట, హనుమాన్‌పాలెం,అన్నవరం,మున్నంగి,వల్లభాపురం శివాలయాల్లో అర్చకులు వివిధ అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



## గోవాడ ఆలయానికి పోటెత్తిన భక్తులు

అమృతలూరు, మార్చి 9, ప్రభాత వార్త: మహాశివరాత్రి మరుసటి రోజు గోవాడ శ్రీ బాలకోటేశ్వర స్వామిని దర్శించుకొనేందుకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. శనివారం రాత్రికి సుమారు 2లక్షల మంది భక్తులు శ్రీ బాలకోటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చి ఉంటారని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలపాటి రమాదేవి, ఉత్సవ ప్రత్యేకాధికారి అమర్నాధ్, ఇఓ ఈమని అశోక్‌రెడ్డి తెలిపారు. శివరాత్రి రోజు రాత్రి పరిసర ప్రాంతాలను నుండి ట్రాక్టర్‌ల మీద పెద్దపెద్ద విద్యుత్ ప్రభలు గోవాడ వచ్చాయి. ప్రభలను ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించి యువత, భక్తులు స్వామి దర్శనం చేసుకున్నారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతమంతా శివకీర్తనలు, డిజె సౌండ్‌లతో మారుమ్రోగింది. ఆది, సోమవారాలు కూడా భక్తులు శ్రీ బాలకోటేశ్వరుని దర్శనార్థం వస్తారని ఇఓ అశోక్‌రెడ్డి తెలిపారు.



## లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ

అమృతలూరు, మార్చి 9, ప్రభాత వార్త: గతంలో ఏ ప్రభుత్వమూ పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయలేదని, వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం, వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని సర్పంచ్ దేవరకొండ రాము తెలిపారు. అమృతలూరు గ్రామంలో 5జగనన్న కాలనీల్లో వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం 245మంది పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేయించి ఆ పట్టాలను సర్పంచ్ రాము చేతుల మీదుగా శనివారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాము మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలు పొందిన లబ్ధిదారులందరూ ఇళ్లు నిర్మించుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.కుమార్, విఆర్ఓ నవీన్‌కుమార్, జెఎ తిరుమలరావు, వాలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఏపి సిఎల్‌సి జిల్లా అధ్యక్షునిగా ఎన్.వి.నరసింహారావు

గుంటూరు కల్చరల్, మార్చి 9,ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం 2024-26 సంవత్సరాలకు జిల్లా అధ్యక్షునిగా 85సంవత్సరాల ప్రముఖ విద్యావేత్త,న్యాయవాది,ప్రజా పోరాటాల గొంతుకై ఎన్.వి.నరసింహారావు ఎంపికయ్యారు.ఇటీవల జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి చిలుక చంద్రశేఖర్, కోశాధికారి డాక్టర్ టి.రాజారావు,రాష్ట్ర నాయకులు పి.రాజారావుల పర్యవేక్షణలో నరసింహారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు నరసింహారావు మాట్లాడుతూ 5దశాబ్దాల పౌరహక్కుల సంఘం స్వర్ణోత్సవాలు హైదరాబాదులో ఈనెల 9,10,తేదీల్లో సుందరయ్య విజ్ఞాన భవనంలో జరుగుతున్నట్లు చెప్పారు.రాజ్యాంగబద్ధంగా ప్రజలకు దక్కిన పౌరహక్కులు అందించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్న ప్రతిసారి పౌరహక్కుల సంఘం ప్రజల తరుపున పోరాడుతుందని చెప్పారు.ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు అగ్రరాజ్యాలు,వరల్డ్ బ్యాంక్,విదేశీ,స్వదేశీ కార్పొరేట్ దోపిడి సంస్థలకు తొత్తుగా మారి ప్రజలను అణచి వేస్తున్న ప్రతిసారి ప్రజలకు ఇచ్చిన వాక్‌స్వాతంత్ర్యం,ప్రశ్నించి,ఉద్యమించే అధికారంపై పాలకుల దమనకాండలపై పౌరహక్కుల సంఘాలు నిరంతరం పోరాడుతూను ఉంటాయని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ వీరేశలింగం ,వి.ప్రభాకర్,కార్యదర్శి సిహెచ్ కోటేశ్వరరావు,సహాయ కార్యదర్శి జి.గోపినాధ పాల్గొన్నారు.

# 'భీమా'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు : గోపీచంద్

మాచో హీరో గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా. ఎ.హర్ష దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్నిశ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్‌నిర్మించారు. ప్రియాభవానీ



శంకర్,మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు.. ఈనేపథ్యంలో యూనిట్‌మీడియాతో మాట్లాడింది..ఇంత మంచి చిత్రాన్ని ఆదురిస్తున్నప్రేక్షకులకు ధన్యవాదాలు అన్నారు. కార్య క్రమంలో నిర్మాత కెకె రాధామోహన్, డాక్టర్ నరేష్ వీకే తదితరులు మాట్లాడారు.

## 'వెయ్ దరువెయ్..' రిలీజ్ డేట్

సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బాపటేల్ జోడీగా నటించిన చిత్రం వెయ్ దరు వెయ్...లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్‌రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం వెయ్ దరువెయ్.. మార్చి 15న విడుదల కానుంది. ఈసందర్భంగా నిర్మాత దేవరాజ్ పోతూరు మీడియాతో మాట్లాడారు.. ఆయన మాటల్లోనే.. మా సాయితేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో మేం చేసిన రెండో సినిమా అని అన్నారు. నవీన్‌రెడ్డిగారు చెప్పి కథ వినగానే చాలా నచ్చిందనాననరు. ఈ సయంలో రెండు విషయాలపై క్లారిటీగా ఉండాల నుకుంటున్నట్టు తెలిపారు.. 36రోజుల్ల సినిమాను పూరినతచేయాలనేది రెండో విషయం అని అన్నారు.. అందరై సెట్స్‌లో ఉండేలా ముందుగా మాట్లాడుకున్నామనితెలిపారు. సాయిరామ్ శంకర్‌తో నాకు మంచి రిలేషన్ ఉందని, ఫిట్నెస్‌ను ఇప్పటికీ అలాగే మెయిన్‌టైన్ చేస్తున్నారని తెలిపారు.. ఈ సినిమాతో ఆయన కమ్ బ్యాక్ అవుతారనే నమ్మకం ఉందన్నారు.



## ప్రిన్స్, నరేష్ అగస్త్య హీరోలుగా 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న తాజా చిత్రం కలి.. ఈచిత్రాన్ని కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ నిర్మిస్తోంది.. శివ శేషు దర్శకత్వం వహిస్తునానరు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్నఈసినిమా షూటింగ్ పూర్తిచేసుకుంది.. మహాశివరాత్రి సందర్భంగా స్పెషల్ పోస్టర్‌ను విడుదలచేశారు.. ఈ



పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. పోస్ట్‌ప్రొడక్షన్‌కార్యక్రమాలు జరుపుకుంటోంది... ఈసినిమాను ఏప్రిల్ ద్వితీయార్ధంలో విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. కల్కి పాత్రచుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి అందిస్తుందని టీం పేర్కొంది...

## 'కన్యాకుమారి' నుంచి సాంగ్ రిలీజ్

గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా కన్యాకుమారి.. ఈచిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై దర్శక, నిర్మాతగా దామోదర రూపొందిస్తున్నారు.. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతోంది. ఈసినిమా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది. మహా



శివరాత్రి సందర్భంగా కన్యాకుమారి సినిమా నుంచి కత్తిలాంటి పిల్లవే.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదలచేశారు.. దామోదర సృజన్ లిరిక్స్ అందించారు.. ధనుంజయ్ ఆలపించారు.. రవి నిడమర్తి బ్యూటిఫుల్‌గా ట్యూన్ చేశారు.. ఈచిత్రం నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్‌కు మంచి స్పందన వచ్చిదఇ.. ఈ సాంగ్ కూడా ఇన్‌స్టెంట్ హిట్ అయ్యేలా క్యాచీగా ఉంది.. త్వరలోనే ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించనున్నారు.



న్యూ ఫోటో లుక్: ఆదితి అగర్వాల్

## తెలంగాణ మంత్రి సీతక్కచే 'షరతులు వర్తిస్తాయి' సాంగ్ రిలీజ్

చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం షరతులు వర్తిస్తాయి... కుమారస్వామి దర్శకత్వం వహించారు.. ఈచిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 15న విడుదల కానుంది.. ఈసినిమా నుంచి 'ఆకాశం అందనీ.. ' అనే లిరికల్ సాంగ్‌ను తెలంగాణ మంత్రి సీతక్క విడుదలచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, తరతరాలుగా మహిళ అణచివేతకు గురవుతోందని



తెలిపారు. వారికంటూ ఉన్నప్రత్యేమైన రోజు మహిళా దినోత్సవం అన్నారు. ఈ తరుణంలో ఈచిత్రంలోని పాటను విడుదల చేయటం ఆనందంగా ఉందన్నారు.. మనుషుల జీవితాలన్లని కథలు, వెతలు, భావోద్వేగాలన్నీ ఈసినిమాలోఉంటాయన్నారు. హీరో చైతన్య,ఇతర నటీనటులకు, దర్శకుడు కుమారస్వామి,మామిడి హరికృష్ణ లిరిసిస్ట్ చైతన్య పింగలి, అందికి శుభాకాంక్షలు అని అన్నారు. కార్యక్రమంలో మామిడి హరికృష్ణ, దర్శకుడు కుమారస్వామి, హీరో చైతన్యరావు తదితరులు మాట్లాడారు.

## చేతన్ కృష్ణ, హెబ్బాపటేల్ జంటగా 'ధూం..ధాం'

చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్నచిత్రం ధూం ,...ధాం... సాయికుమార్ , వెన్నెల కిశోర్, పృధ్వీరాజ్, గోపరాజు రమణ తదితరుల నటిస్తున్నారు. ఈచిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్స్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్‌కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడుసాయి కిశోర్ మచ్చ రూపొందిస్తున్నారు.. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు..



ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉంది.. ఈసినిమా ఈ సమ్మర్‌కు విడుదలకు రెడీ అవుతోంది. తాజాగా ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు.. పెళ్లి బారాత్‌లో హీరో, హీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్‌చేస్తున్న స్టిల్‌ను విడుదల చేశారు.. కలర్‌ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్‌లుక్ ప్టోర్ ఆకట్టుకుంటోంది. ఓమంచి లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా

## 'ప్రేమలు'కు తెలుగులోనూ మంచి స్పందన రానుంది: దిల్ రాజు

ఈ ఏడాది ఫిబ్రవరి 9న విడుదలైన మలయాళ చిత్రం ప్రేమలు.. బ్లాక్‌బస్టర్ అందుకుంది.. మంచి కామెడీ, లవ్ అనే అంశాలతో చిత్రం స్టోరీ లైన్, దాన్ని తెరకెక్కించిన విధానాన్ని ప్రేక్షకులు అద్భుతమని మెచ్చుకున్నారు.. ఈచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు పాన్‌ఇండియా డైరెక్టర్ రాజమౌళి



తనయుడు కార్తికేయ అందించారు. తాజాగా ఈమూవీ తెలుగు వెర్షన్‌కు మంచి స్పందన వస్తోంది. ఈనేపథ్యంలో దిల్‌రాజు మాట్లాడారు.. ఫిబ్రవరి 9న ప్రేమలు విడుదలైన హిట్ అయ్యిందన్నారు. మాలయాళ సినిమా అయినప్పటికీ హైదరాబాద్‌లోనేసినిమా షూటింగ్‌చేశారని తెలిపారు.. మన లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిగిందన్నారు. 90శాతం కథ హైదరాబాద్‌లోనే పూర్తయిందని తెలిపారు.. కార్యక్రమంలో ఎస్‌ఎస్ కార్తికేయ, ఆదిత్య తదితరులు మాట్లాడారు.

## 'గామా' అవార్డుల్లో 'బేబి'కి బెస్ట్ యాక్టర్ అవార్డు అందుకున్న ఆనంద్ దేవరకొండ

దుబాయ్‌లో ఘనంగా జరిగిన గామా అవార్డుల వేడుకలో బెస్ట్ యాక్టర్‌గా ఆనంద్ దేవరకొండ అవార్డును దక్కించుకున్నారు.. బేబి సినిమాలో ఆయన హార్ట్‌టచింగ్ పెర్ఫామెన్స్‌కు ఈ అవార్డు సొంతమైంది.. ఆనంద్‌కు ఇదే తొలి బిగ్ అవార్డు. నటుడిగా ఆనంద్ ప్రతిభకు దక్కబోయే అవార్డుకు ఇదే తొలిమెట్టుగా భావిస్తున్నారు. . దొరసాని సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి ఆనంద్ దేవరకొండ తొలి సినిమాతోనే మంచి ప్రయతననం చేశారని మంచి పేరు తెచ్చుకున్నారు. మిడిల్ క్లాస్ మెలొడీస్ పుష్పక విమానం వంటి సినిమాతో కంటెంట్ ఓరియెంటెడ్ మూవీస్‌చేస్తూ తన



కంటూ గుర్తింపు పొందారు.. సినిమా రిజల్ట్‌తో పనిలేకుండా రొటీన్, రెగ్యులర్ ఫార్మాట్ కమర్షియల్ సినిమాలకు భిన్నంగా మూవీస్ చేస్తూ నటుడిగా పేరుసంపాదించుకున్నారు. గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన బేబిమూవీ ఆనంద్ దేవరకొండకు బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చింది.. ఈసినిమాలో ఆయన భగ్న ప్రేమికుడిగా ఆనంద్ నటన ప్రేక్షకుల మనసులను తాకింది.. గామా అవార్డుల్లో బేబి సినిమాకు బెస్ట్ యాక్టర్ అవార్డు దక్కటం ఆనంద్ పడిన కష్టానికి ఆయన నటన ప్రతిభకు దక్కిన బహుమతిగాపేర్కొంటున్నారు. ఈఅవార్డు ఇచ్చిన స్ఫూర్తితో మరిన్ని సినిమాల్లో నటించబోతున్నారు. ప్రస్తుతం ఆయన గంగం గణేశా, డ్యూయట్ సినిమాలతోపాటు బేబి టీమ్ కాంబినేషన్ మూవీలో నటిస్తున్నారు..

## 'మా అమ్మ ఎప్పటికీ నాతోనే ఉండాలి'

సమాజంపట్ల బాధ్యత, దేశం పట్ల ప్రేమ, మహిళల పట్ల గౌరవం , ఉన్న కథానాయికల జాబితాలో ముందు వరుసలో ఉంటారు హీరో సాయి దుర్గతేజ్,. ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు కూడ నిర్వహించారు.. తన సంపాదనలో కొంత చారిటీకి ఇస్తున్నారు.. ఇపుడు ఆయనకు సరసన కలర్స్ స్వాతి నటించినచిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై కలసి సాయి దుర్గతేజ్ సొంత సస్థం దుర్గ ప్రొడక్షన్స్ సంస్థ ఈ షాట్ ఫీచర్‌ను నిర్మించింది... హార్షిత్‌రెడ్డి , హన్షిత



నిర్మాతలు.. ఈచిత్రం ప్రత్యేక షోను మీడియాకు ప్రదర్శించారు.. ఈసందర్భంగా యూనిట్ మాట్లాడింది. నిర్మాత దిల్‌రాజు మాట్లాడుతూ, గత ఏడాదాఇ ఈసంస్థలోన బలగం చిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు..మళ్లీ సత్య లాంటి మంచి షార్ట్ ఫిల్మ్‌ను నిర్మించామని తెలపారు. ఈ సొసైటీకి తన వంతుగా ఏమైనా చేయాలని నిత్యం తపన పడతాడని అన్నారు.ఈచిత్రం తప్పకుండా ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని తెలిపారు. సాయి దుర్గతేజ్ మాట్లాడుతూ, సినిమా కెరీర్ ప్రారంభించిన్పటి నుంచి నఆకు మా అమ్మపేరు మీద ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించాలని ఉండేదన్నారు.. అందుకే అమ్మ పేరు మీద విజయదుర్గ ప్రొడక్షన్స్‌ను ప్రారంభించి, దిల్ రాజు ప్రొడక్షన్‌తో కలిసి ఈసినిమా నిర్మించినట్టు తెలిపారు.. దేశం కోసం, దేశ సరిహద్దుల్లో పాణలకు అర్పిసునతన్నసైనికులకు , వారి వెనుకున్న ఎందలో తల్లులు, భార్యలు, అక్కలకు నివాళి అని అన్నారు.. మంచి కాన్సెప్ట్‌తో షార్ట్ ఫిల్మ్‌ను రూపొందించినట్టు తెలిపారు.

# అరుణాచల్‌కు వస్తే మోడీ గ్యారంటీ ఏమిటో తెలిసేది!

## రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విసుర్లు

**ఇటానగర్, మార్చి 9:** ఎన్డీయేప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అభివృద్ధిని చేయాలంటే కాంగ్రెస్ పార్టీకి 20 ఏళ్లు పట్టేదని ప్రధాని నరేంద్రమోడీ ఎద్దేవాచేసారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలుచేసిన ప్రధాని అనంతరం రాజధాని ఇటానగర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ప్రసంగించారు. దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో మన వాణిజ్య పర్యాటక తదితర సంబంధాలకు ఈశాన్య భారత దేశం బలిమైన లింకుగా మారబోతున్నదని ప్రధానిచెప్పారు. ఇవాళ అక్కడ 55,600 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిందన్నారు. ఒకసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పర్యటిస్తే ఒకాయనకు మోడీ గ్యారంటీ ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రధాని వ్యాఖ్యలు చేసారు. మోడీ గ్యారంటీ ఎలా పనిచేస్తోందో యావత్ ఈశాన్య భారత్‌దేశం చూస్తున్నదని ఆయన వ్యాఖ్యానించారు. మేం దేశం అభివృద్ధికోసం పనిచేస్తుంటే ప్రతిపక్ష కూటమి మాపై దాడులుచేస్తోందని ప్రధాని విమర్శించారు. అరుణాచల్ పర్యటనలో భాగంగానే అదిపెద్ద టన్నెల్‌ను ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్లలో చేయలేని పనులను తాను ఐదేళ్లలో చేసి చూపించా



నన్నారు. ఎన్నికల్లో విజయం కోసం పనిచేయనని, ప్రజలకోసం మాత్రమే పనిచేస్తానని అన్నారు. యుపిఎ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈశాన్యరాష్ట్రాల్లో నేడు అభివృద్ధికోసమే 55వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసామన్నారు. అష్టలక్ష్మీపథకం ద్వారా ఈశాన్య రాష్ట్రాలను అభివృద్ధిచేయడమే నా లక్ష్యమని, పర్యాటకరంగం పరంగా దక్షిణాసియా, తూర్పు ఆసియా దేశాలతో ఈశాన్యరాష్ట్రాలకు ఎంతో ధృఢమైన సంబంధాలున్నాయని పర్యాటకరంగాన్ని మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 స్థానాలు గెలవడం కూడా సాధ్యమేనని మోడీ మరోసారి గుర్తుచేసారు. అంతకు ముందు మోడీ అసోంలోని కజిరంగా నేషనల్ పార్కులో పర్యటించారు. ఏనుగుపై సవారీచేసారు. నేషనల్ పార్కులో తిరుగుతూ కొద్ది సమయం అక్కడే గడిపారు.

# ధరలు పెంచబోమని మోడీ తన మేనిఫెస్టోలో చెపుతారా?

## కేంద్ర మాజీ మంత్రి చిదంబరం సూటిప్రశ్నలు



**చెన్నై,మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ఎల్పీజీ సిలిండర్‌ధరను రూ. 100 తగ్గిస్తూ కేంద్రం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, అయితే తమ పార్టీ అధికారంలోకి వస్తే ధరలు పెంచబోమని ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని కాంగ్రెస్‌సీనియర్ నాయకుడు కేంద్ర మాజీ మంత్రి చిదంబరం డిమాండ్ చేసారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్టీ అధినేత రాహుల్ గాంధీ దేశానికి ఐదు హామీలు ఇచ్చారు. వాటన్నింటినీ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చేరుస్తున్నట్లు చెన్నైలో సత్యమూర్తి భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. 30 లక్షల ఉద్యోగాలను భర్తీచేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికికాంగ్రెస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రశ్నాపత్రం లీక్ వంటి చర్యలు అరికట్టేందుకు కూడా కొత్త చట్టాలు చేయనున్నట్లు తెలిపారు. ఇవన్నీ జరగాలంటే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని అన్నారు. గ్యాస్‌ధరలను వంద తగ్గించిన బిజెపి ప్రభుత్వం ఇంధన ధరల తగ్గింపు యువతకు రెండుకోట్ల ఉద్యోగాలు, 15 లక్షల రూపాయలు ప్రజల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందని చిదంబరం మండిపడ్డారు. ఫిబ్రవరి 22నుంచి మార్చి ఏడువరకూ తమయిళనాడుకు రూ.17,300 కోట్లతో సహా దేశానికి 5.90 లక్షలకోట్ల ప్రాజెక్టులను ప్రధాని ప్రకటించారు. వీటి ప్రస్తావన నాకు కనిపించలేదని అన్నారు.

# 'న్యాయానికి మొదటి అడుగు' కులగణన

## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ

**పాట్నా, మార్చి 9:** దేశంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే హామీలన్నీ నెరవేరుతాయని రాహుల్‌గాంధీ శనివారం అన్నారు. బీహార్ కుల గణనను దేశానికి 'ఎక్స్‌రే'గా అభివర్ణించారు. పేదలు ఎవరని మనం ఎప్పుడైనా ఆలోచించామా? ఎంతమంది పేదలు ఉన్నారు. వారంతా ఏ స్థితిలో ఉన్నారు. వీటన్నింటిని తెలుసుకోవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంది. బీహార్‌లో నిర్వహించిన కుల గణనలో 88శాతం మంది పేదలు (దళిత, గిరి



జన, వెనుకబడిన వర్గాలు) ఉన్నట్లు తెలిసిందని రాహుల్‌గాంధీ వెల్లడించారు. బీహార్ కులగణన నివేదిక కేవలం చిన్న సంగ్రహావలోకనమే అని రాహుల్‌గాంధీ అన్నారు. కాబట్టి 'క్యాస్ట్ కౌంటింగ్, ఎకనామిక్ మ్యాపింగ్' అవసరమని, దీని ఆధారంగా 50 శాతం రిజర్వేషన్ పరిమితిని నిర్మూలిస్తామని ఆయన అన్నారు. దీని ద్వారా రిజర్వేషన్‌లు, హక్కులు వంటి వాటిని ప్రతి ఒక్కరికి కల్పించడానికి వీలుంటుందని అన్నారు. ఈ కులగణన మిమ్మల్ని కష్టాల చీకట్లోంచి వెలుగువైపు తీసుకెళ్లడానికి ఉపయోగపడుతుందని, ఇది 'న్యాయానికి మొదటి అడుగు' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి వచ్చిన యువత కూడా తమ సొంత వ్యాపారాలను ప్రారంభించేందుకు వీలుగా వారిలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా రూ.5,000 కోట్ల ప్రత్యేక కార్పస్‌ను రూపొందిస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు.

# అరుణాచల్‌ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకి రాజీనామా



**ఇటానగర్, మార్చి 9:** అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బిజెపిలో చేరడంతో అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఎఐసిసి కార్యాలయానికి పంపించారు. బిజెపిలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు. ఈనెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బిజెపిలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకు ముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బిజెపిలో చేరారు.

# గాజాలో మరో విషాదం..ఆహార పార్సిళ్ల పారాచ్యూట్ కూలి పలువురు మృతి



**జెరూసలెం, మార్చి 9:** గాజాలో మరో విషాదం చోటు చేసుకొంది. మానవతా సాయం కోసం క్యూలో ఎదురుచూస్తున్న గాజా వాసులపై విమానాల నుంచి జారవిడిచిన ఆహార ప్యాకెట్ల పారాచ్యూట్ కూలింది. భారీ పార్సిళ్లు పడడంతో ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. మీడియా కథనాల ప్రకారం, ఇజ్రాయెల్ దాడులతో గాజా వాసుల పరిస్థితి దయనీయంగా మారింది. ఆకలి బాధను తీర్చేందుకు కొన్ని దేశాలు ముందుకొచ్చి ఎయిర్‌డ్రాప్‌ల ద్వారా ఆమార పొట్లాలను జారవిడుస్తున్నాయి. వీటిలో అమెరికా,జోర్డాన్, బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ ఉన్నాయి. ఉత్తర గాజాలోని ఒక శిబిరం వద్ద ఆహారప్యాకెట్ల కోసం ఎదురుచూస్తున్న పౌరులపై పారాచ్యూట్ కూలింది. సమయానికి అది తెరుచుకోకపోవడమే ఈ ప్రమాదానికి కారణం. దీంతో ఐదుగురు మృతి చెందగా, పది మంది గాయపడ్డారు. క్షతగాత్రులను అల్-షిఫా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పాలస్తీనా ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎయిర్‌డ్రాప్ ఆకటి సమస్యకు పరిష్కారం కాదని, ఇది పనికిరాని చర్య అంటూ మండిపడింది. వాయు మార్గాన చేసే సాయం ప్రజలకు ముప్పు కలిగిస్తుందని హెచ్చరించినట్లు తెలిపింది.

మానవతా సాయం పేరిట ప్రచారం పొందుతున్నాయంటూ ఆరోపించింది. ఎయిర్‌డ్రాప్ ప్రమాదానికి దారి తీస్తుందని రఫా సరిహద్దు నుంచి మరిన్ని ఆహార ట్రక్కులను అనుమతించాలని ఇజ్రాయెల్‌ను ఐక్యరాజ్యసమితి కోరిన విషయం విదితమే. కూలిన పారాచ్యూట్ తాము జారవిడిచింది కాదంటూ జోర్డాన్, అమెరికా సైన్యాలు ప్రకటించాయి. బెల్జియం, ఈజిప్ట్, ఫ్రాన్స్, నెదర్లాండ్స్ కలిసి చేపట్టిన సాయంలో ఈ ప్రమాదం జరిగినట్లు భావిస్తున్నాయి. ఇటీవల ఆహారం కోసం ట్రక్కుల వద్ద గుమిగూడిన వారిపై ఐడిఎఫ్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపిన సంగతి విదితమే. ఈ ఘటనలో 100మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. తాజాగా జరిగిన ప్రమా దంలో ఐదుగురు మరణించడం బాధాకరం.

# కాంగ్రెస్‌కు మరో షాక్.. బిజెపిలో చేరిన కేంద్ర మాజీ మంత్రి

**భోపాల్, మార్చి 9:**కాంగ్రెస్‌కు మరోషాక్ తగిలింది. మధ్యప్రదేశ్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి సురేశ్ పచౌరీ బిజెపిలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, మాజీ సిఎం శివరాజ్ సింగ్ చౌహాన్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పాటు ఎంపీ గజేంద్ర సింగ్ రాజ్‌ఖేడి కూడా బిజెపిలో చేరారు. చేరిక అనంతరం సురేశ్ మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. 'దేశానికి నా వంతు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కుల,వర్గ భేదాలు లేని సమాజాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యం. కానీ గత కొన్నిరోజులుగా కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆమోదయోగ్యంగా లేవు. బాల రాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకను తిరస్కరించడానికి పార్టీ ఉపయోగించిన భాష ఎంతో నిరాశపరిచింది. అసలు కేంద్ర ప్రభుత్వ ఆహ్వానాన్ని తిరస్కరించాల్సిన అవసరం ఏంటి? కాంగ్రెస్ తీసుకుంటున్న నిర్ణయాలు ఆందోళన కలిగిస్తున్నాయి' అని విమర్శించారు. గాంధీల కుటుంబానికి సురేశ్ పచౌరీ సన్నిహితుడు. కాంగ్రెస్ హయాంలో ఆయనకేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రిగా వ్యవహరించారు. నాలుగుసార్లు రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. సురేశ్ పచౌరీ బిజెపిలో చేరడంపై శివరాజ్ సింగ్ చౌహాన్ హర్షం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ నాయకత్వంతో ఆపార్టీ నేతలు విసిగిపోయారు. హస్తంపార్టీ అంతరించే దశకు చేరుకుంది. దాన్ని పూర్తిగా నాశనం చేసిన తర్వాతే రాహుల్ గాంధీ ఊపిరి పీల్చుకునేలా ఉన్నారు' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ మాజీఎమ్మెల్యేలు సంజయ్‌శుక్లా, విశాల్ పటేల్, అర్జున్ పాలియా, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ మాజీ అధ్యక్షుడు అతుల్ శర్మ, భోపాల్ కాంగ్రెస్ శాఖ మాజీ అధ్యక్షుడు కైలాష్ శర్మ మరికొందరు బిజెపిలో చేరనున్నట్లు తెలుస్తోంది.

# రూ.2వేల కోట్ల డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో సినీ నిర్మాత అరెస్టు

**చెన్నై, మార్చి 9:** అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాఫర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అంతర్జాతీయ డ్రగ్స్ దందాలో తమిళనాడుకు చెందిన సినీ నిర్మాత ఏఆర్ జాపర్ సాదిక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. రూ.2వేల కోట్ల విలువైన డ్రగ్స్ అక్రమ రవాణా కేసులో జాఫర్‌ను అరెస్టు చేసినట్లు ఎన్సీబీ అధికారులు శనివారం వెల్లడించారు. దేశంలో భారీ డ్రగ్స్ రాకెట్ గుట్టు రట్టైన విషయం తెలిసిందే. ఢిల్లీ పోలీసులు, ఎన్సీబీ అధికారులు గత నెలలో సంయుక్త ఆపరేషన్ చేపట్టి అంతర్జాతీయ డ్రగ్స్ నెట్‌వర్క్‌ను చేధించారు. ఈ కేసులో ఇప్పటికే అధికారులు కొందరిని అదుపులోకి తీసుకు



న్నారు. వారి నుంచి 50కిలోల సూడో ఎఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దందాలో జాఫర్ సాదిక్ కీలకసూత్రధారిగా గుర్తించిన పోలీసులు అతడికోసం గాలింపు చేపట్టారు. ఎట్టకేలకు అతడిని అదుపులో తీసుకున్నట్లు ఎన్సీబీ అధికారులు ఇవాళ వెల్లడించారు.కాగా, ఈ డ్రగ్ నెట్‌వర్క్ భారతదేశం, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, మలేషియాలకు విస్తరించినట్లు పోలీసులు తెలిపారు. హెల్త్ మిక్స్ పౌడర్, ఎండు కొబ్బరి వంటి ఆహార పదార్థాల ముసుగులో కొన్ని సరకుల ద్వారా దీనిని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. గత ఏళ్లలో మొత్తం 45 సరకులు పంపారని, అందులో సుమారు 3,500కిలోల సూడో ఎఫెడ్రిన్ ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.దాని విలువ అంతర్జాతయా మార్కెట్‌లో రూ.2000 కోట్లకు పైగా ఉంటుందని చెప్పారు.

# కమల్‌హసన్ పార్టీ డీఎంకే కూటమిలో చేరిక

**చెన్నై, మార్చి 9:** లోక్‌సభ ఎన్నికల వేళ ప్రముఖ నటుడు,రాజకీయ నాయకుడు కమల్ హాసన్ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడులోని అధికార డీఎంకే సారథ్యంలోని కూటమి కమల్ పార్టీ 'మక్కల్ నీథి మయ్యం' శనివారం నాడు చేరింది. పొత్తులో భాగంగా 2025 రాజ్యసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎంకు ఒక సీటు కేటాయించనున్నారు. డీఎంకేతో సమావేశానంతరం కమల్‌హసన్ మాట్లాడుతూ, తమ పార్టీ కానీ, తాను కానీ ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అయితే కూటమి పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. డీఎంకే కూటమితో చేరడం పదవుల కోసం కాదని, దేశం కోసమని చెప్పారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణాచలం మాట్లాడుతూ, ఎంఎన్ఎం పార్టీ ఈ ఎన్నికల్లో పోటీచేయడం లేదన్నారు. ప్రచారంలో పాల్గొంటామని చెప్పారు. కూటమిలో భాగంగా 2025లో రాజ్యసభలో ఎంఎన్ఎస్‌కు ఒక సీటు కేటాయింపు ఉంటుందని చెప్పారు.

# హిమాచల్‌లో కూలనున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## రిసార్ట్‌లకు చేరిన 11 మంది ఎమ్మెల్యేలు

**సిమ్లా, మార్చి 9:** ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సందర్భంగా తలెత్తిన రాజకీయ సంక్షోభం హిమాచల్ ప్రదేశ్‌లో మరింత ముదురుతోంది. కాంగ్రెస్ హై కమాండ్ రంగంలోకి దిగి రంగంలోకి దిగి పరిస్థితిని చక్కబెట్టే ప్రయత్నాలు చేసినా అవి ఆగడం లేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే హిమాచల్‌ప్రదేశ్‌లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉన్న ఒకే ఒక్క రాజ్యసభ స్థానాన్ని దక్కించుకోలేక బిజెపికి అప్పగించేసిన తరుణంలో త్వరలోనే ఆ రాష్ట్రంలో అధికారం కూడా బిజెపి వశం కానుందనే ఊహాగానాలు నెలకొన్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి మద్దతుగా క్రాస్ ఓటింగ్ చేసిన ఆరుగురు ఎమ్మెల్యేలతో పాటు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు సహా మొత్తం 11 మంది ప్రస్తుతం బిజెపి పాలిత రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లోని రిసార్టులకు వెళ్లడం పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో హిమాచల్ హిమాచల్‌ప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పార్టీ బరిలో ఉంచిన అభిషేక్ మను సింఘ్వి కాకుండా బిజెపి నిలిపిన హర్ష్ మహాజన్ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆరుగురు



ఎమ్మెల్యేలు, బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు ఓటు వేశారు. అయితే ఇప్పుడు ఆ ఆరుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ సస్పెండ్ చేశారు. దీంతో హిమాచల్‌ప్రదేశ్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తింది. ఆ ఆరుగురు ఎమ్మెల్యేలు బిజెపికి మద్దతుగా ఉన్నట్లు వార్తలు రావడం పెను దుమారానికి కారణం అయింది. తాజాగా ఆ ఆరుగురు శాసనసభ సభ్యులతోపాటుమరో ఐదుగురు ఎమ్మెల్యేలు శనివారం ఉత్తరాఖం డ్‌లోని రిషికేష్ సమీపంలో ఉన్న ఓ రిసార్టుకు వెళ్లడంతో హిమాచల్ ప్రదేశ్‌లోని సుఖ్వీం దర్‌సింగ్ సుఖు ప్రభుత్వం కూలిపోనుందని వార్తలు గుప్పుమంటున్నాయి. వీరికి మరికొంత మంది ఎమ్మెల్యేలు కూడా కలిసి వారంతా బిజెపిలో చేరే అవకాశాలు ఉన్నాయని రాజకీయ వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో త్వరలోనే హిమాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయి ఆ స్థానంలో బిజెపి సర్కార్ కొలువుదీరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక హిమాచల్ ప్రదేశ్ బడ్జెట్‌పై ఓటింగ్‌కు దూరంగా ఉన్న ఆ ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజిందర్ రాణా, సుధీర్ శర్మ, దేవీందర్ కుమార్ భుత్తు, ఇందర్ దత్ లఖన్ పాల్, రవి ఠాకూర్, చైతన్యశర్మలను ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ కుల్దీప్‌సింగ్ పఠానియా సస్పెండ్ చేశారు. వీరితోపాటు మరో ముగ్గురు స్వతంత్ర్య ఎమ్మెల్యేలు హోషియార్ సింగ్, కెఎల్‌ఠాకూర్, ఆశిష్‌శర్మ ఫిబ్రవరి 27వ తేదీన జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి హర్ష్ మహాజన్‌కు మద్దతుగా ఓటు వేశారు. బిజెపి హైకమాండ్ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి సుఖ్వీందర్ ఆరోపించారు. ఆరుగురు ఎమ్మెల్యేలు సొంత రాష్ట్రానికి తిరిగి రావాలని వారి కుటుంబ సభ్యులు కోరు కుంటున్నారని సుఖ్వీందర్ తెలిపారు. హిమా చల్‌ప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 68 స్థానాలు ఉండగా కాంగ్రెస్ పార్టీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉండగా బిజెపికి 25 మంది ఎమ్మె ల్యేలు, ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు ముగ్గురు ఉన్నారు. మ్యాజిక్ ఫిగర్ 35 కాగా రాజ్యసభ ఎంపి అభ్యర్థి ఓడిపోవడంతో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో బలంలేదని బిజెపి నేతలు ఆరోపిస్తున్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం

## బిఎస్పీ అధినేత్రి మాయావతి

**ఉత్తరప్రదేశ్,మార్చి9:** రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ ఒంటరిగానే పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత్రి మాయావతి తేల్చిచెప్పేశారు. తమ పార్టీ పొత్తుతో వెళ్తుందని వస్తున్న వదంతులన్నీ అబద్ధమని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఎ ఫ్లాట్‌ఫామ్ 'ఎక్స్‌'లో ఈ మేరకు మాయావతి పోస్ట్ చేశారు. రానున్న లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలలో బీఎస్పీ తన సొంత బలంతో పోటీచేస్తుంది. ఇందుకోసం పార్టీ పూర్తి సన్నద్ధత, బలంతో ఉంది. ఇటువంటి పరిస్థితి



లో పొత్తులు, మూడవ ఫ్రంట్ ఏర్పాటు గురించి వస్తున్నవి తప్పుడు వార్తలు. ఇలాంటి వార్తలతో మీడియా తన విశ్వసనీయత కోల్పోకూడదు. ప్రజలు కూడా జాగ్రత్తగా గమనించాలి' అని తన రాసుకొచ్చాడు. ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికల ప్రణాళికల గురించి మాయావతి పేర్కొంటూ 'ముఖ్యంగా యూపీ బీఎస్పీ ఒంటరిగా ఎన్నికలలో పోటీ చేస్తుండటంతో ఇతర పక్షాలు అసహనానికి గురవుతున్నాయి. అందుకే రోజూ రకరకాల పుకార్లు పుట్టిస్తూ ప్రజలను తప్పుతోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి. అయితే బహుజనవర్గాలు ప్రయోజాల దృష్ట్యా ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేయాలని నిశ్చయమైంది అన్నారు.

# రామేశ్వరం కేఫ్ కేసులో అనుమానితుడి కొత్త ఫొటోలు

## దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ:** బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ శనివారం కీలక ప్రకటన చేసింది. అనుమానితుడి కొత్త ఫొటోను విడుదల చేసి.. ఆచూకి తెలిస్తే తమకు సమాచారం అందజేయాలని ప్రజలను కోరింది. ఇందుకు గానూ రూ.10 లక్షల రివార్డు కూడా ఉంటుందని ఫోన్ నెంబర్లు, మెయిల్ అడ్రస్‌ను సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మార్చి 1వ తేదీ మధ్యాహ్నం రామేశ్వరం కేఫ్‌లో పేలుడు జరిగింది. బస్సులో వచ్చిన ఓ వ్యక్తి తన బ్యాగ్‌ను కేఫ్‌లో వదిలివెళ్లడం.. కాసేపటికే అది పేలడం సీసీటీవీల్లో రికార్డు అయ్యింది. ఈ పేలుడు ఘటనలో 10మందికి గాయాలయ్యాయి. అయితే పుటేజీల ఆధారంగా అనుమానితు సంచరించినట్లు పేర్కొంటూ ఓ పుటేజీని నిన్న జాతీయ దర్యాప్తు సంస్థ విడుదల చేసింది. ఈ ఘటన తర్వాత తుమకూరు, బళ్లారి, బీదర్, భట్కాల్, ఇలా బస్సులు ప్రాంతాలు మారుతూ మధ్యలో దుస్తులు మార్చుకుంటూ పోలీసులు దొరక్కుండా తప్పించుకు తిరగాడని దర్యాప్తు అధికారులు చెబుతున్నారు. చివరకు అతను పుణే వెళ్లి ఉండొచ్చని భావిస్తు న్నారు. వీలైనంత త్వరలో అతన్ని పట్టుకుని తీరతామని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అనుమానితుడికి సంబంధించిన ఎలాంటి సమాచారం అయినా సరే తమకు తెలియజేయాలని ఎన్ఐఎ ప్రజల్ని కోరుతుంది. పేలుడు జరిగిన రెండ్రోజులకు .. అంటే మార్చి 3వ తేదీన రామేశ్వరం బ్లాస్ట్ కేసులోకి యాంటీ టెర్రర్ ఏజెన్సీ దిగింది.ఈ కేసును బెంగళూరు సెంట్రల్ క్రైమ్ బ్రాంచ్‌తో కలిసి సంయుక్తంగా దర్యాప్తు చేస్తోంది. ఎన్ఐఎ. రెండేళ్ల కిందటి బళ్లారి బాంబు పేలుడుతో పోలిక ఉండేసరికి.. ఆ పేలుడికి కారణమైన నిందితుడ్ని జైల్లోనే అదుపులోకి తీసుకుని ఎన్ఐఎ ప్రశ్నిస్తోంది. ఇక మరోవైపు బెంగళూరులో స్కూళ్లకు బాంబు బెదిరింపు సంబంధించిన కేసుల్ని సైతం పరిశీలిస్తోంది. అంతేకాదు నిషేధిత పాపుల్ ఫ్రంట్ ఆఫ్ ఇండయాతో సంబంధాలున్న ఓ గ్రూప్‌ను సైతం ఎన్ఐఎ అరెస్టు చేసింది. ఇక ఇప్పుడు రామేశ్వరం కేఫ్‌లో అనుమానితుడి చిత్రాలు విడుదల చేసి ఆచూకీ తెలిపిన వారి వివారాల్ని గోప్యంగా ఉంచడంతోపాటు పదిలక్షల రివార్డు ప్రకటించింది ఎన్ఐఎ.

# కుటుంబ శ్రేయస్సుకోసమే పనిచేసిన కాంగ్రెస్, ఆర్జేడీలు

## సోనియా గాంధీ, లాలూ లక్ష్యాలివే: పాట్నాలో అమిత్‌షా



**పాట్నా,మార్చి 9:** కేంద్ర మంత్రి అమిత్ షా నేడు బీహార్‌లో పర్యటించారు. తమ బీజేపీ ప్రభుత్వమే ప్రజలకు మేలు చేస్తుందని వెల్లడించారు.కాంగ్రెస్, ఆర్జేడీ అగ్రనాయకులు తమ కుటుంబాల ఎదుగుదల కోసమే పాటుపడ్డారని, పేదలకోసం ఏమీ చేయలేదని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దుయ్యబట్టారు. ప్రధాని మోడీ బీజేపీ మాత్రమే పేదలకు మంచి చేయగలవన్నారు. శనివారం బీహార్‌లో పర్యటించిన ఆయన బీజేపీ ఓబీసీ మోర్చా నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. కాంగ్రెస్‌లోని అగ్రనాయకులు ఎప్పుడూ వారి కుటుంబం కోసమే పని చేశారు. వెనబడిన వర్గాల పేరు చెప్పి.. లాలూతన జీవితమంతా కుటుంబం కోసమే పాటుపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయడం సోనియాగాంధీ ఏకైక లక్ష్యం. మరోవైపు లాలూజీ లక్ష్యం తన కుమారుడి తేజస్వీయాదవ్‌ను సీఎం చేయడం. పేదలకు మంచి చేయగలిగేది కేవలం మోడీ, బీజేపీ మాత్రమే. పేదల నుంచి భూమిని లాగేసుకున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయి. ఆ దిశగా ప్రభుత్వం ఒక మకిటీని ఏర్పాటు చేస్తుంది. లాలూ యాదవ్‌ను హెచ్చరించేందుకు ఇక్కడికి వచ్చాను.

మరోసారి ఇక్కడ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడుతుంది. ల్యాండ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటుంది. అని అమిత్‌షా అన్నారు. అలాగే సుదీర్ఘకాలం కాంగ్రెస్-ఆర్జేడీ రాష్ట్రంలో అధికారం ఉన్నప్పటికీ బీహార్ మాజీ సీఎం,దివంగత నేత కర్పూరీ ఠాకూర్‌ను గౌరవించలేదని విమర్శించారు. మోడీ ఆయనకు భారత రత్న పురస్కారం ప్రకటించారు.

# నాడు టివి యాంకర్..నేడు అసెంబ్లీ స్పీకర్!

**ఐజ్వాల్, మార్చి 9:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ఈశాన్య రాష్ట్రం మిజోరాం రాజకీయాల్లో చరిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది. 40మంది సభ్యులున్న మిజోరాం రాష్ట్ర అసెంబ్లీకి మొట్టమొదటిసారిగా, ఎమ్మెల్యే బారిని వన్నెహసాంగి మార్చి 7న జిరిగిన అసెంబ్లీ సేషన్‌లో స్పీకర్ స్థానాన్ని అధిష్టించారు. మిజోరాం మహిళా అసెంబ్లీ స్పీకర్‌గా నియమితులయ్యారు.రాష్ట్రంలో మరింత మంది మహిళలు రాజకీయాల్లోకి వచ్చేందుకు మార్గం చూపారు. గత సంవత్సరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మహిళలు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. వీరిలో జోరెమ్ పీపుల్స్ మూవ్‌మెంట్‌కి చెందిన వన్నెహసంగి ఒకరు. మిజో నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి ఎఫ్ లాల్నున్మావియాపై ఆమె9,370 ఓట్లతో తేడాతో గెలుపొందారు. రాష్ట్రంలో అత్యంత పిన్నవయస్కురాలైన ఎమ్మెల్యేగా కూడా 32 ఏళ్ల బారిల్ వన్నెహసాంగి చరిత్ర సృష్టించారు. రాజకీయ రంగంలోకి అడుగు పెట్టక ముందు వన్నెహసాంగి ఐజ్వాల్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కార్పొరేటర్‌గా పనిచేశారు. మేఘలయలోని షిల్లాంగ్‌లోని నార్త్ ఈస్టర్న్ హిల్ యూనివర్శిటీ నుండి ఆర్ట్స్‌లో మాస్టర్స్ డిగ్రీచేసిన ఆమె టెలివిజన్ యాంకర్‌గా పనిచేశారు. వన్నెహసాంగికి ఆకట్టుకునే సోషల్ మీడియా ఫాలోయింగ్ ఉంది.

10-3pg6exHMNWJQE.qxd:10-3pg6exHMNWJQE.qxd 01/01/01 7:32 AM Page 1



# కమనీయం స్వామి వారి కళ్యాణోత్సవం

## జయజయ ధ్వానాల నడుమ ఆదిదంపతుల నగర విహారం




**ఇంద్రకీలాద్రి, మార్చి 9, ప్రభాత'వార్త' :** శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు నగర విహారంతో భక్తులను అనుగ్రహించారు. శనివారం నాడు ముందుగా మండపారాధన, ఔపోసనలు, బలిహారణం, మూలమంత్ర హవనం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం చేసిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు వేదస్వస్తి సదస్యం పలికిన పండితులు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంసంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో వేంచేపు చేసి పాత శివాలయంకు తీసుకొచ్చి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడినుండి రథం సెంటర్‌కు ఊరేగింపుగా తీసుకొచ్చి సుందరంగా ముస్తాబు చేసిన రథంపై వేంచేపు చేశారు. భక్తుల జయజయ ధ్వానాల మధ్య నడుమ శ్రీ స్వామి అమ్మవార్ల రథంకు పూజలు నిర్వహించిన అనంతరం నగర పోలీస్ కమీషనర్ క్రాంతిరాణా టాటా, ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, పాలకమండలి సభ్యులు ముందుండి రథాన్ని లాగుతుండగా మేళతాళాలు, మంగళవాయిద్యాలు, భేరీ మృదంగాలు, కోలాట ప్రదర్శనలు, కళాకారుల నృత్య విన్యాసాల నడుమ చిద్విలాసంతో రథంపై వేంచేసియున్న శ్రీ స్వామి అమ్మవార్లు నగర విహారం చేస్తూ భక్తులను అనుగ్రహించారు. అశేష భక్తజనం రథాన్ని భక్తి ప్రపత్తులతో జయజయశంకర, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ రథాన్ని కెనాల్‌రోడ్డులో వినాయకుని ఆలయం వద్దకు తీసుకెళ్ళి అక్కడనుండి తిరిగి కనకదుర్గానగర్ మీదుగా శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంకు తీసుకొచ్చారు. అక్కడినుండి శ్రీ స్వామి అమ్మవార్లను ఆలయంలోకి తీసుకెళ్ళి అక్కడ ప్రత్యేక పూజలు, పవళింపు సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు విష్ణుబొట్ల శివప్రసాదశర్మ, అర్చక సిబ్బంది, పాత శివాలయం ఇఓ, కన్యకా పరమేశ్వరి సత్రం అధికారులు, సిబ్బంది, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

**- కమనీయంగా దివ్యలీలా కళ్యాణోత్సవం:** శ్రీ గంగా భవానీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దివ్యలీలా కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అర్ధరాత్రి 12.30 గంటలకు నిర్వహించారు. వేదపండితుల మంత్రపఠనాల నడుమ, మేళతాళాలు, భాజా భజంత్రీలు నడుమ లోకాలనేలే శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణ క్రతువును నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. కార్యక్రమంలో ఆలయ ఇఓ కెఎస్ రామారావు, చైర్మన్ కర్నాటి రాంబాబు, వేదపండితులు, అర్చకస్వాములు, పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దు

## - వైఎస్సార్సీ సింగిల్‌గా పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలవబోతున్నాం - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాజకీయ వికలాంగుడు, అందుకే ఊత కట్టలాగా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నాడు. వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ రాబోయే ఎన్నికల్లో సింగిల్‌గానే పోటీ చేసి అత్యధిక స్థానాల్లో గెలువబోతున్నామని వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్, రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వెల్లడించారు. ఎన్నికల కురుక్షేత్రంలో నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలు నాయకులు ఎక్కువగా శ్రమించి ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మంత్రి విజ్ఞాప్తి చేశారు. శనివారం అనంతపురం జిల్లాలోని రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గ కేంద్రాల్లో వైసిపి విస్తృత కార్యకర్తల సమావేశాలు వేరువేరుగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శంకర్‌నారాయణ, జిల్లా వైసీపీ అధ్యక్షులు నరసింహయ్యా యాదవ్, ఎంపి తలారి రంగయ్య, తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, రాయదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. నలభై రోజుల్లో ఎన్నికలు రాబోతున్నాయి. మనం చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తీసుకెళ్లాలి. కులమతాలు, పార్టీలు చూడయకుండా సిఎం వైఎస్.జగన్ పేదరికాన్ని కొలమానంగా తీసుకొని పథకాలు అమలు చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో గతంలో లాగా జన్మబూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్న పరిస్థితి లేదు. గతంలో ఎప్పుడైనా ఇలాంటి అభివృద్ధి జరిగిందా..? అని ఆయన ప్రశ్నించారు. చంద్రబాబు 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా ఉండి, ఒక్క పదకమైన గుర్తుపెట్టుకునేలా చేశారా..? ఆరోగ్యశ్రీ అనగానే వైఎస్.రాజశేఖర్‌రెడ్డి గుర్తొస్తారు. అమ్మఒడి, ఆసరా అంటే వైఎస్.జగన్ గుర్తుకువస్తారు అని మంత్రి వెల్లడించారు. సూపర్ సిక్స్ అనే పథకాలతో చంద్రబాబు మరోసారి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు. చంద్రబాబు హామీలు నెరవేర్చాలి అంటే అదనంగా రాష్ట్రానికి 2.5 లక్షల కోట్లు అవసరం. అది సాధ్యం కాదని, సీఎం వైఎస్.జగన్ గణాంకాలతో సహా అసెంబ్లీలో చూపించారు. 2014లో



తాడిపత్రి సభలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

చంద్రబాబు 600 హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఆ మేనిఫెస్టో ఆన్‌లైన్‌లో కూడా లేకుండా చేశారు అని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో సిఎం వైఎస్.జగన్‌మోహన్ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలని, సీఎం వైఎస్ జగన్ అనేక మంచి పథకాలు తీసుకొని పేదలకు అండగా నిలిచారు. మంత్రి వివరించారు. మనమంతా వైసీపీ సైనికులుగా పని చేసి వైఎస్.జగన్‌కు మరోసారి అత్యధిక సీట్లు ఇచ్చి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలతో చంద్రబాబు మన ముందుకు వస్తున్నారని, ప్రజలు వారి దొంగ హామీలను నమ్మి మోసపోతే పరిస్థితిలో లేరు అని ఆయన వ్యాఖ్యానించారు. కులం, మతం, పార్టీ చూడకుండా కేవలం పేదరికాన్ని మాత్రమే కొలమానంగా తీసుకుని సిఎం జగన్ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు. నామినేటెడ్ పోస్టుల్లో కూడా 50 శాతం పోస్టులు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందిస్తున్నారు. చెప్పింది చేసే శక్తి వైఎస్ జగన్‌కు మాత్రమే ఉంది. చంద్రబాబు బూటకపు హామీలు నమ్మవద్దు అని కోరుతున్నా అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# కేన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి నేతృత్వంలో శిబిరం
## - ఉచిత శిబిరాన్ని ప్రారంభించిన నారా బ్రాహ్మణి, నందమూరి వసుంధరాదేవి



**మంగళగిరి, మార్చి 9,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో తాడేపల్లి పట్టణంలోని మహానాడు చిన్నపోతుల చిన్నగారి టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని శనివారం నారా బ్రాహ్మణి,నందమూరి వసుంధరాదేవి లు ప్రారంభించారు.ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మొబైల్ వాహనంలో ఏర్పాటు చేసిన పాప్ స్మెర్,మామోగ్రామ్, అల్ట్రాసౌండ్, ఎక్స్ రే సదుపాయాలాను 250మందికి పైగా వినియోగించుకున్నారు.బసవ తారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ నుంచి వచ్చిన అత్యుత్తమ వైద్యుల పర్యవేక్షణలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నారా బ్రాహ్మణి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుటుంబం మొదటి నుంచి ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టంచేశారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. 40ఏళ్ళు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మా నాయనమ్మ క్యాన్సర్ బారిన పడటంతో మాతాత ఎన్టీఆర్ బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిని నిర్మించారన్నారు. నా భర్త లోకేష్,నాన్న బాలకృష్ణ, నాకు హెల్త్ క్యాంప్స్ నిర్వహించడం అంటే చాలా ఇష్టమన్నారు. లక్షలాది మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి ఉచితంగా క్యాన్సర్ వైద్యం అందించడం గర్వంగా ఉందన్నారు.నారా లోకేష్ నియోజకవర్గంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతోపాటు ఆరోగ్య సంజీవని ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని పేర్కొన్నారు. రెండోరోజు అనగా ఆదివారం తాడేపల్లి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం పక్కన ఉన్న సంజీవని ఆరోగ్య కేంద్రంలో ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సీఈవో డాక్టర్ కృష్ణయ్య మాట్లాడుతూ మొబైల్ వాహనాల ద్వారా 1200కు పైగా ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటుచేసి 2లక్షల 20వేల మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి,క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించినట్లు తెలిపారు.అనుభవం కలిగిన వైద్య బృందం చేత వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నందమూరి బాలకృష్ణ చొరవతో ఎంతోమందికి ప్రపంచస్థాయి వైద్యాన్ని అతి తక్కువ ఖర్చుతో అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శరత్‌కుమార్,సులోచనరాణి,స్వర్ణకుమారి,సునీల్ పారా మెడికల్ సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల

## - 22న దరఖాస్తుకు చివరి రోజు - అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి: కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఉన్న అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుకు ఈ నెల 22వరకు గడువు ఉందన్నారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నోటిఫికేషన్ విడుదల అనంతరం మూడు దశల్లో రిక్రూట్ మెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో ఆన్‌లైన్‌కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష (ఆన్‌లైన్ సీఈఈ), రిక్రూట్‌మెంట్ ర్యాలీ, ఇంటర్వ్యూ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి జిల్లా అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇతర వివరాల కోసం 08554-241146 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు. **అభ్యర్థులకు ముఖ్య సూచనలు :** అభ్యర్థి లాగిన్‌లో అవసరమైన విద్యార్హత, శారీరక/వైద్య ప్రమాణాలు, ఉద్యోగ వివరణల వివరాలు జాయిన్ ఇండియన్ ఆర్మీలో అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని అభ్యర్థి సైన్ ఇన్ చేయకుండానే యాక్సెస్ చేయవచ్చన్నారు. యానిమేటెడ్ వీడియోలు ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, దరఖాస్తు చేయాలి, ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ కోసం ఎలా హాజరు కావాలి (సిఇఇ)లో అందుబాటులో ఉన్నాయన్నారు. అభ్యర్థులు తమ వర్గం ప్రకారం ఆన్లైన్ కామన్‌ఎంట్రన్స్ ఎగ్జామినేషన్‌ను ప్రాక్టీస్ చేయడానికి వీలుగా జాయిన్ ఇండియన్ ఆర్మీ(జెఐఎ) వెబ్‌సైట్‌లో కేటగిరీ వారీగా లింక్ అందించబడింది. అభ్యర్థులందరూ అసలు కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (సిఇఇ) హాజరయ్యే ముందు కనీసం ఒక్కసారైనా ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు కలర్‌ప్రింట్ అవుట్‌తో పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. పరీక్షా వేదిక వద్ద ప్రాథమిక దృవీకరణ సమయంలో లేదా ఎంపిక ప్రక్రియ యొక్క ఏదైనా తదుపరి దశలో క్రమరాహిత్యాలు/ అక్రమాలు/తప్పుడు సమాచారం గమనించిన పక్షంలో అభ్యర్థులు ఆన్‌లైన్ పరీక్షకు హాజరుకాకుండా డిబార్‌చేయబడుతారన్నారు. అభ్యర్థులు ఎంపిక పరీక్ష (ఫేజ్1, 2, 3) మెడికల్‌టెస్ట్ కోసం నివేదించినప్పుడల్లా వారి ఆధార్‌కార్డు(అడ్మిట్‌కార్డులో ప్రదర్శించబడినట్లుగా) గుర్తింపు రుజువుగా తీసుకెళ్లాలన్నారు. ఆన్‌లైన్ సిఇఇ కోసం హెల్ప్ డెస్క్, ఆన్లైన్ సిఇఇకి సంబంధించిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి హెల్ప్ డెస్క్ ప్రభావవంతంగా ఉంటుందని, అభ్యర్థులు హెల్ప్‌డెస్క్ ఇ-మెయిల్ ఐడిని సంప్రదించవచ్చునన్నారు. ఆన్‌లైన్ సిఇఇ హెల్ప్‌డెస్క్ అట్ జి మెయిల్ డాట్ కాం, హెల్ప్ డెస్క్ నెంబర్ 022-69567250ని సంప్రదించవచ్చు. హెల్ప్‌డెస్క్ సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచిసాయంత్రం 4 గంటల వరకు పనిచేస్తుందన్నారు.

# అనంత రాజకీయం హాట్..హాట్..

## - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు మితిన్‌రెడ్డి అనంతలో ఫోకస్
## - నేడు..రేపు.. లోకేష్ పర్యటనలు, - లోకేష్ పర్యటనతో జెసి పవన్‌రెడ్డి గ్రాండ్ ఎంట్రీ
## - జిల్లాలో బిజెపికి సీట్లు.. ఒక లోక్‌సభ, ఒక అసెంబ్లీయేనా?

**అనంతపురం, మార్చి 9 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల్లో రాజకీయం హాట్‌హాట్‌గా మారింది. అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, బిజెపి పార్టీల్లోని నేతల మధ్య ఎన్నికల వాతావరణం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. పొత్తులు, సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల్లో గెలుపుపై ఎవరికి వారు వ్యూహాలు రచిస్తున్నారు. వైసీపీ విషయానికి వస్తే.. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిఆయన కుమారుడు రాజంపేట ఎంపిమితున్‌రెడ్డి శనివారం ఉమ్మడి అనంతపురం రాజకీయాలపై ఫోకస్ పెట్టారు. వారిద్దరు ఒకే రోజు పర్యటను వచ్చి వేర్వేరు ప్రోగ్రాములలో పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోగాలో రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాల్లో వేరువేరుగా నియోజకవర్గాల వారీగా వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశ నిర్దేశం చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడి పని చేయాలని వారికి సూచించారు. ఇదే సమయంలో రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డి అనంతపురంలోని సప్తగిరి సర్కిల్ సమీపంలోని ఓ లాడ్జిలో బస చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీ తరుపున బరిలో దిగనున్న అభ్యర్థులను, ఎమ్మెల్యేలతో సమావేశం అయ్యారు. 1టు వన్ పేరుతో ఒక్కో నియోజకవర్గం వారితో ఒకసారి మిథున్‌రెడ్డి సమావేశమై ఆయా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితులు అసమ్మతులు తదితర వివరాలతో కూడిన నివేదికల అంశాలను వారి దృష్టికి తీసుకెళ్లి ఆయా నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మిథున్‌రెడ్డి దిశ నిర్దేశం చేశారు. కొన్ని నియోజకవర్గాలకు సంబంధించి అసమ్మతిగా ఉన్న నాయకులతో కూడా మిథున్‌రెడ్డి మాట్లాడినట్లు సమాచారం. ఒక్క తాడిపత్రినియోజకవర్గంలో మాత్రం మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపి మిథున్‌రెడ్డిలు ప్రత్యేకంగా సమావేశమై ప్రత్యేకంగా ఎమ్మెల్యేపెద్దారెడ్డితోపాటు అక్కడ ఉన్న కీలక వైసీపీ నాయకులు, స్తబ్దతగా ఉన్న నాయకులను పిలిపించి ప్రత్యేకంగా చర్చించడం విశేషం. తాడిపత్రినియోజకవర్గంపై వైసీపీ అధిష్టాన వర్గం ఫోకస్ పెట్టిన్లు దీనిని బట్టి అర్థం అవుతోంది. శనివారంజిల్లా పర్యటనలో వైసీపీ క్యాడర్‌ను ఉత్తేజ పరిచేందుకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు రాజంపేట ఎంపిమిథున్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకున్నారని చెప్పవచ్చు.

**నేడు రేపు లోకేష్ పర్యటన :**
టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ ఆదివారం, సోమవారం రోజుల్లో అనంతపురం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా రోజుకు 3 నియోజకవర్గాల చొప్పున రెండు రోజుల్లో ఆరు నియోజకవర్గాలు ఏర్పాటుచేసే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆదివారం రోజు కళ్యానదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాల్లో సోమవారం తాడిపత్రి, శింగనమల, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ నిర్వహించే బహిరంగ సభల్లో నారాలోకేష్ పాల్గొననున్నారు. ఆయా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఎన్నికల్లో బరిలో దిగే టిడిపి అభ్యర్థులు నారాలోకేస్ పర్యటనను విజయవంతం చేసేందుకు భారీగా సన్నాహాలు చేస్తున్నారు. ముఖ్యంగా గత కొంత కాలంగా పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దతగా ఉన్న అనంతపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ జెసి పవన్‌రెడ్డి రెండు రోజుల లోకేష్ పర్యటనలో పాల్గొంటుండటం హాట్ టాపిక్‌గా మారింది. లోకేష్ పర్యటన ద్వారా మళ్లీ రాజకీయంగా గ్రాండ్‌ఎంట్రీ ఇచ్చేందుకు జెసి పవన్‌రెడ్డి సన్నాహాలు చేస్తున్నట్లు టిడిపి వర్గాలు చెబుతున్నాయి. గత 2019 ఎన్నికల్లో అనంతపురం పార్లమెంట్‌కు టిడిపి తరుపున పోటీ చేసి తలారి రంగయ్య చేతిలో ఓడిపోయిన సంగతి తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో టిడిపి తరుపున అనంతపురంపార్లమెంట్ నుంచి బరిలో దిగాలని గట్టి ప్రయత్నాల్లో ఉన్నారు. ఇటీవల టిడిపి అధినతే చంద్రబాబునాయుడు పెనుకొండ సభకు వచ్చినప్పుడు మాజీ ఎంపి జసి దివాకర్‌రెడ్డి సభ వేదికపైన ప్రత్యేకంగా చంద్రబాబుతో గుసగుసలాడటం కనిపించింది. అనంతపురం పార్లమెంట్ టికెట్ జెసి పవన్‌రెడ్డికి ఇస్తే ఎన్నికల ఖర్చు అంతా పెట్టుకుంటామని జెసి దివాకర్‌రెడ్డి అడిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో లోకేష్ పర్యటనలో జెసి పవన్‌రెడ్డి పాల్గొంటుండటం చర్చనీయాంశంగా మారింది.

**ఉమ్మడి అనంతపురం జిల్లాలో బిజెపికి ఇచ్చే సీట్లు ఏవి..?**
టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు పొత్తులు కుదుర్చుకున్నట్లు శనివారం అధికారికంగా ప్రకటించారు. పొత్తుల్లో భాగంగా భారతీయ జనతాపార్టీ హిందూపురం పార్లమెంట్, ధర్మవరం శాసనసభ స్థానం విషయంలో గట్టిగాపట్టుపడుతోంది. ధర్మవరం నుంచి మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ బిజెపి తరుపున పోటీ చేయాలని ఉన్నారు. హిందూపురం లోక్ సభ నుంచి రెండు మూడు పేర్లు ప్రతిపాదనలో ఉన్నప్పటికీ పరిపూర్ణానంద స్వామిజీ బిజెపి టికెట్ ఇచ్చే అవకాశం మెండుగా ఉంది. పొత్తుల్లో భాగంగా హిందూపురం కేటాయిస్తే పరిపూర్ణానందస్వామికే టికెట్ దక్కే అవకాశం మెండుగా ఉంది. ఇదిలా ఉండగా అనంతపురం పార్లమెంట్ టికెట్‌ను బిజెపికి తరుపున కె.చిరంజీవిరెడ్డికి ఇవ్వాలని బిజెపి తరుపున బిజెపి నాయకులు కె.చిరంజీవిరెడ్డిని, అంకాల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డిలు ఢిల్లీలో బిజెపి పెద్దలను కలిసినట్లు తెలిసింది.

# వీరులు-దేవరల ప్రాచీన విశిష్ట 'ఆరాధనా సంస్కృతి'



సంప్రదాయసిద్ధంగా పవిత్ర కృష్ణానదిలో దేవరలను సంప్రోక్షణచేసి మేళతాళాలతో తోడ్కొనివెళ్తున్న భక్తులు.

**జగ్గయ్యపేట, మార్చి 9, ప్రభాతవార్త :** భారతీయ సంప్రదాయంలో తెలుగువారి సంస్కృతిలో అంతర్భాగంగా బడుగుల జీవన విధానంలో ఆచారంగా వీరులు-దేవరల ఆరాధనలను తరతరాలుగా కొనసాగిస్తున్న నేపథ్యంలో శివరాత్రి గడిచిన తెల్లారి ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కొనసాగుతున్న ప్రాచీన సంస్కృతి ప్రజలను ఆకర్షిస్తోంది. పూర్వికుల ఆత్మలకు శాంతిచేకూరాలని, తమ వంశాలకు వారి ద్వారా సుఖశాంతులు, రక్ష కలగాలని ఆకాంక్షిస్తూ రుణానుబంధానికి కర్మఫలంగా దేవరలను వీరులుగా పూజించే అత్యద్భుతమైన జీవన విధానాన్ని బడుగులు ఆవిష్కరిస్తున్నారు. పాశ్చాత్యపోకడలతో భారతీయ జీవన సరళిలో దేశీయ సంస్కృతిని కొందరు విద్యావంతులు తృణీకరిస్తున్న సమకాలీనంలో సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భారతీయతను చాటుతున్న బడుగులు వంశపారంపర్య కర్తవ్యదీక్షను, నిస్వార్థ భక్తిని ప్రతిబింబిస్తూ ప్రాచీన ఆచారాలను ఒడిగట్టనీయకుండా స్ఫూర్తిని ఈవిధంగా పాదుగొల్పుతున్నారు. కష్టజీవులైన పేదబడుగు వర్గాలకు చెందిన వడ్డెర, ఎరుకల, యానాది, దాసరి, కుమ్మరి తదితర నిమ్న జాతుల, కులాలవారు శివరాత్రి వేడుకల్లో తమ పూర్వికులకు విశేషమైన శక్తిని, పారమార్థిక ఫలితాన్ని విశ్వాసంతో అందిస్తున్నారు. భక్తి ప్రపత్తులతో సంస్కృతిని గౌరవిస్తూ వారసత్వ సంపదగావస్తున్న ఆచార విధి విధానాలను అనుసరిస్తూ ఆరాధన, అర్చనాది క్రతువులను స్ఫూర్తిదాయకంగా నిర్వర్తిస్తున్నారు. శివరాత్రి పర్వదినం నాడు తమ పితృదేవతలకు చాలా కులాలవారు పిండ ప్రధానంచేస్తారు. నెలసరి మాసికాలు, సంవత్సరాది దినాలు, ప్రత్యేక కర్మలను సక్రమంగా పాటించలేని వారు కూడా శివరాత్రినాడు శాస్త్రోక్తంగా ఈవిధి నిర్వర్తించటం అనాదిగావస్తోంది. కృష్ణానది ఒడ్డునవున్న శైవ క్షేత్రంలో తమ పితృదేవతలకు పిండప్రధానాలు చేయటం ద్వారా వారిని తృప్తిపర్చటం కర్తవ్యంగా స్వీకరించి ఈకార్యక్రమాలను నిర్వర్తించటం అనదిగా జరుగుతోంది. అలాగే బడుగులు తమ కుటుంబాల్లో వివాహం కాకుండా దివంగతులైన వారు వీరులుగా వచ్చి తమకు రక్షణగా నిలుస్తారని, ఇలవేల్పులై కాపాడుతారని విశ్వశిస్తూ వారి పేరుతో కత్తులు రూపొందించి వాటికి కంకణకట్టి పూజించి వెదురుబుట్టలో నిక్షిప్తంచేసి పూజిస్తారు. కృష్ణాజలాల్లో ఈకత్తులను శుద్ధిచేసి వాటితో ఊరేగుతూ డోలుడప్పుల మేళతాళాల మధ్య నృత్యాలుచేస్తూ తమ నివాసాలకు చేరుకుంటారు. కొన్ని కుటుంబాల్లో వారి ఇలవేల్పులుగా దేవరలు ఉంటారు. వెదురుబుట్టల్లో భద్రపర్చిన దేవరల రూపులు (కత్తులు తదితర కొయ్య బొమ్మ వస్తువులు) ప్రతి ఏడాది శివరాత్రినాడు మండలంలోని ముక్త్యాల క్షేత్రానికి తీసుకువెళ్ళి రాత్రిజాగారంచేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తెల్లవారిన తర్వాత వేడుకగా పల్లకీల్లో ఊరేగిస్తూ తమ ఇళ్ళకు చేరుకుంటారు. పట్టణ వడ్డెరల సంఘ నాయకుడు కుంచపు నారాయణ, మిట్టగూడెంలో వేంచేసివున్న అంకమ్మ, రెడ్డంకమ్మ దేవరల భక్తులు ఆధ్వర్యంలో ఈవేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.




# చరిత్రలో చెత్తపై పన్ను వేసిన ఘనుడు జగన్

## మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**నెల్లూరు మార్చి 9, ప్రభాతవార్త-వైద్యం** భారతీయ జనతా పార్టీ, ప్రధాని మంత్రి నరేంద్రమోదీ అందిస్తున్న సుపరిపాలనతో, దేశంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నేతలు సైతం బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. శనివారం నగరంలోని కస్తూరిదేవి గార్డెన్స్ జరిగిన క్లస్టర్ సమావేశంలో ఆయన పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రాలోని ఈ నెల్లూరు నగరంలో మహాకవి తిక్కన నడమాడిన నేలలోకి నేను రావడం చాలా సంతోషంగా ఉందన్నాడు. ఆయన మహాభారతాన్ని సంస్కృతం నుంచి తెలుగులోకి అనువదించాడని చౌహాన్ గుర్తుచేశాడు. నరేంద్రమోదీ అందిస్తున్న చక్కటి పాలన చూసి కాంగ్రెస్సే కాకుండా ఇతర పార్టీల నేతలు కూడా ఆయా పార్టీలని వీడి బీజేపీలోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నాడు. దేశంలోనే కాదు ఇతర దేశాలకు వెళ్లినా కూడా ప్రజలంతా మోదీ మోదీ అంటూ స్మరిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నాడు. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఓడిపోతుందని, అందరూ అన్నారు, అయితే అక్కడ ప్రజలు బీజేపీకే పట్టడం జరిగిందని, అందుకు నిదర్శనం మోదీ అందిస్తున్న పాలనే కారణమన్నాడు. అలాగే చత్తీస్‌ఘడ్, రాజస్థాన్‌ల్లో కూడా బీజేపీ విజయం కేతనాన్ని ఎగురవేసిందన్నాడు. ఇండియా కూటమి గురించి ప్రజలు పట్టించుకోవడంలేదని, మేమంతా మోదీ కుటుంబం అని అంటున్నారన్నాడు. వచ్చే ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి 400స్థానాలను గెలవబోతోందని ఆయన జోస్యం చెప్పాడు.

# బంద్‌కు టిడిపి సంపూర్ణ మద్దతు

## టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షుడు - కిడారి శ్రావణ్ కుమార్



**అరకులోయ, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదివాసీల నిరుద్యోగుల సమస్యలపై నేడు జరగబోయే బంద్ కు టిడిపి పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ తెలిపారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల నిరుద్యోగుల కోసం జరుపుతున్న బంద్ కు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. జిఓ నెంబర్ 3, స్పెషల్ డియస్‌సి సాధనకై చేపడుతున్న బంద్ లో టిడిపి పాల్గొంటుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గిరిజనులకు అన్ని విదాలుగా అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో టిడిపి పార్టీ జిఓ నెంబర్ 3 ను తీసుకువచ్చి గిరిజన ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల చేత భర్తీ చేసి ఉపాది అవకాశాలు కల్పించినట్లు తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న రధోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి9,ప్రభాతవార్త** మహాశివరాత్రి పురస్కరించుకోని నవాహ్నికదీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తోమి ్మదవ రోజైన శనివారం నాడు శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షారి, నిత్యహోమాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోషకాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడ్డాయి. కన్నుల పండువగా ఇలకైలాసం శ్రీశైల మల్లన్న క్షేత్రం నిత్య ద్వేదీపానంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ముక్కోటి దేవతలకు నెలవు. నిత్యం శివంచాక్షారి నామ: ప్రజ్వరిల్లాతూ ఓం నమం:శివయా అంటూ భక్తాదులు పటిస్తూ శ్రీభ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శన భాగ్యంతో పునితులౌవుతుంటారు. తమను చల్లగా చూడవయ్యా స్వామి నీ వేడుకలకు తరలి వచ్చాము అంటూ మనసారా వేడుకుంటుంటారు భక్తాదులు. అ పరమశివుని దర్శన భాగ్యం కోరకు రాష్ట్రాల సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు, మహాశివరాత్రి పర్వ దినం మరుసటి రోజున స్వామిఅమ్మవార్ల రధోత్సవం జరిపించబడింది.

10-3pg7exHMNWJQE.qxd:10-3pg7exHMNWJQE.qxd 01/01/01 7:34 AM Page 1



# 100 రోజుల్లోనే హామీలను అమలుచేస్తున్న ప్రభుత్వం

## మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




సమావేశంలో మాట్లాడుతున్న ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 9, ప్రభాతవార్త:** ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. కూకట్‌పల్లిలోని వివేకానంద సేవా సమితి చైర్మన్ సిహెచ్ హన్మంతరావు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణలో ఆత్మహత్య చేసుకున్న రైతు కుటంబాలను ఆదుకోవడానికి వారికి ఆర్థిక సహాయం అందించడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటి, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్‌బాబు, శాంతా బయోటెక్నిక్స్ చైర్మన్ కెవి వరప్రసాదరెడ్డి, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ రైతు కుటుంబాలను ఆదుకోవడానికి ముందుకు వచ్చిన వివేకానంద సేవా సమితి చైర్మన్ హన్మంతరావును అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమం మున్ముందు రాకూడదని, ఎందుకంటే రైతులు ఇకముందు ఆత్మహత్యలు చేసుకోకూడదని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామి ఇచ్చారు. కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలలో నాలుగు గ్యారెంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తామని, అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తామని, ఈ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కవిత సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్‌కు పట్టలేదు

### మాజీమంత్రి పుష్పలీల

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దిక్కుమాలిన సలహాలు తీసుకొనే కర్మ కాంగ్రెస్‌కు పట్టలేదని మాజీ మంత్రి పుష్పలీల విమర్శించారు. గాంధీభవన్‌లో ఆమె మాట్లాడుతూ లిక్కర్ రాణి కవితకి స్త్రీ సమానత్వం గురించి మాట్లాడే నైతికత లేదని ఆ విషయంలో కాంగ్రెస్‌ను ప్రశ్నించే హక్కు కూడా లేదని ఆమె విమర్శించారు. బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే అనడానికి నిదర్శనం ఏంటంటే రైతులకు ధర్నా చేయడానికి లభించని అవకాశం ఒక్కరోజులోనే కవితకు రావడం అని ఆమె తెలిపారు. ట్రైబల్ అసైన్మెంట్ చట్టంలోకి స్త్రీకి గౌరవం ఇచ్చింది ఇందిరాగాంధీ అని ఆమె గుర్తుచేశారు. ట్రైబల్ బిసి మహిళలు ఎస్‌సి మహిళకి చదువుకోవడానికి కోసం అవకాశం కల్పించినది కాంగ్రెస్ అని ఆమె అన్నారు. కెసిఆర్ లాంటి ద్రోహి బిడ్డవి నువ్వు కెటిఆర్‌ను మించినవ్ కొంగ దొంగజపంలాగా మహా శివరాత్రిరోజు నీ అబద్దాల ధర్నా ఉందని ఆమె ఎద్దేవా చేశారు.

## ఇపి సెట్-2024కి 67,896 దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కి 43,675.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్-2024కి సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ ఒకనసాగుతోంది. గత ఫిబ్రవరి నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటి వరకు 67,896 దరఖాస్తులు వచ్చినట్టు ఈఏపీ సెట్-2024 అధికారులు తెలిపారు. ఈఏపీ సెట్‌లో ఇంజనీరింగ్‌కి సంబంధించి 43,675 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 24,150 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి దరఖాస్తు చేసుకున్నవారు ఇప్పటి వరకు 71 మంది ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఈఏపీసెట్-2024కి సంబంధించిన నోటిఫికేషన్ గత ఫిబ్రవరి నెల 21 జారీ చేయగా.. అదే నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించడం ప్రారంభించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 5 వరు దరఖాస్తు లను స్వీకరించన్నారు. పరీక్షలను మే 9 నుంచి 12 వరకు నిర్వహించనున్నారు. పరీక్షలను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో పరీక్షలను నిర్వహించనున్నారు.

## డిఎడ్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత

### ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ కృష్ణారావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు తెలిపారు. మొదటి సంవత్సరం పరీక్షలు జనవరి-2024 ఫలితాలను విడుదల చేశారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాల వివరాలను శనివారం అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్టు తెలిపారు. విద్యార్థులు రీకౌంటింగ్ కోసం ఈ నెల 26లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జనవరి 24 పరీక్షలకు 2745 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 189 మంది గైర్హాజరయ్యారు. పరీక్షలకు 2556 మంది హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 1781 మంది పాసయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 773 మంది ఫెయిలైనట్టు కృష్ణారావు తెలిపారు. పరీక్షల్లో 70 శాతం ఉత్తీర్ణత సాధించారు.

# మహిళా స్వావలంబనకు పలు సంక్షేమ పథకాలు

### పాలకుర్తి, వర్ధన్నపేట బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి: పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** మహిళా స్వావలంబన కోసం పలు సంక్షేమ పథకాలు ప్రకటించి కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోన్నదని పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి అన్నారు. శనివారం గాంధీభవన్‌లో పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వందలాది మంది ఎమ్మెల్యేలు యశస్వినిరెడ్డి నాగరాజు నాయకత్వంలో కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జీ దీపాదాస్‌మున్షి టిపిసిసి వర్కింగ్‌ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్‌లు కండువా కప్పిఆహ్వానించినారు. ఈ సందర్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ కవిత వెయ్యి ఎలుకలు తిని పుణ్యం కోసం తీర్థయాత్రలకు వెళ్ళినట్లు ఇప్పుడు ధర్నాలు ఆందోళనలు అంటూ బయలు దేరిందని విమర్శించారు.

ఇంత కాలం తెలంగాణ జాగృతిని పక్కన బెటిందని ఏనాడైనా మహిళలకు అన్యాయం జరుగుతుంటే గతపదేళ్లలో ఆమె గొంతు జాగృతి నుంచి విప్పారా అని నిలదీశారు. కాంగ్రెస్ మహిళలకు రూ500కు గ్యాస్ ఉచితన గృహవిద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తూ మహిళలు ఆర్థికశక్తులుగా ఎదిగేందుకు తన వంతు సహకారం అందిస్తున్నదని ఆమె తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మొదట మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారు అని గుర్తుచేశారు. కవిత ధర్నా చేయడం అది శివరాత్రి రోజు ఎంచుకోవడం స్వామికార్యం సకార్యం పుణ్యం పురుషార్థం కోసం చేసినట్లు ఉందని ఇది ఒకింత హాస్యం గొలుపుతుందని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి అమలు చేసే అభివృద్ధి సంక్షేమపథకాలు చూసి అనేక మంది ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని ఆమె తెలిపారు. కవిత మహిళ కోసం ఎలాంటి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు అని ఆమె సలహా ఇచ్చారు.

## అదే కాలం కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చింది

### పార్లమెంట్‌లో బండి సంజయ్ హాజరు ఐదు శాతమే

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**సిరిసిల్ల బ్యూరో, మార్చి 9, ప్రభాతవార్త :** ప్రస్తుతం కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు ఆరోపించారు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ ఇపుడు కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ తెచ్చిన కరువని పెర్కోన్నారు. రైతులపై ప్రేమ ఉన్న సిఎం అయితే అధికారంలోకి రాగానే వాతవరణ పరిస్థితులు తెలుసుకుని వెంటనే కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు రిపేరు చేయించాలన్నారు. ఇప్పటి వరకు కూడ రైతు రుణమాఫీ చేయలేదని ఎప్పుడు చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి నాలుగో నెలలో పడ్డదని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో 15 రిజర్వాయర్‌లు, మూడు బ్యారేజ్‌లు, 21 పంప్ హౌజ్‌లు ఉన్నాయని వివరించారు. ఇందులో దెబ్బతిన్న రెండు పిల్లర్లు రిపేర్ చేసి నీరు సరఫరా చేస్తే నీటి సమస్య ఉండేది కాదని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాపై కోపంతో కొద్ది మెజారిటీ తగ్గించారని పార్లమెంట్ ఎన్నికల్లో నాకంటే అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలన్నారు. బండి సంజయ్‌కు బుద్ధి చెప్పాలంటే వినోద్ కుమార్ ఎక్కువ మెజారిటీ ఇవ్వాలని చెప్పారు. ఎంపీగా ఉన్న బండి సంజయ్ వీర్నపల్లికి ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌లో మాట్లాడాలంటే బండికి హిందీ, ఇంగ్లీషు రాదని ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బండి సంజయ్ హజరు శాతం ఐదు మాత్రమేనని తెలిపారు. బిజెపి దేవుళ్ల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. ఒక టిఎంసి వాటర్ అంటే హైదరాబాద్‌లో ఉన్న హుస్సేన్‌సాగర్ నీళ్లతో సమానమని కెసిఆర్ ఉంటే ఏదో రకంగా నీళ్ల తెచ్చేవారని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నట్లు కెటిఆర్ వివరించారు. కెసిఆర్ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను వీలైనంత తొందరగా రిపేరుచేసి రైతులకు నీళ్ల ఇచ్చేవారని తెలిపారు. ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహిస్తున్న కదనబేరి సభను విజయవంతం చేయాలని కెటిఆర్ కోరారు.

## ఆస్తి కోసం తండ్రిని హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన కొడుకు

**హైదరాబాద్ (వనస్థలిపురం), మార్చి 9, ప్రభాత వార్త:** ఆస్తికోసం తండ్రిని హత్య చేసి ఆత్మ హత్యగా చిత్రీకరించిన కసాయి కొడుకును వనస్థలిపరం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌ఉ తరలంచారు. వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం సాహెబ్‌నగర్ వెంకటేశ్వర వీకర్ సెక్షన్ కాలనీలో రుద్రపల్లి మైసయ్య (67) తన కుమారుడు శేఖర్ (42)తో కలిసి నివాసముంటున్నాడు. కాగా మైసయ్యకు మహేశ్వరం మండలం మాదాపూర్‌లో 1.20 ఎకరాల భూమి ఉంది. ఆ భూమిని మైసయ్య విక్రయించి ఆ డబ్బును కుమారుడు శేఖర్‌కు ఇచ్చాడు. అయితే మైసయ్య విక్రయించిన భూమి ప్రభుత్వ భూమి అని తేలడంతో డబ్బును తిరిగి ఇవ్వాలని భూమిని కొన్న వ్యక్తి మైసయ్యను అడిగాడు. మైసయ్య తన కుమారుడు శేఖర్‌ను డబ్బు ఇవ్వమని లేకుంటే ఉరి వేసుకుంటానని తరచూ కొడుకుతో గొడవ పడేవాడు. ఈ క్రమంలో ఈ నెల 15వ తేదీన తండ్రి కొడుకులకు మధ్య గొడవ జరిగింది. శేఖర్ తన తండ్రి మైసయ్యను గొంతు నులిమి చంపి లుంగీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించాడు. వనస్థలిపురం పోలీసుకలు తన తండ్రి ఉరి వేసుకుని చనిపోయినట్లు ఫిర్యాదు చేసాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న తరుణంలో పోస్టుమార్టం నివేదిక వచ్చింది. పోస్ట్‌మార్టం నివేదికలో మైసయ్యను గొంతు నులిమి హత్య చేసినట్లు రావడంతో పోలీసులు శేఖర్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా శేఖర్ తన తండ్రిని హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో పోలీసులు శేఖర్‌ను అతనికి సహకరించిన మరో వ్యక్తి అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

# అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

### హుజూర్‌నగర్‌లో రహదారులకు రూ.5.30 కోట్లు విడుదల

### కోదాడలో షాదీఖానాకు రూ.3 కోట్లు విడుదల

### నీటి సమస్య తలెత్తకుండా చూడాలి

### హుజూర్‌నగర్, సూర్యాపేటల్లో మంత్రి ఉత్తమ్ పర్యటన

**ప్రభాతవార్త, సూర్యాపేట :** అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నాం ... పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం. అధికారులపై ఇక రాజకీయ పరమైన ఒత్తిడిలు ఉండవు. ప్రజలకు ప్రజాపాలన అందించండి. అధికారులు చిత్తశుద్ధితో నిజాయతీగా పనిచేయండి. అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయండి. అర్హులందరికి ప్రభుత్వ పథకాలు, గ్యారెంటీలు అందేలా చూడండి. అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ రాజీ పడదు. తెలంగాణ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పును శాసనసభ ఎన్నికల్లో ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అధికారులు తమ పనితీరులో ఎక్కడ కూడా నిజాయతీ తగ్గకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి. ముందుకు సాగాలి. అందరి ప్రశంసలను పొందాలి. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్ళు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం హుజూర్‌నగర్, సూర్యాపేట నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. అధికారులతో నిర్వహించిన సమీక్షా, సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పలు సూచనలు ఇచ్చారు. రెండు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.2.25 కోట్లతో సిటీస్కాన్ మిషన్‌ను మంజూరు చేయించామన్నారు. రాజకీయాలకు అతీతంగా మీ హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు. మేళ్ళచెరువు మహాశివరాత్రి జాతరకు రూ.1కోటి మంజూరు చేయించామన్నారు. ముస్లీం బజార్‌లో షాధిఖానా మంజూరు చేయించారు. కోదాడలోని ఈద్గాలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రూ.2కోట్లు కేటాయించినట్లు తెలిపారు. కోదాడలో షాదీఖానాకు రూ.3కోట్లు మంజూరు చేయించినట్లు మంత్రి స్పష్టం చేశారు. క్రిష్టియన్ స్మశాన వాటికకు రూ.50లక్షలు మంజూరు చేశారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కృష్ణానదిలో పులిచెంతల బ్యాక్ వాటర్ నందు గతంలో పైప్‌ల ద్వారా త్రాగునీరు సరఫరా చేసినందున తిరిగి అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కోదాడలో రూ.5కోట్లతో నూతనంగా నిర్మాణం చేసిన కోదండ రామచంద్రస్వామి వారి దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు పూర్ణకుంభంతో మంత్రికి స్వాగతం పలికారు. కోదాడ ఈద్గాను పరిశీలించారు. మత పెద్దలతో ప్రజాప్రతినిధులతో చర్చించారు. సూర్యాపేటలో భరోసా షీటింగ్ కార్యాలయాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. సూర్యాపేట జీజీహెచ్ ఆసుపత్రి ఆవరణలో నిర్మాణ పనులు చేపట్టనున్న సూపర్ స్పెషాలిటీ టీచింగ్ ఆసుపత్రి స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యేల్, కలెక్టర్ ఎస్.వెంకటరావు, ఎస్పీ రాహూల హెగ్డే, జీజీహెచ్ పర్యవేక్షకులు మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితరులు

## మైనార్టీ వెల్ఫేర్ ప్రత్యేక కార్యదర్శిగా ఇక్బాల్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ మైనార్టీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా తఫ్సీర్ ఇక్బాల్‌ను నియమించింది. ప్రస్తుతం ఆయన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) డిఐజీగా పనిచేస్తున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికమారి ఉత్తర్వులు విడుదల చేశారు. కాగా ఇప్పటి వరకూ మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శిగా పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికిరి ఒమర్ జలీల్ ఈ బాధ్యతలను నిర్వర్తించారు. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ ఇక్బాల్ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్‌లో డిఐజీగా అదనపు బాధ్యతల్లో కొనసాగుతారని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ఉద్యోగులపై మాజీమంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు అనుచితం

### నిరసన కార్యక్రమం చేపట్టిన యుటిఎఫ్ టిఎస్

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులకు మొదటి తారీఖున వేతనాలను ఇవ్వడానికి ఓర్వలేని మాజీ మంత్రి హరీష్ రావు ఉద్యోగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ డిమాండ్ చేసింది. వెంటనే హరీష్ రావు ఉద్యోగులకు క్షమాపణ చెప్పాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. హరీష్ రావు వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ రాష్ట్రకమిటీ అధ్వర్యంలో హైదరాబాద్‌లో నిరసన ర్యాలీని నిర్వహించారు. మాజీ మంత్రి హరీష్ రావు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల నుంచి ఉద్యోగులను వేరేచేసే పద్ధతిలో మాట్లాడటం చూస్తుంటే ఓటమి నుంచి తేరుకున్నట్టు లేదని అనిపిస్తుందన్నారు.

**ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టొద్దు: గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం**

రాష్ట్రంలోని రైతులు, ఉద్యోగులకు మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేలా బిఆర్ఎస్ పార్టీ నేత తన్నీరు హరీష్‌రావు వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని తెలిపింది. రాష్ట్రంలోని రైతులకు రైతు బంధు పథకం పెట్టుబడి సాయం ఇవ్వకుండా, ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు జీతాలు ఇవ్వడమేమిటని హరీష్‌రావు వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో దీనిపై తెలంగాణ గెజిటెట్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు శనివారం ఖండించారు.

## కాంగ్రెస్ మిత్రధర్మం పాటించి ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మిత్రధర్మం పాటించి తమకు ఒక లోక్‌సభ స్థానం కేటాయించాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కాంగ్రెస్ పార్టీని కోరారు. రాష్ట్రంలో బీజేపీని నిలువరించాలని తమకు సీటు కేటాయించాలన్నారు. తాము పోటీ చేసేందుకు వీలున్న 5 లోక్‌సభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకెళ్లామని.. వాటిలో ఒకటి కేటాయించాలని కూనంనేని కోరారు. పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, పశ్యపద్మ, ఎన్ బాలమల్లేష్‌తో కలిసి కూనంనేని సాంబశివరావు శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రకటించిన 4 ఎంపీ స్థానాల్లో ఒకటి తాము కోరిన సీటు ఉందని కూనంనేని గుర్తు చేశారు. బీజేపీ మరింత దూకుడుగా సాగుతోందని, ఇండియా కూటమిలో పార్టీలను చీల్చడమో లేదా బెదిరించి లొంగదీసుకోవడమో చేస్తుందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు కాంగ్రెస్ పార్టీ ఖచ్చితంగా ఆచరయోగ్యంగా ఆలోచించాలని సూచించారు. అన్నీ పార్టీలను కలుపుకున్నచోట కాంగ్రెస్ విజయం సాధించిందని.. కలుపుకోనిచోట దెబ్బతిన్నదని కూనంనేని గుర్తు చేశారు. ఇదే విషయం ఇటీవల జరిగిన ఎన్నికల్లో నిరూపితం అయిందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌తో బీఎస్పీ కలవడం దురదృష్టకరమన్నారు. నిన్న, మొన్నటి వరకు బీఆర్ఎస్‌కి వ్యతిరేకించిన బీఎస్పీ వైఖరిలో ఇంతలోనే ఎందుకు అంత మార్పు వచ్చిందని విస్మయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముద్దాయిని చేసేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రజల్లో అనుమానాలు సృష్టించే రీతిలో బీఆర్ఎస్ నేతలు ప్రకటనలు చేస్తున్నారని కూనంనేని మండిపడ్డారు. రాష్ట్రంలో నీటిఎద్దడి సమస్యలను పరిష్కరించడం కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకి జాతీయ హోదా ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోడీని కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. కేవలం ఎన్నికలకు ముందు మాత్రమే ప్రధాని రాష్ట్రానికి వచ్చిపోతున్నారు తప్ప.. తెలంగాణకు అవసరమైన పనులు, హామీలను అమలు చేయడం లేదని కూనంనేని సాంబశివరావు విమర్శించారు.




## పన్ను ఎగవేతదారులపై సర్కార్ దృష్టి

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** ఆదాయాన్ని పెంచేందుకు తెలంగాణ సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా పన్ను ఎగవేతలను అరికట్టడంపై ప్రత్యేక దృష్టిసారించింది. దీనికిగాను పన్ను ఎగవేతదారులపై దాడులు చేసేందుకు మొబైల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యూనిట్లను పెంచాలని నిర్ణయించింది. జీఎస్టీ, ఇతర పన్నుల ఎగవేతలను అరికట్టేందుకు నిఘా నెట్‌వర్క్‌ను మెరుగుపరచాలని, అలాగే వారిపై నిఘా పెంచాలని అధికారులను ఇప్పటికే ప్రభుత్వం ఆదేశించింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు దాడులు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుకు తవ్వకాలు, విక్రయాల ద్వారా రోజుకు కోటి రూపాయల మేర ఆదాయం రాగా, ప్రస్తుతం రోజుకు 3 కోట్ల రూపాయలకు పెరిగింది. అలాగే పన్ను ఎగవేతదారులపై దాడులు చేస్తున్న పరిస్థితుల్లో జీఎస్టీ వసూళ్లు నెలకు దాదాపు 350 కోట్ల రూపాయల మేర పెరిగాయి.

## గొర్రెల స్కామ్‌లో మరో పశుసంవర్ధక అధికారి

### కొనుగోలుదారులకు సొమ్ములిచ్చేందుకు లంచం

**హైదరాబాద్, మార్చి 9, ప్రభాతవార్త :** గొర్రెల కుంభకోణంలో లోతుగా విచారణ చేసేకొద్దీ మరికొందరు పశు సంవర్థక శాఖలోని అధికారుల అవినీతి పాత్ర ఒక్కొక్కటిగా వెలుగు చేస్తున్నాయి. తాజాగా మరో అసిస్టెంట్ డైరక్టర్ పాత్ర ఈ కుంభకోణంలో ఉన్నటున విచారణ అధికారులు గుర్తించారు. తెలంగాణలో సంచలనంగా తయారైన బిఆర్ఎస్ ప్రభుత్వ గొర్రెల పంపిణీ కుంభకోణానికి సంబంధించిన కేసు దర్యాప్తును అవినీతి నిరోధక శాఖ వేగవంతం చేసింది. ఈ కేసులో ఒక్కొక్కటిగా అవినీతి చిట్టా బయటకొస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మరో పశు సంవర్ధక శాఖ అధికారి అవినీతికి పాల్పడినట్లు బయట పడింది. ఇందులో పశు సంవర్ధక శాఖలో అసిస్టెంట్ డైరక్టర్ (ఎడి)గా పనిచేస్తున్న అధికారి పాత్ర ఉన్నట్లు వెలుగులోకి తీసుకొచ్చిరు. ప్రధానంగా గొర్రెలను లబ్దిదారులకు పంపిణీ చేసిన తదుపరి వాటికి నిధులు ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## అప్పుల ఊబిలో కూరుకుపోయిన దేశం, ఎపి

### తెలుగు రాష్ట్రాల్లో ప్రజాశాంతి పార్టీ పోటీ

### విశాఖ ఎంపిగా కె.ఎ.పాల్, వరంగల్ ఎంపిగా బాబుమోహన్ ఎన్నికల బరిలోకి



సమావేశంలో మాట్లాడుతున్న డా.కె.ఎ.పాల్. చిత్రంలో బాబుమోహన్

**హైదరాబాద్ (సైఫాబాద్), మార్చి 9, ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తమ పార్టీ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటి చేస్తుందని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డా.కె.ఎ.పాల్ చెప్పారు. తమ పార్టీ ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉందని, ఈ మేరకు తమ పార్టీ కోర్ కమిటీ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌తో చర్చలు జరుపుతున్నదని ఆయన తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీమ ంత్రి, సినీనటుడు బాబుమోహన్‌తో కలిసి కె.ఎ.పాల్ మాట్లాడారు. తాను విశాఖపట్నం లోక్‌సభ నియోజకవర్గం నుంచి, బాబు మోహన్ వరంగల్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటి చేస్తారని, ఎపిలో ఏ పార్టీతో పొత్తు లేకుండా ఒంటరిగానే 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాలకు పోటి చేస్తామని తెలిపారు.

దేశం, ఉభయ తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయని, గతంలో కాంగ్రెస్ పార్టీ సంవత్స రానికి ఒక లక్ష కోట్లు అప్పు చేస్తే, బిజెపి, వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వాలునెలకు లక్ష రూపాయల చొప్పున అప్పులు చేశాయని, దేశంలో, రాష్ట్రాలలో అవినీతి, అక్రమాలు, భూకబ్జాలు పెరిగిపోయాయని, ప్రజల సంక్షేమానికి, అప్పుల నుంచి దేశాన్ని కాపాడుకోవడానికి తమ పార్టీ ఎన్నికల బరిలోకి దిగిందని పాల్ వివరించారు. 7 దశాబ్దాలుగా కుటుంబ పాలనలకు ప్రజలు ఓట్టు వేసి అధికారం కట్టబెట్టారని, ఇకనైనా ఒక్కసారి తమ పార్టీకి అధికారం అందించాలని కోరారు.బాబుమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అవినీతిలో కూరుకుపోయాయని, వరంగల్‌లో పుట్టి పెరిగిన తాను ఆ ప్రాంత ప్రజలకు సేవలు చేయడానికి ప్రజా శాంతి పార్టీలో చేరి వరంగల్ నుంచి పోటి చేస్తున్నానని చెప్పారు. దేశంలో అవినీతి, అప్పులు లేని పాలన రావాలంటే కె.ఎ.పాల్ అధికారంలోకి రావాలని సూచించారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఐఎఎస్ అధికారి రోశయ్య పార్టీ ప్రధాన కార్యదర్శి మమతా వెంకట్‌రెడ్డి, కోశాధికారి జ్యోతి బెగల్, రాష్ట్ర కో-ఆర్డినేటర్లు పి.వి.రావు, ధన్‌రాజ్, సుబ్బారావు పాల్గొన్నారు.

# బజ్‌బాల్ టీమ్‌ను చిత్తుగా ఓడించిన భారత్



## కుర్రాళ్లే కదా అన్నారు.. చెలరేగి గెలిపించారు!

### సిరీస్ గెలిచిన తర్వాత కెప్టెన్ రోహిత్‌శర్మ

**ధర్మశాల:** ఐదు టెస్టుల సిరీస్‌ను యువభారత్ సాధించిందని, 112 ఏళ్ల తర్వాత ఐదు టెస్టుల సిరీస్‌లో 0-1 వెనుకబడి, 4-1తో సిరీస్‌ను గెలిచిన జట్టుగా భారత్ నిలిచింది. ఎక్కువగా కుర్రాళ్లే ఉన్న ఈజట్టు బలమైనపర్యాటక టీమ్‌పై పట్టుసాధించింది బ్యాటింగ్‌లో యశస్విజైస్వాల్, సర్ఫరాజ్, ధ్రువ్, గిల్‌లు అదరగొట్టారు. ధర్మశాల మ్యాచ్‌లో కూడా ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడినవేళ టీమిండియా ఆటగాళ్లు మాత్రం భారీగాపరుగులు రాబట్టారు. సిరీస్‌ను ఇంతటిస్థాయిలో సాధించడం సాధారణం కాదని, కొంతమంది జట్టుపై చేసిన వ్యాఖ్యలుమాలో పట్టుదల పెంచాయన్నాడు. అనుభవం పెద్దగాలేని కుర్రాళ్లతో బరిలోకి దిగామని వారు చూపించిన తెగువ అద్భుతమని ఒత్తిడిలోనూ కీలక ఇన్నింగ్స్ ఆడారన్నాడు. జట్టుమొత్తం కలిసికట్టుగా ఇంగ్లండ్‌ను ఓడించిందని, అందరూ సెంచరీలపై మాట్లాడతారని, కానీ ప్రనత్యర్థికి చెందిన 20 వికెట్లు తీయడం కూడా కీలకమేనన్నాడు. మా బౌలర్లు తమ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని అన్నాడు. యువ బ్యాటర్ జైస్వాల్ సత్తా అందరికీ తెలిసిందన్నాడు. ప్రత్యర్థి బౌలర్లను ఒత్తిడికి గురిచేసే ట్యాలెంట్ ఆతడి సొంతం అని సవాళ్లు ఎదుర్కొంటాడని అన్నాడు. తప్పకుండా ఈ టెస్టు సిరీస్ జీవితంలో చిరస్మరణీయంగా నిలిచిపోయే సిరీస్ అవుతుందన్నాడు.

## 4-1 తేడాతో ఐదుటెస్టుల సిరీస్ టీమిండియా కైవసం




**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తోజరిగిన ఐదు టెస్టుల సిరీస్‌లో భారత్ ఇంగ్లీషు జట్టును చిత్తుగా ఓడించింది. ఐదో టెస్టులో బజ్‌బాల్‌టీమ్‌ను ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓడించింది. రెండున్నరరోజుల్లోనే మ్యాచ్‌ను ముగించింది. ఐదు మ్యాచ్‌ల టెస్టుసిరీస్‌ను ఆతిథ్య టీమిండియా 4-1తో సొంతంచేసుకుంది. ధర్మశాల వేదికగా జరిగిన రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 195 పరుగులకే కుప్పకూలింది. దీనితోభారత్ ఇన్నింగ్స్ 64 పరుగులతేడాతో గెలిచింది. స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలవగా యువ బ్యాటర్ యశస్విజైస్వాల్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా నిలిచాడు. ఈసిరీస్‌లో హైదరాబాద్ వేదికగాజరిగిన తొలిటెస్టులో ఓడి సిరీస్‌ను 0-1తో ప్రారంభించింది. అయితే కోహ్లీ, మహ్మద్‌షమీ, కెఎల్‌రాహుల్ వంటి స్టార్ ప్లేయర్లు లేకున్నా వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో జయకేతనం ఎగురవేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 2018 పరుగులకు ఆలౌట్ అయింది.

ఆ తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ భారీ స్కోరుచేసింది. రోహిత్‌శర్మ శుభ్‌మన్‌గిల్‌లు సెంచరీలు యశస్విజైస్వాల్, సర్ఫరాజ్‌ఖాన్, దేవ్‌దత్‌పడిక్కల్‌లు అర్థసెంచరీలతో రాణించడంతో 477 పరుగులుచేసింది. అనంతరం 259 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ ఏదశలోనూ పోటీ ఇవ్వలేకపోయింది. భారత బౌలర్ల ధాటికి ఇంగ్లండ్ బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. బజ్‌బాల్ ఆటతో రెండేళ్లుగాప్రపంచ టెస్టుక్రికెట్‌లో అద్భుత ఫలితాలు సాధించిన ఇంగ్లీష్ టీమ్ ఈ సిరీస్‌లో మాత్రం తేలిపోయింది. ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే కొనసాగింది.. సీనియర్ బ్యాటర్ జోరూట్ 84 పరుగులచేసాడు. మరే ఇతర బ్యాటర్ కనీసం అర్థశతకం నమోదుచేయలేదు. దీనితో ఇంగ్లండ్ జట్టు 195 పరుగులకే ఆలౌట్ అయింది. దీనితో ఇన్నింగ్స్ 64 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. భారత బౌలర్లలో వందో టెస్టు ఆడుతున్న రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లు తీస్తే కుల్దీప్‌యాదవ్ రెండు, బుమ్రా రెండు, సిరాజ్ ఒక వికెట్ తీసాడు. 4-1 తేడాతో సిరీస్ గెలుపొందిప్రపంచటెస్టు ఛాంపియన్‌షిప్ పాయింట్లపట్టికలోభారత్ 68.5 పాయింట్లతో అగ్రస్థానానికి చేరింది.



## 700 వికెట్ల క్లబ్‌లో చేరిన జేమ్స్ ఆండర్సన్

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్ వెటరన్ జేమ్స్ ఆండర్సన్ 700 క్లబ్‌లో చేరాడు. ధర్మశాల టెస్టులో కుల్దీప్‌యాదవ్‌ను 30 పరుగులవద్ద ఔట్‌చేసిన జిమ్మీ ఈ మైలురాయికి చేరుకున్నాడు. తద్వారా 147 ఏళ్ల టెస్టుక్రికెట్ చరిత్రలో 700 వికెట్లు తీసిన తొలిపేసర్‌గా అరుదైన రికార్డు సొంతంచేసుకున్నాడు. అంతేకాకుండా ఈఫార్మాట్‌మొత్తంలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా కూడా రికార్డుసాధించాడు. టెస్టుల్లో ఎక్కువ వికెట్ల వీరుల జాబితాలోముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లతో టాప్‌లో ఉండగా ఆస్ట్రేలియా దివంగత స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో రెండోస్థానంలో నిలిచాడు. భారత పర్యటనకు ఎంపికయిన అండర్సన్ వైజాగ్ టెస్టులో బరిలోకి దిగాడు. ఈ లెజెండరీ పేసర్ భారత గడ్డపై అరుదైన ఫీట్‌ఖు సాధించాడు. ఇండియాలో టెస్టు మ్యాచ్ ఆడిన అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. టీమిండియా క్రికెటర్ లాల్ అమర్‌నాథ్‌పేరిట ఉన్న 72 ఏళ్ల రికార్డునుబ్రేక్‌చేసాడు. ఆండర్సన్ టెస్టుకెరీర్ 2003లోప్రారంభం అయింది. అప్పటినుంచి ఆతడు ప్రతి ఏడాది వికెట్లు తీస్తూనే ఉన్నాడు. ప్రధాన బౌలర్‌గా ఎదిగిన ఆండర్సన్ యాషెస్ సిరీస్‌లో చెలరేగి రాణించాడు. ఐదు దశాబ్దాలకుపైగా ఇంగ్లండ్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్నాడు. 32 సార్లు ఐదు వికెట్లు తీసిన రికార్డు ఉంది. ఆతనిఖాతాలో 682 టెస్టు వికెట్లు ఉన్నాయి. శ్రీంక మాజీ స్పిన్నర్ ముత్తయ్య మురళీధరన్ 800 వికెట్లు, ఆస్ట్రేలియా దివంగత లెగ్‌స్పిన్నర్ షేన్‌వార్న్ 708 వికెట్లతో వరుసగా ఒకటి రెండుస్థానాల్లో ఉన్నారు. ఈ లెజెండరీ బౌలర్ టెస్టుల్లో ఒకేసారి ఐదేసి వికెట్లు తీసిన రికార్డు ఉంది.

## బలమైన ప్రత్యర్థితోనే పోటీపడ్డాం: బెన్‌స్టోక్స్



**ధర్మశాల:** నాణ్యమైన ప్రత్యర్థితోనే మేం పోటీపడ్డామని, ఇంకా ఆడాల్సిన క్రికెట్ ఎంతో ఉందని ఈ సిరీస్ ఓటమిని వదిలిపెట్టిముందుకు సాగాల్సిన అవసరం ఎంతో ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్‌స్టోక్స్ అన్నాడు. ఇంతపెద్ద సిరీస్‌లో కొన్ని సంఘటనలు జరుగుతుంటాయని, వ్యక్తిగతంగా మా ఆటతీరు ఎలా ఉంటుందో తెలుసునని, అయితే తప్పు ఎక్కడ జరిగిందనేదానిపై విశ్లేషించుకుంటామని, బౌలింగ్‌పరంగా భారత్ ఆధిపత్యం ప్రదర్శించిందని, బ్యాటింగ్‌లోనూ కొత్తకుర్రాళ్లు చాలా బాగా ఆడారన్నాడు. రిస్క్ తీసుకున్నపుడు కొన్నిసార్లు వెనకడుగు వేయాల్సి ఉంటుందని, జాక్‌క్రాలే, బెన్‌డకెట్ మంచి భాగస్వామ్యాలను నిర్మించారని, యువ బౌలర్లు బషీర్, హార్ట్లీ ఉత్తమప్రదర్శనచేసారన్నాడు. మా స్టార్‌పేసర్ జేమ్స్ ఆండర్సన్ 700 వికెట్ల క్లబ్‌లోకి చేరాడన్నాడు. రూట్‌మళ్లీ ఫామ్‌లోకి రావడం ఆనందంగా ఉందని ఇంగ్లండ్ కెప్టెన్ స్టోక్స్ వ్యాఖ్యానించాడు.

## సింగిల్స్ క్వార్టర్స్‌లో సింధు ఓటమి!



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ షట్లర్ పీవీసింధు కథ ముగిసింది. మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో చైనాకు చెందిన చెన్‌యుఫీ చేతిలో ఓటమి చవిచూసింది. క్వార్టర్స్‌లో చెలరేగి ప్రతిభచూపించిన సింధు చివరకు 24-22, 17-21, 18-21 తేడాతో వెనుదిరగాల్సి వచ్చింది. హోరాహోరీగా సాగిన తొలిసెట్‌లో 24-22 తేడాతో చెన్‌యుఫీని ఓడించిన సింధూ రెండుమూడు సెట్లు మాత్రం ప్రత్యర్థికి కోల్పోయింది. రెండు,మూడు సెట్లలోప్రత్యర్థి చెన్‌యుఫీ అద్భుతమైన కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఎలాంటి తప్పిదాలు చేయకుండా సెమీస్ బెర్త్ ఖరారుచేసుకుంది. మరోవైపు పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌సాయిరాజ్‌చిరాగ్‌శెట్టి జోడీ 21-19, 21-13తో థాయ్‌లాండ్‌కు చెందిన సుపక్ జోకో,కెద్రెన్‌లను ఓడించి సైమీస్‌కు చేరింది. తొలిగేమ్ కష్టంగా గెలిచిన సాత్విక్‌జంట రెండోగేమ్ సులువుగా సాధించారు. సెమీస్‌లో కొరియాకు చెందినమిన్ హ్యుక్‌కాంగ్, సెయింగ్ జెయే జోడీతో తలపడతారు.

## టెస్టుమ్యాచ్‌లు ఎక్కువ ఆడితే రూ.45 లక్షలు

### బిసిసిఐ కొత్తస్కీంనుప్రకటించిన కార్యదర్శి జైషా




**న్యూఢిల్లీ:** టెస్టుక్రికెట్‌ను మరింత ప్రోత్సహించేందుకు గాను భారత క్రికెట్ నియంత్రణ మండలి బిసిసిఐ కొత్తపథకంప్రవేశపెట్టింది. ఈమేరకు భారత టెస్టు క్రికెటర్లకు ఆర్థికప్రోత్సాహకాలను అందించేందుకు టెస్టుక్రికెట్‌ప్రోత్సాహక పథకం తెచ్చింది. పురుషుల సీనియర్‌జట్టులోని ఆటగాళ్లకు ఈపథకం వర్తిస్తుంది. భారత్‌ఇ ంగ్లండ్ జట్లమధ్య ఐదో టెస్టుముగిసిన తర్వాత ఈపథకానికి సంబంధించిన వివరాలు బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు. 2022-23నుంచి అమలులోకి వస్తుందని జైషా వివరించారు. టెస్ట్‌మ్యాచ్‌లకోసం ప్రస్తుతం ఉన్న మ్యాచ్‌ఫీజుపై రూ.15 లక్షలకుమించి అదనపు రివార్డులను అర్హులైన ఆటగాళ్లు అందుకుంటారు. మొత్తంగా ఒక సీజన్‌లో కనీసం తొమ్మిది టెస్టు మ్యాచ్‌లు ఉంటాయనే అంచనాతో ఈ స్కీంను రూపొందించారు. ఒక ప్లేయర్ కనీసం నాలుగు లేదా అంతకంటే తక్కువ మ్యాచ్‌లు ఆడితే ఆతడికిప్రోత్సాహక పథకం వర్తించదు. 50శాతం కంటే తక్కువ ఆడిన క్రికెటర్‌కు ఈ స్కీంను అమలుచేయరు. ఐదారు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్ ఈపథకానికి అర్హుడవుతాడు. ఆతడు ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఉన్నట్లయితే ఒక మ్యాచ్‌కు రూ.30 లక్షలచొప్పున ప్రోతానసహకం అందుకుంటాడు. అదే తుదిజట్టులో లేకపోతే మాత్రం ఒక్కోమ్యాచ్‌కు రూ.15 లక్షలుచొప్పున తీసుకుంటాడు. అంతేకాకుండా ఏడు లేదా అంతకంటే ఎక్కువ టెస్టుమ్యాచ్‌లు ఆడే ఆటగాడికి ఈపథకంలో గరిష్టమొత్తం అందుకుంటాడు. తుదిజట్టులో ఉండే ఆటగాడు ఒక్కో మ్యాచ్‌కు రూ.45 లక్షలు తీసుకుంటాడు. అదే ప్లేయింగ్ ఎలెవెన్‌కు ఎంపికకాని ఆటగాడు 22.5 లక్షలు తీసుకుంటాడని బిసిసిఐ కార్యదర్శి జైషా వివరించారు.

## సెమీకండక్టర్ నిపుణులకు పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 9:** భారత్‌లో సెమీకండక్టర్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో చిప్‌ల తయారీకి అవసరమైన నిపుణులకు భారీ డిమాండ్ నెలకొంది. 2024లో మొత్తం ఉద్యోగాల్లో 40వేల నుంచి 50వేల మంది నిపుణులు ఈ రంగానికి కావాలని, ఇది గత యేడాదితో పోలిస్తే 25-30శాతం పెరుగుదల అని స్టాఫింగ్ కంపెనీ రాండ్‌స్టాండ్ తెలిపింది. అలాగే ఈ రంగం రాబోయే ఐదేళ్లలో 8లక్షల నుంచి 10 లక్షల ఉద్యోగ అవకాశాలను అందిస్తుందని పేర్కొంది. టాటా గ్రూపుతో సహా ఈ రంగంలోకి 15 బిలియన్ల విలువైన పెట్టుబడులను ప్రభుత్వం ఇటీవల ఆమోదించింది. అంతే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వివిధ కంపెనీలు దేశంలోని పలు ప్రాంతాల్లో కొత్తగా చిప్‌ల తయారీ ప్లాంట్‌లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తున్నాయి. దీంతో ఫీల్డ్ అప్లికేషన్ ఇంజినీర్, ఎక్విప్‌మెంట్ సర్వీస్ ఇంజినీర్, పర్చేజ్ మేనేజర్‌లు, సెమీకండక్టర్ చిప్ డిజైన్, సెమీకండక్టర్ ఫ్యాబ్రికేషన్, అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్ వంటి విభాగాల్లో నియామకాలు ఊపందుకుంటున్నాయి. ఎంట్రీ, మిడిల్-లెవల్ ఉద్యోగుల నియామకం పెరిగింది. సెమీకండక్టర్ తయారీ రంగంలో ఎంట్రీ లెవల్ డిజైన్ ఇంజినీర్‌లకు రూ.15-20 లక్షల వరకు, సీనియర్లకు రూ.2.5కోట్ల వరకు వార్షిక జీతాలు లభిస్తాయని టాలెంట్ అడ్వైజరీ సంస్థ ఎబిసి మురళీమోహన్ అన్నారు. గుజరాత్, బెంగళూరు, తెలంగాణ, తమిళనాడు, అస్సాంలలో ఇప్పటికే పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయి. చిప్ డిజైన్‌లో నిపుణుల కోసం కంపెనీలు కొత్తగా నియామకాలను చేపడుతున్నాయి. రానున్న రోజుల్లో నిపుణుల అవసరం మరింత పెరుగుతుందని రాండ్‌స్టాడ్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ యెషాబ్ గిరి అన్నారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్‌లోకి ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ, గ్లోబల్‌గా ఇతర దేశాలతో పోలిస్తే వేగంగా ఈ రంగంలో ప్రధాన సెమీ కండక్టర్ ఉత్పత్తిదారుగా ఉండడానికి తీవ్రంగా కృషి చేస్తుంది.



## 30 బ్యాంకుల్లో అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్

**ముంబై, మార్చి 9:** బ్యాంకులో పడి ఉన్న 'క్లెయిమ్ చేయని మొత్తాన్ని' వాపసు చేసేందుకు ఆర్‌బిఐ 'ఉద్గం పోర్టల్'ను ప్రారంభించింది. దీనికి 'అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్స్ గేట్‌వే టు యాక్సెస్ ఇన్ఫర్మేషన్' అని పేరు పెట్టారు. ఈ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా పాత డబ్బును తిరిగి పొందవచ్చు. ఈ పోర్టల్‌తో ఇప్పటి వరకు 30 బ్యాంకులను అనుసంధానం చేసినట్లు ఆర్‌బిఐ తెలిపింది. వీటిలో ఎస్‌బిఐ, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంకు, పంజాబ్ నేషనల్ బ్యాంకు వంటి ప్రభుత్వ బ్యాంకులు మాత్రమే కాకుండా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌ఎస్‌బిసి బ్యాంకు, స్టాండర్డ్ చార్టర్డ్ వంటి ప్రైవేట్ బ్యాంకులు కూడా ఉన్నాయి. ఆన్‌లైన్ పోర్టల్ ఉద్గం సహాయంతో నమోదిత వ్యక్తులు ఒకే చోట వివిధ బ్యాంకు ఖాతాలలో వారి లేదా వారి కుటుంబం యొక్క క్లెయిమ్ చేయని మొత్తం గురించి సమాచారాన్ని పొందుతారు. ఇది క్లెయిమ్ చేయని ఈ డబ్బును ఒకే స్థలం నుంచి క్లెయిమ్ చేయడం వారికి సులభతరం చేస్తుంది. ప్రస్తుతం బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని డిపాజిట్లను ఆర్‌బిఐ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ కోసం రూపొందించిన ఫండ్‌లో జమ చేస్తుంది. ఈ సమాచారం ఉద్గం పోర్టల్‌లో ఒకే చోట అందుబాటులో ఉంటుంది. ఇప్పటివరకు 30 బ్యాంకులు ఉద్గం పోర్టల్‌లో చేరాయని సెంట్రల్ బ్యాంకు తెలిపింది. మిగిలిన బ్యాంకులు కూడా త్వరలో ఈ పోర్టల్‌కి అనుసంధానించబడతాయి. క్లెయిమ్ చేయని మొత్తం డిపాజిట్లలో 90 శాతం ఈ 30 బ్యాంకుల్లో జమ అయ్యాయి. ఉద్గామ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడానికి, విని యోగదారులు తమ పేరు, మొబైల్ నంబర్ మొదలైన వాటిని నమోదు చేయడం ద్వారానమోదు చేసుకోవడం తప్పనిసరి. మార్చి 2023 వరకు దేశంలోని వివిధ బ్యాంకుల్లో మొత్తం 42,270 కోట్ల రూపాయలు క్లెయిమ్ కాలేదు.




## ఐటి రంగంలో 70% ఉద్యోగులకు షాక్

**ముంబై, మార్చి 9:** కృత్రిమ మేధ (ఏఐ) మనిషి జీవితంలో ఎన్నో మార్పు లు, సౌకర్యాలు తీసుకొస్తోంది. ఆన్‌లైన్‌లో వస్తుసేవల క్రయవిక్రయాలకు తోడ్పడుతోంది. ఒటిటిలో ఏయే సినిమాలు, సిరీస్ చూడవచ్చో సలహాలిస్తోంది. సిరి, అలెక్సాలద్వారా మాట్లాడుతోంది. వ్యాపారాలు సులభంగా వేగంగా సాగేందుకు ఉపకరిస్తోంది. అదే సమయంలో ఉద్యోగాలకు ఏఐ ఎసరుపెడుతుందని, మనిషి అవసరాన్ని తగ్గించేస్తుందన్న బెరుకు వ్యక్తమవుతోంది. ఏఐ ప్రపంచంలో గొప్ప అవకాశాలతో పాటు అనిశ్చితులూ మన కోసం ఎదురుచూస్తున్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రాకతో ముఖ్యంగా ఐటి పరిశ్రమలో కొలువుల కోతపై ఆందోళన నెలకొంది. మనుషులు చేసే ఉద్యోగాలను ఏఐ రీప్లేస్ చేస్తుందనే భయాలు టెక్కీల్లో గుబులు రేపుతున్నాయి. ఏఐ టూల్స్‌తో ఐటి పరిశ్రమలో సిబ్బంది అవసరాలను 70 శాతం తగ్గించవచ్చని హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ, ఏఐ ప్రభావం ఎలా ఉండబోతుందో చర్చించారు. ఈ సందర్భంగా ఆటోమేషన్‌తో మాస్ లేఆఫ్స్ తప్పదని ఆయన హెచ్చరించారు. ఫ్రెష్ గ్రాడ్యుయేట్స్‌ను నియమించుకునే బదులు ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని సూచించారు. చాట్‌జిపిటి, జెమిని కోపైలట్ వంటి ఏఐ టూల్స్ రాకతో లేటెస్ట్ టెక్నాలజీ టూల్స్‌తో సంప్రదాయ ఉద్యోగాలు కనుమరుగవుతాయనే ఆందోళనల మధ్య హెచ్‌సిఎల్ మాజీ సిఇఒ వినీత్ నాయర్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఏఐ టూల్స్ కారణంగా కంపెనీల హైరింగ్ అవసరాలు 70శాతం తగ్గుతాయని ఆయన స్పష్టం చేశారు. ఐటి ఉద్యోగులు చేపట్టే కోడింగ్, టెస్టింగ్, మెయింటెనెన్స్, ట్రబుల్ టిక్కెట్స్ రెస్పాండింగ్ స్కిల్స్‌ను ఏఐ చేపడుతుందని చెప్పారు. ఆపై ఈ నైపుణ్యాలన్నీ వాడుకలో లేనివిగా మారతాయని, ఫలితంగా పెద్దసంఖ్యలో లేఆఫ్స్ చూస్తామని నాయర్ హెచ్చరించారు.



## స్టాక్ మార్కెట్లకు ఎగబడుతున్న సినీ, క్రీడాకారులు

**ముంబై, మార్చి 9:** ఈ మధ్య సినీ ప్రముఖులు, క్రీడాకారులు స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి పెట్టడం పెరుగుతోంది. చాలా మంది పబ్లిక్ ఇష్యూల కంటే ముందుగానే ఇటువంటి కంపెనీలలో పెట్టుబడి పెడుతున్నారు. గత 3సంవత్సరాలలో ప్రముఖులు పెట్టుబడి పెట్టిన కంపెనీలు ఏమిటో చూద్దాం. డ్రోన్‌ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్‌లో అమీర్‌ఖాన్, రణబీర్‌కపూర్‌పెట్టుబడులు పెట్టారు. ఎస్ఎంఇ లిస్టింగ్‌లో బాలీవుడ్ తారలకు గొప్ప డివిడెండ్‌లను అందించాయి. ప్రీ-ఐపిఒ రౌండ్‌లో అమీర్ ఖాన్ 46,600 షేర్లు, 0.26శాతం వాటాను రూ.25 లక్షలకు కొనుగోలు చేశారు. రణబీర్‌కపూర్ 37,200షేర్లు 0.21 శాతం వాటాను రూ.20 లక్షలకు తీసుకున్నారు. కొనుగోలు దారులకు ప్రీ-ఐపిఒ ధర ఒక్క షేరుకు దాదాపు రూ.53.59 వద్ద కొనుగోలు చేశారు. డ్రోన్ ఆచార్య ఏరియల్ ఇన్నోవేషన్స్ డిసెంబర్ 23, 2022న మార్కెట్లోకి ప్రవేశించింది. బిఎస్ఇ ఎస్ఎంఇ ఎక్స్ఛేంజ్‌లో రూ.102కి లిస్ట్ అయింది. లిస్టింగ్ అయినప్పటి నుంచి 45.52 శాతం రాబడిని ఇచ్చి మార్చి 7న స్టాక్ రూ.155.85 వద్ద ముగిసింది. అమీర్ ఖాన్ పెట్టుబడి ప్రస్తుత స్థాయిలో రూ.72.62 లక్షలు కాగా, రణ్‌బీర్ కపూర్ షేర్లు రూ.57.97 లక్షలకు పెరిగింది. దాదాపు మూడు రెట్లు పెరిగింది. ఆజాద్ ఇంజినీరింగ్‌లో సచిన్ టెండూల్కర్ పెట్టుబడి పెట్టారు. ఆజాద్ ఇంజినీరింగ్‌లో 4,38,120 షేర్లను మార్చి 2023లో దాని ప్రీ-ఐపిఒ రౌండ్‌లో రూ.114.10 సగటు ధరతో కొనుగోలు చేశారు. రూ.4.99కోట్ల విలువైన వాటాను కొనుగోలుచేశారు. ఆజాద్ ఇంజినీరింగ్ డిసెంబర్ 28, 2023న రూ.720కి లిస్ట్‌అయింది. మార్చి 7న రూ.1,355.3 వద్ద ముగిసింది. ప్రస్తుత మార్కెట్ ధర ఆధారంగా, సచిన్ టెండూల్కర్ పెట్టుబడి విలువ రూ.59.39 కోట్లకు పెరిగింది. దాదాపు 12 రెట్లు వృద్ధి చెందుతుంది. జులై 2020లో ఫల్గుణి నాయర్ నైకాలో అలియా భట్ రూ.4.95 కోట్లు పెట్టుబడి పెట్టారు. కంపెనీ నవంబర్ 10, 2021న లిస్ట్ అయినప్పుడు, భట్ పెట్టుబడి దాదాపు 11 రెట్లు వృద్ధితో రూ.54 కోట్లకు పెరిగింది. కత్రినా కైఫ్ 2018లో 2.04కోట్ల రూపాయల పెట్టుబడితో నైకా-కెకె బ్యూటీ అనే కంపెనీతో జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసింది. కత్రినా కైఫ్ పెట్టుబడి 22 కోట్ల రూపాయలకు పెరిగింది. లిస్టింగ్ సమయంలో దాదాపు 11 రెట్లు పెరిగింది.



## వాణిజ్యం


## బిట్‌కాయిన్ ప్రపంచ రికార్డు

**ముంబై, మార్చి 9:** భారత ప్రభుత్వం ప్రపంచ వ్యాప్తంగా క్రిప్టోలపై సరైన నియంత్రణ లేకపోవడం పై చాలాకాలంగా ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో రిటైల్ చిన్న ఇన్వెస్టర్లను వీటికి దూరంగా ఉంచేందుకు కఠిన ఆంక్షలు పెట్టింది. అయితే క్రిప్టో కరెన్సీల్లో ఎక్కువగా ప్రాచుర్యం పొందిన బిట్‌కాయిన్ సంచలనంగా మారింది. బిట్‌కాయిన్ రేటు తొలిసారిగా ఒక్కొక్కటి 70వేలడాలర్ల రికార్డుస్థాయికి చేరుకుంది. ఇది కరెన్సీ జీవితకాల సరికొత్త రికార్డు ధర కావడం విశేషం. దీంతో భారీ ర్యాలీ దిశగా బిట్‌కాయిన్ పయనించింది. ప్రముఖ క్రిప్టోకరెన్సీ మొదటిసారిగా 70వేల డాలర్ల మార్క్‌ను అధిగమించింది. అమెరికాలో కొత్త స్పాట్ ఎక్స్ఛేంజ్- ట్రెడెడ్ క్రిప్టో ఉత్పత్తుల కోసం పెట్టుబడిదారుల డిమాండ్, గ్లోబల్ వడ్డీరేట్లు తగ్గుతాయనే వార్తల నేపథ్యంలో క్రిప్టో కరెన్సీల్లో కొత్త ర్యాలీ నమోదైంది. గత కొన్ని వారాల్లో బిలియన్ల డాలర్లు ఇటిఎఫ్‌లలోకి ప్రవహించాయి. మార్కెట్‌కు ఎథెరియం బ్లాక్‌చెయిన్ ప్లాట్‌ఫారమ్‌కు అప్‌గ్రేడ్ చేయబడిన విషయం విదితమే. ప్రస్తుతం సెంటిమెంట్లు సానుకూలంగా ఉండడంతో రిటైల్, బిగ్ షార్క్ ఇన్వెస్టర్ల చూపు ప్రస్తుతం క్రిప్టోలపై అధికంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. జనవరి చివరిలో యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమీషన్ ద్వారా 11 స్పాట్ బిట్‌కాయిన్ ఇటిఎఫ్‌ల ఆమోదం పరిశ్రమకు కీలకమైన క్షణంగా గుర్తించబడింది. 18 నెలల సుదీర్ఘ క్రిప్టో వింటర్‌తర్వాత, అధిక-ప్రొఫైల్ కార్పొరేట్ దివాలా, కుంభకోణాల స్టింగ్‌తో బాధపడుతోంది. క్రిప్టోల్లో ఒకప్పుడు భారీ ఒడుదుడుకుల కారణంగా ఇన్వెస్టర్లు దీర్ఘకాలం పాటు తమ డబ్బును వీటికి దూరంగా ఉంచారు. అయితే తాజాగా ర్యాలీ దశను క్రిప్టోలు కొనసాగించడంతో వారు తిరిగి వస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు.



## నేపాల్‌లోనూ యుపిఐ సేవలు

**ఖాట్మండూ, మార్చి 9:** నేపాల్‌లో భారత్‌కు చెందిన యుపిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) తాజాగా ప్రకటించింది. నేపాల్ వ్యాపారుల వద్ద ఇకపై క్యూఆర్ కోడ్‌లను స్కాన్ చేసి యుపిఐ వినియోగదారులు చెల్లింపులు చేయొచ్చని తెలిపింది. గతేడాది సెప్టెంబరులో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఇంటర్నేషనల్ పేమెంట్స్ (ఎన్‌ఐపిఎల్), నేపాల్ అతిపెద్ద చెల్లింపు నెట్‌వర్క్ ఫోన్‌పే పేమెంట్ సర్వీస్‌ల మధ్య భాగస్వామ్యం కుదరగా, తాజాగా ఈ సేవలు ప్రారంభమయ్యాయి. మొదటి దశలో యుపిఐ ఆధారిత యాప్‌ల ద్వారా భారత వినియోగదారులు నేపాల్‌లోని వ్యాపార కేంద్రాల వద్ద యుపిఐ చెల్లింపులు చేసుకోవచ్చు. ఫోన్‌పే నెట్‌వర్క్‌పైన ఉన్న వ్యాపారులకు భారత వినియోగదారులు యుపిఐ ద్వారా చెల్లించొచ్చు. ఇరు దేశాల పౌరుల మధ్య లావాదేవీల్లో ఈ సేవలు విప్లవాత్మక మార్పులు తెస్తాయని ఎన్‌ఐపిఎల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రితేశ్ శుక్లా పేర్కొన్నారు. తాజా నిర్ణయంతో రెండు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని, డిజిటల్ చెల్లింపుల్లో మార్పునకు కట్టుబడి ఉన్నామని అన్నారు. భారత్, నేపాల్ మధ్య ఆర్థికసంబంధాలు, వాణిజ్య, పర్యాటకం గణనీయంగా మెరుగుపడడానికి యుపిఐ సేవలు ఉపకరిస్తాయని ఫోన్ పే చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివాస్ కుమార్ వెల్లడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14